ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
22-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 263, పేజీలు : 10+4 వెల : 8.00

**గగన్‌యాన్ సాకారం దిశగా మరింత చేరువకు: ప్రధాని** 5లో

**హమాస్ చెరలో ఇంకా 210 మంది బందీలు**



# 'గగన్‌యాన్' టెస్ట్ సక్సెస్

### షార్‌లో రెండు గంటలు ఉత్కంఠ
### తర్వాత నింగికి ఎగిరిన రాకెట్
### విడిపోయిన క్రూ మాడ్యూల్
### నిదానంగా సముద్రంలోకి రక్షణ పరికరం
### ఇది అతిపెద్ద శిక్షణ: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు గగన్‌యాన్ ప్రయోగానికి ఘనంగా అడుగులు వేశారు. శ్రీహరికోట నుంచి శనివారం ఉదయం ప్రయోగించిన మొట్టమొదటి గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగం విజయవంతం అయ్యింది. రెండు గంటలు ఉత్కంఠ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు హుషారుగా ఒకరినొకరు అభినందించుకున్నారు. గత కొన్నేళ్ల నుంచి భారత్ గగన్‌యాన్‌పై విస్తృత పరిశోధనలు చేస్తోంది. పలు రకాలుగా, పలుచోట్ల పరీక్షలు, పరిశోధనలు, శిక్షణలు, ప్రచారం వంటివి చురుగ్గా జరుగుతున్నాయి. అయితే మొట్టమొదటి మానవ సహిత అంతరిక్ష యాత్రకు కనీసం ఇంకా రెండేళ్ల సమయం ఉంది. ఈలోగా ముందస్తు ప్రయోగాలు అనివార్యమయ్యాయి. ఇందులోభాగంగా ఇస్రో మొట్టమొదటి గగన్ యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగంచేపట్టింది. వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు ఏదైనా ప్రమాదం చుట్టుముడితే క్షేమంగా తప్పించుకునే క్రూ ఎస్కేప్ సిస్టం ద్వారా తప్పించుకోవడానికి ఇది ఒక ప్రయోగం. ఒక విధంగా బస్సుల వంటి వాటిలో ప్రయాణించేటప్పుడు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌లాగా ఈ క్రూ ఎస్కేప్ సిస్టం వ్యోమగాములకు ఉపయోగపడుతుంది. క్రూ ఎస్కేప్ సిస్టంలో కీలకమైన క్రూ మాడ్యూల్ పరికరం అమర్చారు. ఈ మాడ్యూల్‌లోనే వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లాల్సి ఉంది. క్రూ మాడ్యూల్ ఆకాశం నుంచి క్షేమంగా క్రిందికి రావడానికి శనివారం జరిగిన ప్రయోగంలో సకల ≫6



పోలీసుల అమరవీరులపై ప్రచురించిన చిరుపుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# పోలీసుల పనితీరు భేష్

### ● వారి కుటుంబాలకు ప్రభుత్వం అండ ● అవినీతి, రౌడీయిజంపై ఉక్కుపాదం ● పోలీసుల పట్ల గౌరవం లేని విపక్షాలు ● పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజం కోసం తన ప్రాణాన్ని బలిపెట్టడానికి సిద్దపడిన యోధుడు పోలీసు, ఖాకీ డ్రెస్ అంటే త్యాగనీరతికి చిహ్నం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.పోలీసు ఉద్యోగం ఒక సవాల్,బాధ్యత, అలాంటి పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటికప్పుడు అప్డేట్ కావాల్సి వుందన్నారు.అసాంఘిక శక్తులన్ని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని చూస్తున్నాయన్నారు. అలాంటి వాటిని ఎప్పటికప్పుడు అణచివేయా లన్నారు. దుష్టశక్తులకు గుణపాఠం చెప్పకుంటే సమా జంలో రక్షణఉండదన్నారు. అంగుళ్ళ, పుంగ నూరుల్లో ప్రతిపక్ష పార్టీ పోలీసులపై దాడులు చేయించింది.పుంగనూరు ఘటనలో 40మంది పోలీస్ సిబ్బందికి గాయాలు అయ్యాయి.ఓ పోలీసు కన్ను కోల్పోయారు.న్యాయమూర్తులపైనా ట్రోలింగ్ చేస్తున్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు స్పష్టం చేసారు. రాష్ట్రంలో తీవ్రవాదం తగ్గుముఖం పట్టిందన్నారు. చట్టం,న్యాయంపట్ల ఏ మాత్రం గౌరవంలేని చుల కన భావంతో విపక్షాలు వ్యవహరిస్తున్నారు.నేరాలు అతి దుర్మార్గం చేసి వాటిని అంగీకరంచలేని దౌర్భా గ్యపు స్దితిలో ఉన్నాయన్నారు.

నిస్సిగ్గుగా సామాజికంగా అనేకఇబ్బందికర సమస్య లను సృష్టిస్తున్నారన్నారు.వాటిని ఈ ప్రభుత్వం స్దిరచిత్తంతో తిప్పికొడుతుందన్నారు.మన పోలీసు వ్యవస్థ వినూత్న సాంకేతిక పరిజ్ఞానంతో దేశానికి ఆదర్శంగా ఉందనే విషయాన్ని ఈ క్షణంలో గుర్తుంచుకోవాలన్నారు. నేరనియంత్రణంలో నీతిగా నిజాయితీగా ముందుకు సాగుతుందన్నారు. అవి నీతిలేని పారదర్శకత్తో పనిచేస్తుందన్నారు. మహి ళలపై నేరాలు జరిగితే తక్షణ విచారణ చేసి నేరస్తులను శిక్షించే కార్యక్రమం చాలా వేగవంతంగా జరుగుందన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ నగర పాలక సంస్థ క్రీడాప్రాంగణంలో శనివారం ఉదయం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్స వంలో ఆయన పాల్గొన్నారు.ఉదయం 8గంటలకు క్రీడా మైదానానికి చేరుకున్న సీఎం జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత, ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి, డిజిపి కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సిపి కాంత్రిటాటా ఇతర పోలీసు అధికారులకు పోలీసు సంప్రదాయక విధానంలో ఘనస్వాగతం లభించిందన్నారు. వేదికకు సమీ పంలో ఏర్పాటుచేసిన పోలీసు అమరవీరుల స్థూపా నికి సిఎం జగన్ హోంమంత్రి,పోలీసు ఉన్నతాధి కారులతో కలిసి నివాళిని అర్పించారు.పోలీసు శాఖ అమరులైన పోలీసుల త్యాగాల ప్రచురితం చేసిన ప్రత్యేక చిరుపుస్తకాన్ని సిఎం జగన్ ఆవిష్కరిం చారు. అనంతరం సిఎం జగన్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. పోలీసుల పనిభారం తగ్గించేందుకు ఈ ఏడాది కొత్తగా 6,511 ఖాళీల భర్తీకి అనుమతినిచ్చి నట్లు తెలిపారు.ఇందుకు న్యాయచిక్కులు కొందరు సృష్టించారన్నారు.ఈ సమస్యను డిజిపి న్యాయ వ్యవస్దతో సమన్వయం చేసుకోవాలన్నారు.తమ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్దలో మార్పులు వచ్చా యన్నారు. దిశా యాప్,పోలీసు స్టేషన్లు అందు బాటులోకి వచ్చాయన్నారు.ఇప్పటి దాకా 1.33 కోట్లు అక్కచెల్లెమ్మలు దిశాయాప్ ≫2

## రాష్ట్రంలో జిపిఎస్ విధానం అమలులోకి

### బిల్లును ఆమోదించిన గవర్నర్

**విజయవాడ,అక్టోబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** గ్యారంటెడ్ పెన్షన్ పథకం బిల్లుకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం లభించింది.దాంతో ఈ చట్టం అమలులోకి వచ్చినట్లు ఎపి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మూల వేతనంలో 50శాతం మేర పెన్షన్‌ను చెల్లించేలా టాఫ్ ఆప్ మొత్తాన్ని కలుపుతామని ఈ గెజిట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. యాన్యూటి మొత్తం తగ్గితే కనీస ఫించను రూ.10వేలు చెల్లించేలా టాఫ్ అఫ్ కలిపి చెల్లించనుంది. డీఆర్ ఉంటుంది. 60శాతం ఇచ్చే స్పౌజ్ ఫించనులోను తగ్గిన మొత్తాన్ని భర్తీ చేస్తామని ప్రభుత్వం పేర్కొంది.జీపీఎస్ ప్రయోజనాలు పొందేందుకు పదవి విరమణ చేస్తే కనీసం పదేళ్లసర్వీసుఉండాల్సి వుంటుంది. స్వచ్ఛంధ పదవి విరమణ చేస్తే కనీసం 20 ఏళ్ల సర్వీసు ఉండాలి. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం పదవి విరమణ చేస్తే కనీసం 33 ఏళ్ల సర్వీసు ఉండాలి.

సీపీఎస్ ఉద్యోగులు నిర్దేశించిన వ్యవధిలో ఎపిజిపిఎస్‌ను ఎంపిక చేసుకోవాలి. ప్రాన్‌ఖాతా నుంచి ఉద్యోగి చేసిన పాక్షిక ఉపసంహారణలు, తుది ఉపసంహారణ ఆధారంగా జిపిఎస్‌లో దామాషా తగ్గింపు ఉంటుంది.నిబంధనలకు అనుగుణంగా టాప్ ఆఫ్ కాంపొనెంట్ లేదా కొంత భాగాన్ని నిలుపుదల చేయడానికి,ఉపస ంహరించడానికి ప్రభుత్వానికి అధికారం ఉంటుంది.





నలుగురు కొత్త న్యాయమూర్తులు శనివారం ప్రమాణం స్వీకరించిన దృశ్యం. చిత్రంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్,సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్ తదితరులు

# నలుగురు అదనపు జడ్జిల ప్రమాణం

### వారితో ప్రమాణం స్వీకరింపచేసిన గవర్నర్ నజీర్
### సిఎం జగన్, సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్ ప్రభృతులు హాజరు

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా ఇటీవల నియమితులైన హరినాథ్ నూనెపల్లి, కిరణ్మయి మండవ, సుమతి జగడం, విజయ్ న్యాపతి శనివారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రమాణ స్వీకారం చేసారు. గవర్నర్,జస్టిస్ అబ్దుల్ నజీర్ వారితో విడివిడిగా భారతీయ రాజ్యాంగం, న్యాయచట్ట వ్యవస్థకు అను గుణంగా ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. నలుగురు న్యాయమూర్తులు రాజ్యాంగం నిర్దేశించి న్యాయప్రమాణాలకు అనుగుణంగా బాధ్యతలను నిర్వహిస్తామని ప్రమాణం చేసారు.

ఈ కార్యక్రమా నికి సిఎం జగన్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్, హైకోర్టు న్యాయ మూర్తులు తదితరులు హాజరయ్యారు. నూతన అదనపు న్యాయమూర్తులను ఇటీవల సుప్రీంకోర్టు కొలిజియం సిఫార్సు మేరకు రాష్ట్రపతి ద్రౌపదిమూర్ము నియమించారు. ≫2

# టిడిపి-జనసేనకు '160' ఖాయం

### చంద్రబాబు తలవంచరు.. తల దించరు
### శాంతియుతంగా పోరాడాలని చెప్పారు
### త్వరలో భువనమ్మ 'నిజం గెలవాలి' కార్యక్రమం
### నవంబర్ 1నుంచి 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ' పునఃప్రారంభం
### తర్వాత 'యువగళం' పాదయాత్ర మొదలు
### టిడిపి రాష్ట్ర విస్తృత సమావేశంలో లోకేష్



శనివారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న లోకేష్

**అమరావతి, అక్టోబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** నా కలలో కూడ ఇలాంటి పరిస్థితి వస్తుందని ఊహించ లేదని, టిడిపికి సంక్షోభాలు కొత్తకాదని, గతంలో ఏ కష్టం వచ్చినా మన అధినేతలు ఎన్టీఆర్, చంద్ర బాబు ముందుండి పోరాడేవారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ అన్నారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలోఆయన ప్రసంగించారు.. లోకేష్ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ కక్షకట్టి ఎన్టీఆర్‌ను గద్దె దింపేస్తే, తెలుగుజాతి ఏకమై తెలుగుదేశం సైన్యమై పోరాడి నెలరోజుల్లో ఆయన్ని మళ్లీ సిఎంనుచేశారన్నారు.. నాటి పోరాటం వేరు, నేడు మనంచేసే పోరాటంవేరని అన్నారు. ఇపుడు సైకో జగన్ అనేరాక్షసుడితో పోరా ≫2

## శరన్నవరాత్రులు ఇంటింటి పండగ

### -మంత్రి సత్యనారాయణ



**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 21, ప్రభాతవార్త:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మన ఇంటి పండుగ అని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్య నారాయణ అన్నారు. శనివారం ఆయన మీడియా పాయింట్లో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు భక్తులందరికి సంతోషకరంగా దుర్గమ్మ దర్శనం కలిగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. దుర్గమ్మను దర్శించు కోడానికి ఇప్పటివరకు వచ్చిన 5లక్షల 50 వేలమంది భక్తులనుండి వచ్చిన ప్రశంసలే తమ ఏర్పాట్లు సఫలీకృతమైనట్లుగా సంతృప్తి చెందుతున్నామన్నారు.

రాబోయే మూడు రోజులు కూడా అధికారులు ఇదేరీతిలో సమన్వయంతో పనిచేసి సామాన్య భక్తులకు ప్రశాంతంగా దుర్గమ్మ దర్శనమ య్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక సోమ వారం రోజున సుమారు రెండు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందని ఆ మేరకు తాము ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం

### విమ్స్‌కు 250 కోట్లు కేటాయించాం
### వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని



కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో మంత్రి రజని

**విశాఖపట్నం, అక్టోబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పేద ప్రజల ఆరోగ్య భద్రత, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా వైద్య రంగంలో సంస్కరణలు చేపట్టామని, వైద్య సేవలను విస్తరించామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని చెప్పారు. దీనిలో భాగంగానే ఆధునిక వసతులతో కూడిన ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అందుబాటులోకి వచ్చాయని ఆమె గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో 1000 వరకు ఉన్న సేవలను మూడు వేల వరకు పెంచామన్నారు.

ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పేదప్రజలకు మరింత నాణ్యమైన వైద్యసేవలందించేం దుకు విశాఖలో కెజిహెచ్‌లోని సుమారు 21.92 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆమె శనివారం ప్రారంభించారు. ఈ నాలుగేళ్లలో 16వేల కోట్ల రూపాయలు వైద్యరంగానికి కేటాయించామన్నారు. 17 ప్రభుత్వ వైద్య కళాశాల లను నిర్మించామన్నారు. వీటిలో అయిదింటిని అందుబాటులోకి తీసుకు వచ్చా మన్నారు. మిగిలినవి దశలవారీగా తీసుకువస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో 1059 ఉన్న సేవలను 3,257 కి పెంచామని, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల వద్దకు వెళ్లి సేవలందించామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వైద్యపరమైన వివరాలను సేకరించటంతోపాటు క్షేత్ర స్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. దీని ద్వారా 37వేల వరకు ఓపీలు నమోదయ్యానని, 71వేల వరకు ఆరోగ్యశ్రీ రిఫరల్‌కేసులు గుర్తించా మన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 90 శాతం మందికి సేవలందిస్తున్నామని ఆమె తెలి పారు. విమ్స్ అభివృద్ధికి అనేకచర్యలు తీసుకున్నామని, 250 కోట్ల రూపాయలు కేటాయించామని, భవిష్యత్తులో మరిన్ని చర్యలు చేపడతామని ఆమె చెప్పారు. ఈ కార్యమంలో భాగంగా కార్డియాలజీ విభాగంలో 24 ≫2

## ఉప ఎన్నికల్లో సునాక్ పార్టీకి గట్టి దెబ్బ 5లో



శనివారం శ్రీకాకుళంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జివిఎల్ నరసింహారావు

# ఉత్తరాంధ్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ఇక్కడి ప్రజలు వెనుకబాటు
### బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్

**శ్రీకాకుళం, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్రలో బిజెపి యాక్షన్ ప్లాన్ రెడీ అయ్యింది. ఉత్తరాంధ్ర అభివృద్ధి ఒక్క బిజెపితోనే సాధ్యం అయ్యేలా చేసి చూపిస్తామని బిజెపి రాజ్య సభ సభ్యులు జివిఎల్ నరసింహారావు వ్యాఖ్యలు చేశారు. శనివారం ఉదయం శ్రీకాకుళం పర్యటనకు విచ్చేసిన బిజెపి ఎంపి జి.వి.ఎల్.నరసింహా రావు స్థానిక ప్రైవేటు హోటల్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు భిర్లంగి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో అనేక ఆసక్తికర అంశాలు వెల్లడించారు. ఇక్కడి ప్రాంతంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నప్పటికి ≫2

వార్త, తాడేపల్లిగూడెం, ఆదివారం 22 అక్టోబరు 2023



శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సిఎం జగన్ భేటీ అయిన దృశ్యం

# గవర్నర్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్త ప్రతినిధి:** గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య రాష్ట్రంలో సమకాలీన రాజకీయాంశాలు, ప్రభుత్వం త్వరలో అమలులోకి తీసుకుని రానున్న అనేక పథకాల గురించి చర్చజరిగిందంటున్నారు. చంద్ర బాబు అరెస్ట్, అనంతర పరిణామాలు ఇతరఅంశాల పైన ఇద్దరిమధ్య కీలకంగా ప్రస్తావనకు వచ్చాయంటున్నారు.

ఏపి అవతరణోత్సవం నవంబరు 1న జరుగుతుంది.ఆ రోజున ప్రతిష్టాత్మక వైఎస్సార్ జీవన సాఫల్య,సాఫల్య పురస్కారాల ప్రధానానికి గవర్నర్‌ను హాజరు కావాలని సిఎం జగన్ ఆహ్వానించారు. రాష్ట్ర అవతరణ నేపథ్యం, వైఎస్సార్ అవార్డుల ప్రాధాన్యతను సిఎం జగన్ గవర్నర్‌కు వివరించారు.తాడేపల్లి నుంచి రాజ భవన్‌కు చేరుకున్న సిఎం జగన్‌కు గవర్నర్ కార్యాలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. భేటీ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సిఎం జగన్ దిరిసనత్కారం చేశారు.భేటీ అనంతరం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సిఎం జగన్‌ను హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.చంద్రబాబు అరెస్టుకు సంబంధించిన న్యాయస్థానాల్లో వాదనలు 17(ఏ) సెక్షన్ వర్తింపు పరిధిలో జరుగుతుండగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సీఎం జగన్ తాజా భేటీకి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.



దౌసా జిల్లాలోని బాలాజీ ఆలయంలో శనివారం రాజస్థాన్ సిఎం గెహ్లాట్, కాంగ్రెస్ నేతలు ప్రియాంక, సచిన్ పైలట్ ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

# పోలీసుల పనితీరు భేష్

≫ డౌన్‌లోడ్ చేసు కున్నారన్నారు. పోలీసు శాఖలో 16వేల మంది మహిళా పోలీసులను నియమించా మన్నారు. మహిళలకు మంత్రివర్గంలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. హోం మంత్రిగా దళిత మహిళలను నియమించామన్నారు. మహిళా ప్రాధాన్యత విషయంలో మన ప్రభుత్వం ఎలాంటి వెనకడుగువేసేది లేదని చిత్తశుద్ధితో ఉంటుందని స్పష్టం చేసామన్నారు. గత 64 ఏళ్లుగా పోలీసు అమరవీరుల వారోత్సవాలు, సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది కాలంగా దేశ వ్యాప్తంగా 377 మంది పోలీసులు విధి నిర్వాహణలో అమరులైతే... మన రాష్ట్రానికి చెందిన వారు 11 మంది ఉన్నారు. ఈ అమరవీరులందరికి నేడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నానన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను" అన్నారు.

'పోలీసుల వాగ్గేరుల గురించి ఆలోచించి దేశంలోనే మొట్టమొదటిసారిగా వారికి వీక్లీఆఫ్ ప్రకటించిన ప్రభుత్వం మనదే అని తెలుపుతు న్నాను.వారికి వీక్లీ ఆఫ్ ప్రకటించడం అన్నది తన కోరిక అన్నారు. అయితే కోవిడ్ కారణంగా కొంత, సిబ్బంది కారణంగా కొంత దీనినిఅమలు చేయలేక పోయాం. త్వరలోనే ఈవిధానం అమలులోకి వస్తోందన్నారు.. శాంతిభద్రతల విషయంలో పోలీసులు రాజీ పడాల్సిన అవసరంలేదన్నారు. ఈ విషయంలో ఎవ్వరికి మినహాయింపులేదన్నారు. పౌరుల రక్షణ,భద్రత విషయంలో పోలీసులు వెనుకంజ వేయకూడదన్నారు.

బడుగు,బలహీన వర్గాల వారి మీద కులపరమైన దాడులు,హింస జరుగుతుంటే కారకులను ఏ మాత్రం ఉపేక్షించకుండా చట్టం ముందు నిలబెట్టండన్నారు.సామాజిక వ్యతిరేక శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు.

ఈ విషయంలో చిన్న,పెద్ద అంటూ చూడొద్దని మరోసారి స్పష్టం చేస్తున్నానన్నారు.పోలీసు శాఖపై నాలుగు సింహాలు ఉంటాయన్నారు, నాలుగు వైపుల నుంచి ఏ ఆపద వచ్చినా కాపాడతా రన్న నమ్మకానికి అవి నిదర్శనమని చెప్పారు. మహిళా మిత్ర, దిశ ఎస్.ఓ.ఎస్, ఎపి పోలీస్ సేవా యాప్ లాంటి అనేక కొత్త సేవలను ప్రవేశపెట్టామన్నారు. సైబర్ నేరాల్లో నుంచి తప్పించుకోవడానికి బాలికలను ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పోలీసులకు వీక్లీ ఆఫ్‌ను ప్రకటించామన్నారు.

మహిళా సిబ్బందిని ప్రోత్సహించి మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యతను ఇచ్చామనా న్నారు.కొంత మంది నాయకులు నోరు ఉంది కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమన్నారు. ముఖ్యమంత్రి జగన్ హోంగార్డుల ప్రత్యేక వేతనాన్ని కూడా పెంచారన్నారు.

గత ప్రభుత్వం పోలీసుశాఖకు బకాయిపెట్టిన నిధులను విడుదల చేసామన్నారు.అధికారం కోసం కులాల,మతాలు మధ్య చిచ్చు పెట్టేదుస్థితికి విపక్షం దిగజారిం దన్నారు.

పోలీసు శాఖలో మహిళా రక్షణ కోసం దిశ చట్టం.మహిళా మిత్ర, జీరో ఎఫ్ఆర్‌ను సీఎం జగన్ తీసుకుని వచ్చారన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

≫ స్థానిక నేతలు ఆయా ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా వెనుకబాటుకు గురి కాబడ్డాయని దుయ్యబట్టారు. ఇక్కడ రాజకీయాలు ఏమి చేయకపోయినా గడిఇచిపోయాయి అంటే ఏమి చేయకెఉండానే ఎన్నికల్లో గెలిచిపోవడం ఏమి చేయకుండానే మళ్లీ పోటీ చేసి మళ్లీ గెలవడం ఇక్కడ పరిపాటి అయిపోయింది. ఇది ఇకపై జరగదు, పని చేస్తేనే ప్రజల్లో మనకు గుర్తింపు ఉంటుందన్న ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని తెచ్చే ప్రయత్నం బిజెపి చేస్తుందని దీనికి యాక్షన్ ఉత్తరాంధ్రకు అందరూ సిద్ధంగా ఉండాలని రెండు ప్రాంతీయ పార్టీల నేతలకు ఆయన గుర్తు చేశారు. త్వరలో జిల్లాలో కేంద్ర మత్స్యశాఖమంత్రి పురుషోత్తం రూపాల పర్యటన ఉండనుందని ఎంపి జివిఎల్ నరసింహారావు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లాలో వేల సంఖ్యలో మత్స్యకారులు వలసలు వెళ్తున్నారని, వారికి ఉపాధి అవకాశాలు పెంచాలని కేంద్రం అనేక అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్లను కేటాయిస్తే మనకు 2వేల కోట్లు కేటాయించారని అన్నారు. దీంతో శ్రీకాకుళం జిల్లాలో హార్బర్‌లు, జట్టీలు నిర్మాణానికి దోహదపడిందని తెలిపారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగానే మత్స్యకారులు విశ్వకర్మవారు, తోపుడు బండ్లు, వ్యవసాయం చేసు కునే వారు ఇలా ప్రతి ఒక్కరినీ గుర్తించి నరేంద్ర మోడీ వారి అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అంతా కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందని గుర్తు చేశారు. ఈ అభివృద్ధిని రానున్న రోజుల్లో ప్రజల వద్దకు ఎలా తీసుకు వెళ్లాలి అన్నది మా పార్టీ కార్యవర్గంతో చర్చించి ప్రణాళిక చేసుకోవడం జరుగుతుందని వెల్లడిం చారు. వైఎస్సార్సీ, టిడిపి ప్రభుత్వాలు ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా సహజవనరులు ఉన్నప్పటికి నీటి అవకాశాలు ఉన్నప్పటికి, ప్రాజె క్టులు నిర్మాణంగాని, ఫిషరీష్ రంగంలో ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ లేకపోవడం ఈ ప్రాంతం వెనుకబాటుకు గురయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర అభివృద్ధి కేవలం భాజాపాతోనే సాధ్యమైందని, సాధ్యమవు తుందని నమ్మకాన్ని ప్రజల్లో నిర్మించడానికి మా యొక్క కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

**ఉత్తరాంధ్రలోని ప్రధాన బిసి కులాలకు అన్యాయం జరిగింది:**

ఉత్తరాంధ్రకు చెందిన తూర్పుకాపు, కళింగకోమటి, శిష్టకరణ, సొండి, అరవల కులస్తులు బిసిలుగా రాష్ట్రంలో ఉన్నప్పటికి కేంద్రంలో ఓబిసిలుగా గుర్తింపు లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం అన్నారు. వీరంతా తమ వద్దకు వచ్చిన తర్వాత రాజ్యాంగబద్ధ కేంద్ర సంస్థ ఎన్‌సిబిసి వద్ద సబ్జెక్ట్ తీసుకు వెళ్లానని ఇప్పుడు అందరికీ మంచి జరిగే రోజులు వస్తున్నాయని వారం రోజుల్లో ఎన్‌సిబిసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయనుందని ఆయా కుల సంఘాలు శుభవార్త అని తెలియజేశారు. అలాగే తెలంగాణలో 27 బిసి కులాలను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించింది. ఉత్తరాంధ్రకు చెందిన తూర్పు కాపు, కాళింగ, కొప్పల వెలమ ఇలా చాలా మందికి ఉద్యోగ, విద్యా అవకాశాలు కోల్పోయారు. దీనిపై కూడా ఎన్‌సిబిసికు తెలియజేశాను. వారు సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నివేదిక తెప్పించుకుని న్యాయం చేస్తామన్నారని ఎంపి జివిఎల్ తెలియజేశారు.

# రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్ దసరా శుభాకాంక్షలు

**విజయవాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రజలందరికీ సిఎం వైఎస్.జగన్మోహన రెడ్డి రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాష్టమి, శ్రీదేవి శరన్నవరాత్ర పర్వదినాలు ప్రజలందరి అభిష్టాలను నేరవేర్చాలని కోరారు. విజయదశమి చెడుపై మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి గుర్తు అన్నారు. సంప్రదాయక సంస్కృతులకు వన్నె తీసుకుని వచ్చే విధంగా దసరా పండుగ జరుపుకుంటున్నామ న్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరి స్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటిందన్నారు. జగన్మాత ఆశీసు ్సలతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని కోరుకుంటూ తెలుగు ప్రజలందరికీ సీఎం వై.యస్.జగన్మోహనరెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ విజయదశమి సకలజన సంఘటితంగా ఆదర్శంగా, సహస్ర వృత్తి శ్రామికు లకు విజయాన్ని అందించే దిశలో సాగాలన్నారు. వ్యవసాయం,పశుసంవర్ధకంగా,అన్ని వ్యాపారాలు, విద్యా.వైద్యరంగాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# జడ్జిల ప్రమాణం

≫ హైకోర్టులో 37మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉంది.25 మంది మాత్రమే ఉన్నారు. వాస్తవానికి 27మంది ఉండగా ఇద్దరు బదిలీ అయ్యారు.తాజాగా నియమితులైన వారితో కలిపి ఈ సంఖ్య 29కి చేరినట్లు సమాచారం.కర్ణాటక నుంచి జస్టిస్ నరేంద్ర బదిలీపై ఇక్కడి రానున్నట్లు సమాచారం.

ఇక ప్రమాణ స్వీకారం అనంతరం నూతన న్యాయమూర్తులను గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్ అభినందించి.సత్కరించారు.ఈ కార్యక్రమా నికి మంత్రులు అంబటి రాంబాబు, హోంమంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు పలువురు న్యాయ మూర్తులు తదితరులు హాజరయ్యారు.

# ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడికి బెయిల్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడు శివరాం రాథోడ్ కు నాంపల్లి కోర్టు బెయిలు మంజూరు చేసింది. రూ. 5 వేలు వ్యక్తిగత పూచికత్తు బెయిల్ మంజూరు చేసింది. నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసిన పోలీసులు శనివారం నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసులో సరైన ఆధారాలు లేవంటూ న్యాయమూర్తి బెయిలు మంజూరు చేశారు. బెయిలు మంజూరు అయిన తరువాత శివరాం సోదరుడు మునిరాం మీడియాతో మాట్లాడారు. ప్రవళిక ఆత్మహత్యతో తన సోదరుడికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. అ కారణంగా తన సోదరుడిని కేసులో ఇరికించారని ఆందోళన వ్యక్తం చేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:21/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 883976
2nd Prize Rs.7000/- 59781
3rd Prize Rs.3500/-
12469 35318 41486 50957 69206
78477 86778 94559 94600 97167
4th Prize Rs.200/-
0992 1429 1825 2428 3037 3178 5834
8209 9004 9567
5th Prize Rs.100/-
1311 2529 2637 3589 3823 4390 7654
7972 9919 9929
6th Prize Rs.50/-
0193 2298 3228 5011 6372 7980 9290
0481 2328 3268 5216 6586 8340 9325
0919 2387 3273 5361 6644 8352 9337
1219 2394 3348 5373 6853 8389 9353
1402 2410 3355 5402 6892 8410 9399
1409 2476 4042 5408 6929 8527 9447
1442 2531 4060 5521 7052 8663 9496
1494 2563 4094 5634 7418 8742 9854
1716 2576 4355 5885 7466 8773 9939
1717 2626 4468 5931 7483 8779 9989
1749 2886 4684 6079 7494 8909
1755 2937 4795 6275 7829 8985
1871 2967 4807 6304 7836 9031
1958 2995 4808 6309 7893 9095
2159 3171 4956 6313 7943 9134

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 596314
2nd Prize Rs.7000/- 97987
3rd Prize Rs.3500/-
05363 34065 40223 44633 45503
61312 61979 71494 86917 99135
4th Prize Rs.200/-
0015 0224 0473 1360 1614 3879 4046
5802 7837 9689
5th Prize Rs.100/-
0927 2215 4102 4104 5764 6501 6769
7159 7659 9368
6th Prize Rs.50/-
0016 1173 3526 4527 6321 8287 9080
0041 1295 3624 4593 6613 8332 9527
0136 1474 3756 4771 6683 8382 9586
0254 1586 3776 4854 6915 8467 9608
0336 1639 3794 5023 6959 8530 9709
0435 1659 3832 5060 7205 8570 9721
0541 1761 3963 5133 7236 8668 9824
0639 1774 4002 5504 7320 8677 9833
0672 2406 4068 5650 7411 8696 9869
0687 2647 4088 5736 7512 8759 9952
0741 2819 4129 5745 7542 8788
0820 3217 4163 5894 7607 8810
0928 3225 4235 6040 7642 8875
1011 3381 4305 6126 7938 8931
1100 3481 4448 6168 8038 8959

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:21/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 132809
2nd Prize Rs.7000/- 60561
3rd Prize Rs.3500/-
01131 06841 19971 29677 32343
33417 42587 53507 86441 94820
4th Prize Rs.200/-
0009 0616 1149 1645 3614 6555 7642
8279 9146 9332
5th Prize Rs.100/-
0570 2812 4567 5681 5768 6305 7234
7494 7547 7829
6th Prize Rs.50/-
0028 2558 3721 5142 6843 8310 9163
0158 2995 3877 5325 6874 8418 9187
0406 3034 3963 5362 6898 8450 9340
0558 3084 4054 5876 6967 8508 9381
0567 3110 4096 5967 7010 8572 9475
0705 3214 4289 6003 7036 8596 9575
0721 3306 4431 6128 7262 8664 9590
1361 3307 4480 6140 7433 8788 9774
1393 3344 4534 6160 7546 8852 9833
1431 3384 4893 6163 7645 8873 9857
1465 3482 4939 6208 7842 8937
1502 3520 4942 6294 8084 8939
1749 3599 4958 6416 8087 8965
2432 3640 4970 6497 8139 9078
2464 3701 5080 6520 8264 9085

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 216568
2nd Prize Rs.7000/- 43860
3rd Prize Rs.3500/-
04316 12325 16238 43217 43250
67623 70607 79091 80454 80468
4th Prize Rs.200/-
1289 3077 3312 3430 3466 4472 4674
5670 6651 8456
5th Prize Rs.100/-
1488 1653 1983 2574 3015 3398 3453
6134 9568 9979
6th Prize Rs.50/-
0118 1569 3187 4052 5761 7598 9145
0151 1998 3207 4226 5768 7866 9167
0334 2066 3221 4247 5836 7892 9211
0741 2068 3326 4272 5901 7995 9232
0758 2203 3363 4494 5917 8034 9315
0780 2474 3492 5044 6078 8169 9518
0838 2576 3504 5117 6387 8269 9681
1127 2632 3511 5139 6410 8453 9703
1135 2634 3547 5166 6503 8493 9941
1215 2709 3566 5493 6637 8671 9961
1220 2760 3708 5619 6639 8721
1256 2862 3896 5621 6795 8907
1309 2986 3961 5682 6821 9071
1312 3083 4032 5724 7152 9104
1354 3142 4048 5733 7477 9106

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:21/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 898235
2nd Prize Rs.7000/- 30684
3rd Prize Rs.3500/-
05763 06225 10038 39913 41603
68874 91351 94039 95647 96193
4th Prize Rs.200/-
0641 0898 4333 4926 5695 5840 7323
8541 9045 9648
5th Prize Rs.100/-
0213 3531 5601 5826 6239 6313 7352
7555 8449 8650
6th Prize Rs.50/-
0211 1671 3162 4969 6804 8066 9041
0214 1825 3190 5060 6901 8078 9110
0217 1843 3512 5222 7188 8082 9229
0653 1872 3611 5399 7257 8094 9337
0697 2027 3664 5411 7316 8101 9366
0776 2175 3840 5438 7337 8149 9735
0823 2485 3866 5497 7362 8163 9770
1049 2488 4104 5859 7484 8378 9843
1231 2577 4127 5892 7544 8443 9860
1330 2831 4290 5973 7659 8461 9970
1355 3020 4385 6309 7674 8643
1483 3024 4579 6395 7751 8675
1530 3087 4603 6411 7757 8715
1543 3119 4918 6434 8000 8748
1653 3161 4957 6754 8025 9038

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 768923
2nd Prize Rs.7000/- 63449
3rd Prize Rs.3500/-
03740 07108 15814 38982 52097
56277 60351 62381 73623 76066
4th Prize Rs.200/-
1789 3004 4214 5350 5676 5682 7450
7844 9641 9972
5th Prize Rs.100/-
0126 0879 2086 2122 3575 4973 4994
5895 7983 8945
6th Prize Rs.50/-
0069 1258 2523 3872 6342 7427 9076
0100 1273 2647 3873 6512 7469 9370
0140 1524 2755 4141 6569 7474 9390
0229 1699 3032 4585 6572 7816 9443
0264 1730 3151 4788 6720 7947 9490
0401 1856 3170 5234 6784 7992 9835
0657 1860 3202 5338 6819 8031 9926
0710 1873 3277 5438 6867 8056 9949
0743 1907 3519 5656 7037 8285 9960
0780 2019 3542 5940 7111 8512 9989
0802 2166 3589 6023 7164 8539
0806 2258 3692 6041 7265 8756
0850 2270 3711 6049 7308 8858
0867 2334 3713 6176 7341 8862
1036 2371 3797 6214 7411 8919

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:21/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 457210
2nd Prize Rs.7000/- 10278
3rd Prize Rs.3500/-
06544 19296 21301 29310 31565
34041 47813 62230 79042 99998
4th Prize Rs.200/-
0153 0438 0517 2312 6327 6371 7309
8316 8714 9182
5th Prize Rs.100/-
1003 1115 1196 2414 3400 5323 5981
6216 7973 9995
6th Prize Rs.50/-
0068 1959 3335 5030 6824 7976 9188
0156 1987 3430 5181 7105 8172 9217
0205 2076 3535 5225 7221 8211 9256
0397 2105 3540 5255 7276 8215 9279
0522 2167 3624 5294 7306 8271 9333
0681 2342 3733 5302 7328 8295 9633
0831 2479 3767 5389 7429 8377 9730
0919 2736 3817 5412 7463 8427 9735
1089 2794 3937 5753 7511 8467 9796
1188 2865 4230 6207 7562 8470 9864
1359 2905 4630 6221 7589 8589
1510 2992 4646 6291 7752 8770
1518 3014 4734 6589 7854 8841
1567 3028 4853 6702 7872 9016
1833 3052 5026 6750 7919 9122

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 843441
2nd Prize Rs.7000/- 07584
3rd Prize Rs.3500/-
05513 07626 08618 10679 14561
28049 45763 54306 57289 76379
4th Prize Rs.200/-
0859 0909 1346 1783 3465 7408 9018
9191 9216 9562
5th Prize Rs.100/-
0625 1033 1688 2531 3261 5389 5512
7017 9115 9369
6th Prize Rs.50/-
0090 1342 2842 4487 5377 6995 9215
0228 1390 3127 4501 5490 7027 9230
0261 1590 3278 4502 5532 7049 9304
0297 1599 3414 4628 5571 7089 9319
0341 1653 3485 4790 5577 7253 9545
0401 1844 3543 4822 5635 7478 9609
0472 1873 3727 4983 5835 8003 9690
0480 2421 3737 5023 5839 8094 9753
0644 2556 3838 5045 6019 8262 9953
0722 2604 4035 5058 6086 8340 9984
0880 2616 4150 5072 6221 8650
0916 2618 4164 5117 6275 8652
1251 2705 4173 5136 6499 8918
1309 2754 4251 5248 6940 9038
1326 2819 4386 5317 6987 9054

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:21/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 448799
2nd Prize Rs.7000/- 73173
3rd Prize Rs.3500/-
17519 17789 25691 45559 56276
59973 70436 83104 83939 89683
4th Prize Rs.200/-
0128 1199 2914 4170 4686 5037 5617
8400 9534 9949
5th Prize Rs.100/-
0693 2521 2736 2912 3082 4488 5268
6077 8283 8878
6th Prize Rs.50/-
0388 2069 3429 4511 6364 7797 9170
0431 2263 3523 4578 6383 7817 9221
0478 2293 3533 4761 6411 7832 9340
0697 2340 3542 4770 6418 7846 9554
0730 2345 3555 4841 6458 8127 9638
0765 2394 3570 4905 6578 8134 9664
0819 2453 3574 5126 6638 8165 9665
0842 2470 3646 5194 6992 8249 9696
1136 2543 3688 5521 7005 8356 9785
1143 2678 3759 5831 7322 8515 9922
1257 2819 3788 5866 7363 8534
1278 2849 3832 5961 7434 8710
1405 2901 3865 6182 7590 8778
1641 3264 4064 6188 7639 8921
1744 3414 4186 6302 7730 8965

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 638384
2nd Prize Rs.7000/- 54300
3rd Prize Rs.3500/-
05279 22392 23009 31563 33705
45829 53756 81468 97298 99991
4th Prize Rs.200/-
0088 0952 1966 2169 5725 5734 6549
8882 8992 9162
5th Prize Rs.100/-
0647 1393 3656 4691 6080 6536 6938
7976 8326 9985
6th Prize Rs.50/-
0111 2342 3857 5147 7038 8042 9018
0223 2500 3861 5221 7143 8175 9079
0247 2870 3984 5243 7297 8356 9179
0370 2879 4117 5530 7395 8431 9205
0394 2980 4120 5704 7501 8449 9371
0444 3137 4266 6029 7548 8467 9465
0540 3198 4272 6154 7610 8504 9597
0729 3212 4296 6193 7705 8555 9669
1472 3329 4359 6362 7715 8708 9681
1704 3330 4427 6472 7746 8725 9730
1852 3461 4607 6475 7751 8896
1883 3467 4669 6604 7840 8906
2036 3541 4886 6890 7882 8957
2127 3551 5014 6905 7895 8979
2308 3799 5086 6931 7899 9011

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:21/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 436405
2nd Prize Rs.7000/- 58435
3rd Prize Rs.3500/-
14219 25495 25663 47290 47423
69520 71938 82727 82877 93154
4th Prize Rs.200/-
1115 2231 2982 6058 6523 6706 7357
8506 8535 8599
5th Prize Rs.100/-
0412 2261 3421 3475 4424 4535 5406
5457 6695 8179
6th Prize Rs.50/-
0012 1057 3463 5317 7124 8342 9352
0119 1100 3567 5335 7135 8488 9470
0151 1427 3651 5372 7150 8565 9521
0219 1468 3658 5554 7154 8601 9689
0223 1472 3749 5713 7268 8615 9706
0265 1580 3762 5783 7331 8672 9711
0288 1778 3825 5851 7443 8768 9833
0407 1882 3870 5860 7458 8791 9881
0550 1925 4010 6203 7485 8818 9894
0639 2138 4159 6205 7500 8866 9897
0809 2629 4546 6311 7571 8924
0848 2701 4671 6576 7801 8984
0972 2930 4934 6764 7943 9064
1022 3096 5133 6778 7961 9077
1037 3369 5255 7004 8275 9270

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 946128
2nd Prize Rs.7000/- 35904
3rd Prize Rs.3500/-
13511 24745 35689 46347 57287
68151 68735 79586 81633 92267
4th Prize Rs.200/-
0386 1219 1874 1999 4003 4248 5740
6036 6489 9066
5th Prize Rs.100/-
0863 3002 3611 4566 5906 6403 7029
8163 9524 9940
6th Prize Rs.50/-
0057 1336 2865 5027 6800 8024 9495
0060 1404 2991 5103 6827 8123 9590
0151 1411 3019 5151 6973 8196 9634
0165 1541 3364 5553 6998 8224 9646
0199 1556 3591 5588 7064 8282 9687
0236 1698 3693 5656 7120 8301 9697
0310 1847 3754 5797 7159 8430 9729
0313 1899 3845 5943 7190 8541 9799
0353 2105 3869 6106 7220 8625 9821
0921 2147 3923 6336 7233 8642 9865
0956 2451 4402 6453 7393 8807
0957 2579 4521 6560 7667 8883
1065 2601 4705 6763 7688 8914
1107 2617 4715 6768 7852 8981
1188 2799 4751 6780 7984 9077

# ఇటు ప్రసవం.. అటు పతీ వియోగం

## స్థానిక పిహెచ్‌సిల్లో సదుపాయాల్లేక 70 కి.మీ. ప్రయాణం.. తర్వాత ఆస్పత్రిలో ప్రసవం

## అదే సమయానికి వైద్యశాలకు వచ్చిన భర్త మృతదేహం

## పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం

**అమరావతి, అక్టోబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రసవానికి ఓ నిండుగర్భిణీ నరకయాతన, ఆపై బిడ్డను ప్రసవించిన సమయానికి అదే ఆసుపత్రికి ఆ బాలింత భర్త మృతదేహం చేరుకోవటం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈదుర్ఘటన పల్నాడు జిల్లాలో చోటుచేసుకుంది.. వివరాలిలా ఉన్నాయి. పల్నాడుజిల్లా కారంపూడికి చెందిన రామాంజినికి పురటినొప్పులు రావటంతో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో సమీపంలోని ప్రాథమిక వైద్యశాలకు తీసుకొచ్చారు.. అక్కడ సదుపాయాలు లేక గురజాల నియోజకవర్గ కేంద్రంలోని ఆసుపత్రికి వెళ్లారు.. ఇక్కడ కూడ వైద్యసదుపాయాలు లేవని 70 కి.మీ. దూరంలోని నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి వెళ్లండని అక్కడి వైద్యాధికారులు సూచించారు. దీంతో దీంతో రామాంజినిని నరసరావుపేటకు తీసుకొచ్చారు. అక్కడ ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది.. ఇదిలా ఉండగా, కారంపూడి నుంచి గురజాల వరకు భార్యకు తోడుగా వచ్చిన భర్త ఆనంద్ (40) తిరిగి డబ్బుల కోసం ఇంటికి బైక్‌పై బయలుదేరాడు.. ఇంటి నుంచి ఆ రాత్రివేళ తిరిగివస్తుండగా, జూలకల్లు వద్ద రహదారిపై ఉన్న పెద్దగుంతలోపడి తీవ్రంగా గాయాలపాలయ్యాడు.. స్థానికులు అతన్ని నరసరావు పేటకు తరలించారు.. అంతే ఆసుపత్రికి వద్దకు చేరిన ఆనంద్ తనబిడ్డను చూడాకుండానే కన్ను మూశాడు.. ఒక్కసారిగా ఆ కుటుంబంలోవిషాదం చోటుచేసుకుంది.

# 160' ఖాయం

≫ దుతున్నామన్నారు.. తన కుటుంబాన్ని వదిలి ప్రజల కసమే 45ఏళ్లు పనిచేసిన నిస్వార్ధ సేవకుడు చంద్రబాబుని వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ 43 రోజులు జైల్లో నిర్బంధించారన్నారు. ఆయన్ని ములాఖాత్‌ల్లో కలిసినపుడు ఆయన నీతి, నిజాయి తీతో కూడిన ధైర్యం కన్పించిందన్నారు. శాంతియుతంగా పోరాడండి.. అరాచక పాలనని అంతమొందించేందుకు ప్రజల్ని చైతన్యం చేయండి అని పిలుపునిచ్చారన్నారు. సైకో జగన్ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని చంద్రబాబు- పవన్ కల్యాణ్ కలిసి పోరాడాలని నిశ్చయించుకున్నారని అన్నారు. టిడిపి జనసేన కూటమి 150 సీట్లు గెలవబోతోందన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలకి భరోనసా ఇచ్చేందుకు చంద్రబాబు ప్రారంభించిన బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ నవంబర్ 1నుంచి రాష్ట్రమంతా ప్రారంభం కానుందని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఆవేదనతో ఆశువులు బాసిన అభిమానుల కుటుంబాలను పరా మర్శించి అండగా నిలిచేందుకు అమ్మ భువనమ్మ త్వరలోనే 'నిజం గెలవాలి' అనే కార్యక్రమం ద్వారా మృతుల కుటుంబీకులనుపరామర్శిస్తారని అన్నారు. యువగళం పాదయాత్ర కూడ త్వరలోనే ఆరంభం అవుతుందన్నారు..

రాష్ట్రాన్ని నాశనంచేసిన జగన్‌కి వ్యతిరేకంగా టిడిపి-జనసేన కలిశాయన్నారు.. రైతులను వేధి స్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చంద్రబాబు, పవన్ వంటి నేతలు కలిశారన్నారు. జగన్ పాలనలోబిసిలు, మైనార్టీలు, దళితులపై జరుగుతుననన దాడులకు వ్యతిరేకంగా ఈ పొత్తు ఏర్పడిందన్నారు. సైకో జగన్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ప్రజల్లోకి వెళదామని, ప్రజాచైతన్యం తీసుకొద్దామని అన్నారు. టిడిపి-జనసేన కలిసి 175 సీట్లకు 160 సీట్లు గెలుస్తామ న్నారు. ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ,సంబంధం లేని కేసులో తమ అధి నేత చంద్రబాబును జగన్ అరెస్టు చేయించార న్నారు. జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా రేపు అధికారంలోకి రాబోయేది టిడిపి అని అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు జివి ఆంజనేయులు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, పార్లమెంట్ అధ్యక్షులు, అసెంబ్లీ ఇన్‌చార్జిలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు , రాష్ట్రపార్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం

≫ లక్షల సిఎస్ఆర్‌నిధులతో ఆధునికీకరించిన ఐసియు, ఎంపీయు యూనిట్లను ప్రారంభించారు. అనంతరం కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో ఆమె ఆప్యాయంగా మాట్లాడారు. అందుతున్న సేవలను వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ సెంటర్ వరకు కాలినడక చేరుకున్న మంత్రి 11.25 కోట్లతో ఏర్పాటుచేసిన ఎంఆర్ఐ ను 3.82 కోట్లతో ఏర్పాటు చేసిన సీటీ స్కానింగ్ యూనిట్లను ప్రారం భించారు. అనంతరం 2.38 కోట్లతో సమకూర్చిన ఆధునిక వసతులతో కూడిన తొమ్మిది అంబులెన్స్ లను జెండా ఊపి ప్రారంభించారు. స్కిల్ ల్యాబ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పరికరాలను మంత్రి పరిశీలించారు. 1.50 కోట్లతో సమకూర్చిన పరికరాలను, స్కిల్ ల్యాబ్‌ను మంత్రి ప్రారంభిం చారు. 2.65 కోట్లతో సర్జికల్, వైద్య పరికరాలను మంత్రి చేతులు మీదుగా అందుబాటులోకి తీసుకు వచ్చారు. చివరిగా ఆంధ్ర వైద్య కళాశాల వద్ద వందేళ్ల వేడుకను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పైలాన్‌ను మంత్రి రజని ఆవిష్కరించారు. అనం తరం అధికార్లు, వైద్యులతో కలిసి పైలాన్ వద్ద బృందం ఫోటో దిగారు.

## వారం - వర్జ్యం

తేది : 22-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
అష్టమి రా.7.59, ఉత్తరాషాఢ సా.6.44,
వ.రా.10.29-11.59,
దు.సా.4.08-4.54
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** చాకచక్యంతో పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు సఫలీకృతమవుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. పనులు నెమ్మదిగా సాగుతాయి.

**కర్కాటకం :** కుటుంబంలో శు భకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తు కొనుగోలు చేస్తారు.

**సింహం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**కన్య :** ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల :** వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. నూతన ప్రయత్నాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు కొంతవరకు తొలుగుతాయి.

**ధనుస్సు :** ముఖ్యమైన పనులలో సన్నిహితులు సాయం అందిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**మకరం :** మానసిక ప్రశాంతత పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం :** ఆర్థిక ఇబ్బందుల నుండి కొంత వరకు బయటపడతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మీనం :** పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. నూతన విద్యా ఉద్యోగవకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గగన్‌యాన్‌కు ముందు ఇస్రోకు మరో మైలురాయి

## - షార్‌లో అంతరిక్ష శాస్త్రవేత్తలు



పారాచూట్ల సాయంతో సముద్రంలో పడిన క్రూ మాడ్యూల్ పరికరాన్ని తరలిస్తున్న దృశ్యం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 21 ప్రభాతవార్త:** అత్యంత ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రయోగానికి ముందు శనివారం విజయవంతంగా చేపట్టిన టెస్ట్ వెహికల్ ప్రయోగం ఇస్రోకు మరో మైలురాయి వంటిదని అంతరిక్ష శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శనివారం ఉదయం ప్రయోగించిన గగన్‌యాన్ ముందస్తు ప్రయోగాలలో మొట్టమొదటి టెస్ట్ వెహికల్ ప్రయోగం విజయవంతమైంది. ఈ సందర్భంగా షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ ప్రయోగంలో భాగం పంచుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు మాట్లాడారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మొదట ప్రయోగం వాయిదా పడినప్పుడు కొంత నిరాశతో కనిపించినప్పటికీ అనంతరం 10 గంటలకు జరిగిన ప్రయోగం 10 నిమిషాలలో సక్సెస్ సాధించడంతో ఇనుమడించిన ఉత్సాహంతో కనిపించారు. మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన తన స్థానంనుంచి పోడియం వద్దకు వడివడిగా వెళ్లే సమయాన అక్కడఉన్న శాస్త్రవేత్తలు కరతాళ ధ్వనులతో ఆనందం ప్రకటించడంతో పాటు ఛైర్మన్‌ను, మిషన్ డైరెక్టర్‌ను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ ఈ రోజు నేను చాలా హ్యాపీగా ఉన్నాను అంటూ తన ఉత్సాహాన్ని తెలియజేశారు. టెస్ట్ వెహికల్ ప్రయోగంతో ఒక పెద్ద పరీక్షను ఎదుర్కొన్నామన్నారు. టెస్ట్ వెహికల్ అంతరిక్షంలోకి దూసుకెళ్లడం, క్రూ మాడ్యూల్ పరికరం విడిపోవడం, పారాచూట్లు అనుకున్న రీతిలో విచ్చుకోవడం వంటి ఘటనల ద్వారా క్రూ ఎస్కేప్ సిస్టం పూర్తిగా విజయవంతమైందని చెప్పారు. ఖచ్చితమైన వేగంతో సముద్రంలో పడిన క్రూమాడ్యూల్ ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రయోగం ఉదయం 8 గంటలకు జరగాల్సి ఉండగా, వాతావరణం కారణంగా 8.45కు రీషెడ్యూల్ జరిగిందని, అయితే 8.45కు ముందు 5 సెకన్ల వ్యవధిలో ఆటోమేటిక్ లాంచ్ సీక్వెన్స్ సిస్టం అందులోని చిన్న సాంకేతిక లోపం గుర్తించిందన్నారు. ప్రయోగానికి సిద్ధంగా లేదని సమాచారం అందిన తర్వాత తమ సిబ్బంది దాన్ని సకాలంలోసరిచేసి మళ్లీ 10గంటలకు ప్రయోగించామని వివరణ ఇచ్చారు. ఈ ప్రయోగ విజయంలో పాలుపంచుకున్న ఇస్రోలోని శాస్త్రవేత్తలకు, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.

**పక్షి పిల్లలను కాపాడినట్లు...**

ప్రమాదంలో పక్షి పిల్లలు చిక్కుకుంటే వాటిని తల్లి పక్షి కాపాడే విధంగా గగన్‌యాన్ ప్రయోగంలో క్రూ ఎస్కేప్ సిస్టంను అభివృద్ధిచేసినట్లు క్రూ మాడ్యూల్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన గగన్‌యాన్‌కు మిషన్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఆర్.హాటన్ చెప్పారు. మైకులో అత్యంత ఉత్సాహంతో ఆయన పెద్దగా మాట్లాడటం శాస్త్రవేత్తలు పడిన కష్టానికి నిదర్శనంగా నిలిచింది. గగన్‌యాన్ ప్రయోగంలో ఒక కీలకమైన పరిశోధన విజయవంతంగా చేపట్టామని, ఇటువంటివి మరిన్ని జరుపుతామన్నారు. మిషన్ డైరెక్టర్ ఎస్.శివకుమార్ తన ప్రసంగంలో తనకు ఈ ప్రయోగ విజయం తర్వాత మాటలు రావడం లేదని ఉద్వేగంగా అన్నారు. టెస్ట్ వెహికల్, క్రూమాడ్యూల్, క్రూ ఎస్కేప్ సిస్టం వంటివి తమకు సరికొత్త అనుభవాన్ని ఇచ్చాయన్నారు. క్రూ ఎస్కేప్ సిస్టం డిజైనర్ పి.సునీల్ గత రెండు మూలు నెలలుగా తాము పడిన కష్టానికి మంచి ఫలితం ఇచ్చిందని చెప్పారు. హెచ్ఎస్ఎఫ్‌సి డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ సముద్రంలో పారాచూట్ల సాయంతో పడిన క్రూ మాడ్యూల్ పరికరాన్ని చెన్నై నావికా దళంవారు భద్రంగా తీసుకెళుతున్నట్లు వివరించారు. ఆ విభాగంలోనూ ఈ ప్రయోగంలో సక్సెస్ సాధించినట్లు చెప్పారు. విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్ తన ప్రసంగంలో ఏడు మోటార్లు, పది పారాచూట్లు సక్రమంగా పనిచేసి టెస్ట్ వెహికల్ ప్రయోగాన్ని విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారాయణన్ మాట్లాడుతూ ద్రవ ఇంధన బూస్టర్ ద్వారా టెస్ట్ వెహికల్‌ను రూపొందించి ప్రయోగించామని చెప్పారు. ఇందుకు సహకరించిన తమ పార్టనర్లు, పరిశ్రమల వారికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఐఐఎస్‌యు డైరెక్టర్ పద్మకుమార్ తన ప్రసంగంలో కేవలం ఒక దశ కలిగిన ఈ ప్రయోగం ఇంత విజయవంతంగా పనిచేయడం శాస్త్రవేత్తలకు ఎంతో ఆనందం కలిగించిందన్నారు. చివరిగా షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ శ్రీహరికోటలోనే ఈ రాకెట్‌కు సంబంధించిన అనుసంధానం వంటి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. గగన్‌యాన్‌కు ముందు ఇది ఒక గొప్ప ప్రారంభంగా ఆయన అన్నారు. ఈ ప్రయోగ విజయంతో తమలో విశ్వాసం మరింత పెరిగిందని, శ్రీహరికోటలోని నూతన సౌకర్యాలతో వినూత్న ప్రయోగాలు చేపట్టడానికి సిద్ధంగాఉన్నట్లు చెప్పారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



## సూర్యప్రభపై సప్తగిరీశుడు

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం విశేషాభరణాలంకృతుడై మలయప్పస్వామిగా భక్తులను కటాక్షించాడు. సూర్యనారాయణుడు సూర్యప్రభామధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. సప్తఅశ్వవాహనంతో రూపొందించినసూర్యప్రభవాహనంపై శ్రీమలయప్పస్వామి కన్నులవిందుగా భక్తులకు అభయమిచ్చాడు. ఆలయ అర్చకులు స్వామివారికి కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాడవీధుల్లో ప్రదక్షిణగా బయలుదేరింది. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ వున్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ.సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## చంద్రప్రభపై చల్లనిదేవుడు

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శనివారం రాత్రి చంద్రప్రభవాహనంపై శ్రీనివాసుడు భక్తులను కరుణించాడు. చేతిలో వెన్నకుండను, తలపై నెమలిఫించం ధరించి మలయప్ప దర్శనమిచ్చాడు శ్రీవారికి సూర్యచంద్రులు రెండునేత్రాలు. ఉదయం సూర్యప్రభలో ఊరేగిన శ్రీనివాసుడు రాత్రి నిశాకరుడైన చంద్రప్రభతోకూడిన వాహనంపై విహరించాడు.



## సూర్యప్రభవాహన నృత్యంతో అలరించిన కళాబృందాలు

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలవాసుడు శ్రీవేంకటేశ్వరునికి జరుగుతున్న నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో ఏడవరోజు శనివారం ఉదయం సూర్యప్రభ వాహనంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాబృందాలు సూర్యప్రభ నృత్యంతో భక్తులను అలరించారు. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 15 కళాబృందాలలో 408మంది కళాకారులు పాల్గొని సంగీత, నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవశింపజేశారు. మహారాష్ట్ర ముంబైకి చెందిన డాక్టర్ అనురాధ బృందం లవని జూనపద కళారూపాన్ని,సేలంకు చెందిన కలైవాణి బృందం కొట్టారవాయ్ జానపద కళారూపాన్ని ప్రదర్శించి కనువిందు చేశారు. బెంగుళూరుకు చెందిన ఇందు బృందం శ్రీకృష్ణావతార వైభవలీలావిశేషాలను నృత్యరూపంలో ప్రదర్శించి భక్తులను తన్మయుల్ని చేశారు. తిరుపతి ఎస్వీసంగీత,నృత్యకళాశాల విద్యార్థులు, తిరుపతికి చెందిన సుకన్య బృందం సూర్యప్రభవాహనం నృత్యంతో అలరించారు. బెంగుళూరుకు చెందిన శివాణి బృందం కంసాలి నృత్యం, శ్రీకాకుళంజిల్లాకు చెందిన శోభాకుమారి బుట్టనృత్యంతో పరవశింపజేశారు. అనంతపురంకు చెందిన నాగవర్షిణి బృందం శ్రీనివాసా సంకీర్త నృత్యరూపకాన్ని నయనానందకరంగా ప్రదర్శించి కనువిందు చేశారు. భీమవరంకు చెందిన కేశవకుమార్, తిరుమలకు చెందిన ఉద్యోగుల బృందం కోలాటం ప్రదర్శించారు. పశ్చిమగోదావరి జిల్లాకు ఎందిన వాసు బృందం మునికన్యల నృత్యం, కడపకు చెందిన కూచిపూడి నృత్యంతో కనువిందుచేశారు.

## టెస్ట్ వెహికల్ ఫ్లైట్ టీవీ-డీ1 సక్సెస్‌పై సిఎం హర్షం

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** టెస్ట్ వెహికల్ ఫ్లైట్ టీవీ-డీ1 సక్సెస్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హర్షం వ్యక్తం చేసారు. ఇస్రో బృందానికి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందనలు తెలిపారు.అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంతో మరింత ఎత్తయిన కక్షలోకి ఇస్రో దూసుకెళ్తోందంటూ సిఎం జగన్ కొనియాడారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గగన్‌య్యాన్ మిషన్‌లో తొలి అడుగు పడింది. ఇస్రో తొలి పరీక్ష టెస్ట్ వెహికల్ అబార్డ్ మిషన్(టీవీ-డీ) ప్రయోగం విజయవంతమైంది.శనివారం ఉదయం శ్రీహరికోట నుంచి నింగిలోకి రాకెట్ దూసుకెళ్లగా, క్రూ మాడ్యుల్ ఫారా చూట్‌ల సాయంతో కిందకు సురక్షితంగా ల్యాండ్ (సముద్రంలోకి) అయింది.గగన్‌యాన్‌లో వ్యోమగాముల భద్రతకు సంబంధించి కీలకమైన ఈ సన్నాహక ప్రయోగం సక్సెస్ కావడం పట్ల, ఇస్రోశాస్త్ర వేత్తలు సంతోషం వ్యక్తం చేసారు.

## చంద్రబాబు విడుదల కావాలంటూ నవగ్రహ శాంతి హోమం పూర్తి

### పూర్ణాహుతి సమర్పించిన జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతులు



**కాకినాడ/గండేపల్లి ,అక్టోబర్ 21, ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడు అక్రమ కేసులనుండి బయట పడి పూర్తి ఆయురారోగ్యాలతో రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతులు నిర్వహించిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హోమం పూర్తి చేసి పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు చంద్రబాబు ఆరోగ్యం కోసం మా కుమారుడు నవీన్, కోడలు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నవగ్రహ శాంతి హోమం నిర్వహించామని ఈ రోజు పూర్ణాహుతి కార్యక్రమం పూర్తి చేశామని చంద్రబాబు నాయుడును అక్రమ నిర్బంధం నుంచి బయటకి రావాలని ఆ భగవంతున్ని కోరుకున్నామని ఆదివారం జగ్గంపేటలో నవీన్ ఇంటివద్ద చండీయాగం నిర్వహిస్తున్నామని భగవత్ సంకల్పంతో చంద్రబాబు నాయుడు కేసుల నుండి బయటపడి తొందరలోనే బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష నెహ్రూ, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ, నాలుగు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ మంచి జరగాలి -రైల్వే డిఆర్ఎం అగర్వాల్

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, స్వామివారిని ప్రార్థించినట్లు రైల్వే డిఆర్ఎం మిషన్ అగర్వాల్ తెలిపారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి స్వామివారినిదర్శించుకున్నారు.

## శ్రీవారి సేవలో ఎన్నికల కమిషన్ జాయింట్ సెక్రటరీ రాజేంద్ర

**తిరుమల,అక్టోబర్ 21 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఎన్నికల కమిషన్ జాయింట్ కార్యదర్శి రాజేంద్రకుటుంబంతో కలసి శనివారం ఉదయం దర్శించుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్వామివారి సేవలో తరించడం అదృష్టం

### మృదంగం విద్వాంసుడు ఎల్లా వేంకటేశ్వరరావు



**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలో పాల్గొని, ఆయన ఆశీస్సులందుకోవడం ఎంతో అదృష్టమని మృదంగం విద్వాంసుడు ఎల్లా వేంకటేశ్వరరావు తెలిపారు. తిరుమలేశుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఎల్లా వేంకటేశ్వరరావు కుటుంబంతో స్వామివారిని దర్శించుకున్నారు.

## అన్నమయ్య సంకీర్తనల రికార్డింగ్‌లో యువ కళాకారులకు ప్రోత్సాహం

### -సంగీత దర్శకుడు సాలూరి వాసూరావు

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్యసంకీర్తనల్లోని భక్తిభావనను జనబాహుళ్యంలో విస్తృత ప్రచారం కల్పించడంతో బాటు, సంకీర్తనల రికార్డింగ్‌లో స్థానిక యువ కళాకారులకు టిటిడి ప్రాధాన్యత కల్పిస్తోందని సంగీత దర్శకుడు సాలూరి వాసూరావు తెలిపారు. టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి శాస్త్రీయ సంగీతంలోని మాధుర్యాన్ని, శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని భక్తులకు చేరువచేయడంతో బాటు స్థానిక కళాకరులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. గత నాలుగు సంవత్సరాలుగా తాను 380 అన్నమయ్య సంకీర్తనలను కొత్తగా స్వరపరిచిన భక్తకోటికి అందించినట్లు తెలిపారు. టిటిడి 10 సంకీర్తనలు ఒక సిడిగా రూపొందిస్తోందన్నారు. వీటిని రాగతాళ యుక్తంగా స్వరపరిచి పంపితే, టిటిడిలోని ప్రముఖ సంగీత విద్వాంసులు పరిశీలించి తరువాత రికార్డింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. గాయకుడు శ్రీనివాసశర్మ మాట్లాడుతూ శ్రీవారి అనుగ్రహంతో అన్నమయ్య సంకీర్తనలు ఆలపించే అవకాశం లభించినట్లు చెప్పారు. 2014వ సంవత్సరం నుండి తాను తిరుమల నాదనీరాజనం వేదికపై ప్రదర్శనలిస్తున్నట్లు చెప్పారు. జనబాహుళ్యంలో ప్రసిద్ధిచెందిన రాగాలతో ఆలపిస్తేనే తొందరగా భక్తులకు చేరుతుందన్నారు.ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్టు రూపొందించే సిడిలలో తాను ఒక సిడిలోని 10 సంకీర్తనలు ఆలపించే అవకాశం లభించడం ఎన్నో జన్మల పుణ్యఫలమన్నారు. ఈ గానయజ్ఞంలో యువతను ప్రోత్సహిస్తున్న ఇఒ ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## భారతీయ సమాజానికి మూలం వేదం

### -ఆచార్యకృష్ణమూర్తి



**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వేదవిజ్ఞానం వేలాది సంవత్సరాలుగా భారతీయ సమాజానికి దశ-దిశ నిర్ధేశం చేస్తుందని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి తెలిపారు. భారతదేశంలో వేల సంవత్సరాల నుండి వేద విజ్ఞానం పరిఢవిల్లుతోందని, వేదం లేని భారతీయ సమాజాన్ని ఊహించలేమన్నారు. వేదప్రామాణికంగా నడచుకుంటే నైతిక విలువలతో కూడిన జీవనం అలవడుతుందని చెప్పారు. వేదం అజ్ఞానంలో ఉండే మానవుడిని విజ్ఞానం వైపు నడిపించడంతో పాటు సంస్కారం అందించి, సర్వోన్నతుడైన మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దుతుందన్నారు. సమాజ ధర్మాలు,గృహస్థ ధర్మాలు,విజ్ఞానం, ఆధునిక సమాజానికి వేదాలు ఉపయోగపడటాన్ని వివరించారు. శనివారం ఉదయం తిరుమల నాదనీరాజనం వేదికపైజరుగుతున్న శ్రీనివాస వేదవిద్వత్ సదస్సులో ఆచార్య కృష్ణమూర్తి వివరించారు.

## సంచార జాతుల కులాలకు మంత్రి రోజా క్షమాపణలు చెప్పాలి

### రాష్ట్ర బిసి సాధికార ఎంబిసి కన్వీనర్ రమేష్ డిమాండ్



మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిసి సాధికార ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్

**అంబాజీపేట,అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్ధంగా లభించిన పదవులతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులను విమర్శించడంలో భాగంగా కులాలను కించపర్చేలా దూషణలు చేసిన రాష్ట్ర టూరిజం మంత్రి ఆర్కేరోజా సంచారజాతుల కులాలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర బిసి సాధికార ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్ డిమాండ్ చేసారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో పెంద్ర రమేష్ శనివారం ప్రెస్‌నోట్ విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి రోజా ఇటీవల జరిగిన సమావేశంలో జనసేనాని పవన్‌కల్యాణ్,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లను బుడబుక్కలోళ్లు అని విమర్శించారని, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న మంత్రి రోజా సామాజిక స్పృహ లేకుండా సంచార జాతుల కులాలైన బుడబుక్కల కులాన్ని కించపర్చేలా విమర్శించడం మంత్రిస్థాయికి తగదన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో సంచార జాతులకు వేసిన పెద్దపీట ఇదేనాఅని ప్రశ్నించారు.సంచార జాతులను పూర్తిగా మోసం చేయడమే కాకుండా ఆ జాతులను కులం పేరుతో దూషించడం చాలా దురదృష్టకరమన్నారు. గతంలోనూ రోజా మాట్లాడుతూ మేము మాల,మాదిగలం కాదు.. మమ్మల్ని ముట్టుకోవచ్చంటూ అవహేళనగా మాట్లాడారన్నారు.ఆమె రాజకీయాల్లోకి రాకముందు బ్రతుకుదెరువుకోసం ఎన్నెన్ని వేషాలు వేసారో అందరికీ తెలుసని,రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్ని అక్రమ ఆస్థులు సంపాదించారో ఆమెకు తెలుసని,బ్రతుకుదెరువుకోసం గౌరవంగా బ్రతికే సంచార జాతుల కులాలపై అవమానవీయకరంగా మాట్లాడడం అభ్యంతరకరమన్నారు. గత నాలుగైదు రోజులుగా ఆయా జిల్లాలలో మంత్రి రోజా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా వైఎస్సార్సీ నాయకులుగాని,ఆ పార్టీలో ఉన్న సంచార జాతుల కులాల నాయకులు కూడా స్పందించకపోవడం దారుణమన్నారు.సంచార జాతుల కులాలకు మంత్రి రోజా తక్షణమే క్షమాపణలు చెప్పకపోతే మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంబీసీ సాధికార సమితిరాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పెంద్ర ప్రభు, ఎంబిసి సాధికార సమితి జిల్లా సభ్యులు పెంద్ర ప్రసాద్,పెంద్ర రాజులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయండి

### - కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్



**తిరుపతి, అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో వారికి చేరేలా చూడాలని, వాటి గురించి ప్రచారం చేయాలని కేంద్రపంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి గిరిరాజ్‌సింగ్ తెలిపారు.

శనివారం ఉదయం తిరుపతికి వచ్చిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు బిజెపి జిల్లా నాయకులు భానుప్రకాష్ రెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు.

## రైల్వే ఎస్పీ కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. స్థానిక రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ చౌడేశ్వరి, పోలీసు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి రెండు నిమిషాలపాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా, సమాజ శ్రేయస్సు కొరకు విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఆర్ఐ రామాంజినేయులు, ఐఆర్‌పిలు నగేష్‌బాబు, సాయినాథ్, ఎస్పీ కార్యాలయం సిబ్బంది చిన్నరాయుడు, రంగస్వామి, అధిక సంఖ్యలో జిఆర్‌పి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న రైల్వే ఎస్పీ చౌడేశ్వరి

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తదుపరి రాజకీయపార్టీలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారించాయి. రాష్ట్రంలో అధికార పార్టీ బిఆర్ఎస్‌తో సహా, బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, టిఎస్‌వైఎస్సార్ కాంగ్రెస్ తదితర పార్టీలు ప్రజలపై పడుతున్న భారాలను గూర్చి మేనిఫేస్టోలో కాని, హామీలు ఇవ్వడంలోకాని ఎక్కడా ప్రస్తావించడం లేదు. తాము అధికారంలోకి వస్తే ధరలనియంత్రణ చర్యలు తీసుకుని, ప్రజలపై భారాలు పడకుండా చేస్తామని ఏఒక్క పార్టీ కూడా చెప్పడం లేదు. కేవలం జనాకర్షణ పథకాలు, సంక్షేమ, అభివృద్ధి పథకాలధ్యాసేతప్ప ప్రజలు ముఖ్యంగా సామాన్యునిపై పడుతున్న భారాలను తగ్గించేవిషయమై ఎక్కడా మాట్లాడకపోవడం శోచనీయం. ధరల పెరుగుదలప్రస్తుతం పేద, మధ్యతరగతి వర్గాల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సామాన్యునికి నిత్యం అవసరమయ్యే బియ్యం, పప్పులు మొదలు, కూరగాయలు, గ్యాస్, కరెంటు బిల్లులు, మున్సిపల్, పంచాయితీ పన్నులు, బస్‌ఛార్జీలు, వాహనాల పన్నులు వంటి వాటివరకూ ప్రతీ దానిపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుకుంటూ పోతున్నాయి. కరెంటు బిల్లులమోత మోగిస్తున్నాయి. చిన్నపాటి గుడిసెకు సైతం కనీసం 300 రూపాయల బిల్లువస్తోంది. అలాగే పాల ధరలు పెరిగాయి. పప్పుల రేట్లుఅందకుండాపోయాయి. భారీగా పెరిగిన చార్జీలతో బస్సుల్లో ప్రయాణించడం ప్రయాణీకులకు పెద్దభారంగా పరిణమించింది. పెట్రోలు, డీజిల్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. కష్టాలు, బాధలను మరచిపోయేందుకు సినిమా థియోటర్‌కు వెళదామనుకుంటే అక్కడ కూడా భారీగాపెంచిన టికెట్స్, స్నాక్స్, పార్కింగ్ ధరలు సగటు మనిషిని భయపెడుతున్నాయి. ఆస్తి పన్ను దగ్గర నుండి రవాణా వాహనాల పన్ను, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ల చార్జీలు ఇలా ఏది టచ్‌చేసినా సామాన్యుడు విలవిల్లాడాల్సిన పరిస్థితి. ఇప్పటికే కరోనా వైరస్‌ఆర్థికంగా చితికిపోయిన పలు కుటుంబాలు అర్థాకలితో నెట్టుకొస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అన్ని రకాలుగాను ప్రజలపై భారాలు వేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయి.

# పార్టీలకు పట్టని ప్రజాభారం

**సిహెచ్ వి వి రఘుబాబు**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు రాజకీయ పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే ఉచితంగా కరెంటు ఇస్తామని, పెన్షన్లు పెంచుతామని, మహిళలు, రైతులకు అది చేస్తామని, ఇది చేస్తామని ఎన్నికల సమయంలో రాజకీయపార్టీలు ప్రజలకు ఎన్నోహామీలు, మరెన్నో తాయిలాలు ప్రకటిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకే ప్రాధాన్యతనిస్తున్నాయి. అయితే ప్రజలపై పడే భారాలను తగ్గిస్తామని, ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచబోమని, వేయబోమని ఏపార్టీ కూడా మాట్లాడకపోవడం విశేషం. మేనిఫెస్టోల్లో ఇటువంటి వాటిని పెట్టకపోగా, కనీసం హామీలుకూడా ఇచ్చే దిశగా ప్రకటనలు చేయడం లేదు. కేంద్ర పరిధిలోనివి కొన్ని అయితే, రాష్ట్ర పరిధిలోని మరికొన్నింటికి ధరలు, రేట్లు పెరుగుదలకు సంబంధించి వేటిపైనా ఏ రాజకీ పార్టీ కూడా వాటిని నియంత్రించే విషయమై తాము తీసుకునే చర్యలను గూర్చి అసలు పట్టించుకోవడంలేదు. కేంద్ర పరిధిలో పెట్రోలు, డీజిల్, గ్యాస్, పప్పులు వంటివాటి ధరల పెరుగుదల విషయమై రాష్ట్రాలకు సంబంధం లేకపోయినా, వాటిపై రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులకు మినహాయింపునిచ్చి, కొంత వరకూ ప్రజలపై భారం పడగకుండా నియంత్రించే అవకాశం ఉంది. అలాగే రాష్ట్రాల పరిధిలోని విద్యుత్ ఛార్జీలు, కూరగాయలు, ఆస్తి పన్ను, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మున్సిపల్ టాక్స్‌లు, వాహనాల పన్నులు, ఎక్సైజ్ డ్యూటీ, ఆర్టీసీ బస్ ఛార్జీలు వంటివాటిని పెంచి సామాన్యులపై భారం వేయబోమని ఎటువంటి హామీలు ఇవ్వడం లేదు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో ఇంట్లో నుండి వాహనాలను బయటకు తీసే పరిస్థితి లేదు. వాటి ప్రభావం నిత్యావసర సరుకులపైనా పడుతోంది. ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయి. ఫలితంగా రవాణా ఛార్జీలు అధికమై తెలంగాణలో దాదాపు అన్ని వస్తువుల ధరలు అధికంగా మారాయి. దేశంలో అత్యధిక రాష్ట్రాలు ప్రజల భారాన్ని తగ్గించడం కోసం, తమ రాష్ట్ర పన్నుల్లో తగ్గించుకోవడం జరిగింది. తద్వారా పెట్రోభారం ప్రజలపై కొంత మేర తగ్గి, వస్తుసేవల ధరలు కూడా ఆయా రాష్ట్రాల్లో కొంత మేర తక్కువగానే ఉన్నాయి. అంతర్జాతీయంగా పెరుగుదలతో ప్రజలపై భారం తగ్గించేందుకు కేంద్రం పెట్రోలియం ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలను తగ్గించింది. దేశంలో అత్యధిక రాష్ట్రాలు ప్రజల భారాన్ని తగ్గించడం కోసం తమ రాష్ట్ర పన్నుల్లో తగ్గించుకోవడం జరిగింది. తద్వారా పెట్రో భారం ప్రజలపై తగ్గి, దానిపై ఆధారపడిన వస్తుసేవల ధరలు కూడా ఆయా రాష్ట్రాల్లో కొంత మేరకు తక్కువగానే ఉన్నాయి. తెలంగాణతో పాటు, పశ్చిమబెంగాల్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, జార్ఖండ్ రాష్ట్రాలు పెట్రోల్‌పై వ్యాట్‌ను తగ్గించకపోవడంతో



వాహనదారులతో పాటు, దాని ప్రభావం నిత్యావసర వస్తువులపై తీవ్రంగా చూపుతోంది. ఈ విషయంలో రాజకీయ పార్టీలు వ్యాట్ తగ్గిస్తామనే హామీలు ఇవ్వకపోవడం దారుణం. అదే విధంగా స్థిరీకరణ నిధిని ఏర్పాట్లు చేయడం ద్వారా కూరగాయలు, పప్పులు, ఇతర నిత్యావసర వస్తువుల ధరను నియంత్రించవచ్చు. ధరలు భారీగా పెరిగినప్పుడు స్థిరీకరణ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని భరించి ప్రజలకు తక్కువ ధరలకు నిత్యావసరాలను సరఫరా చేసేవీలుంది. అయితే ఈ విధమైన స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి భారాల నుండి ప్రజలను ఆదుకునే విషయమై రాజకీయ పార్టీలు ఎన్నికల సమయాల్లో తమ మేనిఫెస్టోలో ఎక్కడా పేర్కొనడం లేదు. మరోపక్క 2022-23లో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలవగా, దాని తర్వాత స్థానాన్ని ఆంధ్రప్రదేశ్ ఆక్రమించింది. ఇటువంటి పెరుగుదల ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ పట్టణాలకంటే గ్రామాల్లోనే అత్యధికంగా ఉంటోంది. ధరల పెరుగదల స్థాయిని తెలియచెప్పేది ద్రవ్యోల్బణం. ఈ ద్రవ్యోల్బణం రేటు 2022 జూన్ నెలలో తెలంగాణలో 10.05 శాతం ఉండగా, ఇదే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో 8.63 శాతంగా నమోదయింది. అంటే 2011 మే నెలలో 100 రూపాయలకు లభించిన ఒక వస్తువును సంవత్సర కాలంలోనే తెలంగాణలో110.05, ఆంధ్రప్రదేశ్‌లో 108.63 రూపాయలు పెట్టికొనాల్సి వస్తోంది. దేశవ్యాప్తంగా వస్తువుల సగటు పెరుగుదల ఇదే కాలంలో 7.01 శాతంగా మాత్రమే నమోదయింది. సాధారణంగా వస్తువుల ధరలు పట్టణాల్లోనే ఎక్కువగా ఉంటాయని భావిస్తుంటారు. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం పట్టణాల కంటే గ్రామాల్లోనే ధరలు అధికంగా ఉంటున్నాయి. ద్రవ్యోల్బణం రేటు 2022 జూన్ నెలలో చూస్తే తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఏకంగా 10.93శాతం, ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాల్లో 8.65 శాతంగా నమోదైంది. కరోనా తదితర కారణాల వల్ల ఉపాధి అవకాశాలు సన్నగిల్లి తెలంగాణలో సామాన్యుడు విలవిల్లాడి పోతుండగా, మరో వైపు వస్తువుల ధరలు వారి నడ్డి విరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణం తగ్గించి, పెరు గుతున్న ధరలకు ముక్కుతాడు వేసి ప్రజలను ఆర్థికభారాల నుండి రక్షిస్తామనే మాటలు ప్రస్తుత ఎన్నికల్లో ప్రచారాల్లో, మేనిఫెస్టోల్లో ఏ రాజకీయ పార్టీ కూడా పేర్కొనడం లేదు. ఇక తెలంగాణలో ఆర్టీసీ బస్‌ఛార్జీలు సైతం భారీగా పెరిగాయి. టికెట్ రౌంటప్, టోల్ ప్లాజాలు, ప్యాసింజర్స్ సెస్, డీజిల్ సెస్, ఇలా రకరకాల పేర్లతో బస్‌ఛార్జీలను పెంచి సామాన్య ప్రయాణీలకు ప్రయాణం చేయడం అంటే భయం కలిగించే పరిస్థితికి చేరుకుంది. డీజిల్ ధరలు పెరగడంతో ఛార్జీలు పెంచాల్సివస్తోందని ఆర్టీసీ చెబుతోంది. అయితే ప్రజా రవాణాగా గుర్తింపు ఉన్న ఆర్టీసీ వినియోగించే డీజిల్‌పై పన్నును రాష్ట్ర ప్రభుత్వం తగ్గించడం లేదు. పన్ను తగ్గించినట్లయితే బస్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉండదు. ఇదే విషయంలో ధనవంతులు ప్రయాణించే విమానాలకు వినియోగించే ఇంధనానికి మాత్రం రాయితీ కల్పిస్తూ, సామాన్యులు ప్రయాణించే బస్సులకు వాడే ఇంధనానికి తగ్గించడం లేదు. అంతేకాకుండా నష్టాల్లో ఉన్నఆర్టీసీని ఆదుకునేందుకు ఆర్థికసహాయం అందించాల్సిన ప్రభుత్వం వాటిని విస్మరిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేసినా దాన్ని ఆదుకోవడం ద్వారా బస్‌ఛార్జీలను తగ్గించేందుకు ప్యాసింజర్ సెస్, డీజిల్‌సెస్ లాంటివాటిని ఎత్తివేయడం తదితర చర్యలు తీసుకుంటామని ప్రయాణీకులకు రాజకీయ పార్టీలు ఎటువంటి భరోసా కల్పిస్తామని చెప్పేందుకు సాహసించడం లేదు. ఇదేవిధంగా కరెంట్ పట్టుకుంటే కొట్టే షాక్ కంటే వాటి బిల్లుల ద్వారా ఇచ్చేషాక్ హై వోల్టేజ్ (హెచ్‌టి) రేంజ్‌లో ఉంటున్నాయి. అదే కరెంట్, అదే వాడకం కానీ బిల్లులు మాత్రం గుండెలు బాదుకునేలా చేస్తోంది. వందల మీద ఉండే బిల్లులు ఇప్పుడు వేల మీదకు పెరిగాయి. ఈ విధంగా ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలను నియంత్రించేందుకు తాము ఏం చేస్తామనేది కూడా చెప్పడం లేదు. కాగా భారీగా పెంచిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మున్సిపాలిటీ పన్నులు, వాహనాలకు సంబంధించిన పన్నులు, చివరకు సినిమా టికెట్ల ధరలు తదితర వాటిపై ఏ పార్టీ నోరు మెదపడం లేదు. వీటితో పాటు, పెంచిన భూముల విలువతో సామాన్యులు సెంటు స్థలాన్ని కూడా కొనలేని పరిస్థితి నెలకొంది. ఇలా పెరిగిన ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా తమ మేనిఫెస్టోలో ఎక్కడా వెల్లడించకపోవడంతో దాని పర్యావసానం ఎన్నికల్లో తప్పక కనిపిస్తుందనే విషయాన్ని రాజకీయ పార్టీలు గ్రహించాల్సి ఉంది. ●

---


విశ్లేషణ

ఉత్తరప్రదేశ్

# దోషి.. నిర్దోషి!

**ఎ.వి.వి ప్రసాద్**

ఎవరు దోషి! ఎవరు నిర్దోషి? ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుందా? ఒకసారి దోషిగా నిర్ధారించిన వ్యక్తి మరో సందర్భంలో నిర్దోషిగా మారినప్పుడు కలిగే మొదటి సందేహం అది. తాజాగా నిఠారి వరుస హత్యల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చినతీర్పు తర్వాత అందరిలో ఆ 'క్వశ్చన్ మార్క్' నిలువెత్తున నిలబడింది. ఎంతో విచారణ జరిగిన తర్వాత, మరెంతో దర్యాప్తు జరిగిన తర్వాత ఒక కోర్టు ఒక వ్యక్తి దోషి అని నిర్ధారించి శిక్షవేస్తే, మళ్లీ మరో కోర్టు అంత విచారణను జరిపి, మరింత దర్యాప్తు జరిపించి సదరు వ్యక్తిని నిర్దోషిగా తేల్చుతుంది. అప్పుడు అతడిని దోషి అనాలా? నిర్దోషిగా పరిగణించాలా? నిఠారీ అనేది ఓ చిన్నగ్రామం. అక్కడ భూస్వాములు పదుల సంఖ్యలోనే ఉన్నారు. వారిలో ఓ పెద్ద భూస్వామి మోనిందర్‌సింగ్ పంథేర్. ఉత్తరప్రదేశ్ నోయిడా జిల్లాలోని ఆ గ్రామంలో బడా వ్యాపారిగా పేరు మోసిన పంథేర్ బంగళా సమీపంలోని మురుగు కాల్వలో హఠాత్తుగా కొన్ని ఎముకలు కొట్టుకురావడం స్థానికులకు కనిపించింది. తర్వాత మనుషుల అవయవాలు కొన్ని కొట్టుకువచ్చాయి. దాంతో స్థానికులు భయభ్రాంతులై పోలీసులకు ఆ సమాచారం తెలిపారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఖండఖండాలుగా వస్తున్న ఆ అవయవాలు ఎవరివో, ఎక్కడ నుంచి కొట్టుకువస్తున్నాయో ఆరా తీయడం ఆరంభించారు. ఇదంతా 2005-06 మధ్య నడిచిన ఓ ఉదంతం. పోలీసులు విచారణ జరుపగా, ఆ అవయవాలు, ఎముకలుపంథేర్ బంగళా నుంచి వస్తున్న మురుగుకాల్వలో నుంచి అని తేలింది. దానితో పోలీసులు కాస్త పైస్థాయిలోదర్యాప్తు ప్రారంభించారు. అప్పటికే ఆ ప్రాంతంలో ఆ యువతుల కిడ్నాప్‌లు, చిన్నపిల్లల అదృశ్యాలు ఎక్కువయ్యాయి. ఆ ఘటనలకు కారణం తెలియక స్థానికులు తలలుపట్టుకొంటున్న దశలో మురుగు కాల్వలో అవయవాలు కనిపించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఆ రెండు ఉదంతాలకు సంబంధం ఉన్నదా? అని పోలీసులు ఆరాతీసేసరికి ఒళ్లు గగొర్పొడిచే విషయాలు గుప్పుమన్నాయి. పంథేర్ బంగళా ప్రాంగణంలో పోలీసులు కొన్నిచోట్ల తవ్వేసరికి కొన్ని అస్థిపంజరాలు కూడా బయటపడ్డాయి. దానితో మీడియాలో అప్పట్లో చాలా సంచలన వార్త అయింది. కిడ్నాపైన యువతులు, ఆ బంగళాలో అత్యాచారాలకు గురయ్యారనీ, తర్వాత వారిని ఖండఖండాలుగా నరికి వేసి మురుగు కాల్వలో పడేశారనీ, మరికొందరిని పూడ్చిపెట్టారనీ పోలీసు దర్యాప్తులో వెల్లడయింది. ఈ విషయం మీడియాలో పెద్ద సంచలనం సృష్టించింది. పార్లమెంటులో కూడా దానిపై చాలా గొడవ జరిగింది. చివరికి కేసు సిబిఐకి అప్పగించారు. ఆ దర్యాప్తు సంస్థ సుదీర్ఘంగా విచారణ జరిపి, చివరికి కొందరిని దోషులుగా నిర్ధారించింది. వారిలో ముఖ్యులు మోనిందర్ సింగ్ పంథేర్. సురేందర్ కోలీ. కోలీ ఆ బంగళాలో పనిమనిషి, పంథేర్‌కు చాలా నమ్మకస్తుడుకూడా.



మోనిందర్‌సింగ్ పంథేర్

సిబిఐకోర్టు సుదీర్ఘ విచారణతర్వాత వారిద్దరికి మరణశిక్ష విధించింది. సిబిఐ విచారణ ప్రారంభమై, ఘజియాబాద్‌లోని కోర్టు మరణశిక్ష విధించే మధ్యలో విచారణను నీరుగార్చే ప్రయత్నాలు ఉన్నతస్థాయిలోనే చాలా జరిగాయని అప్పట్లో వార్తలు వచ్చాయి. పంథేర్ చాలా పలుకుబడి ఉన్నవాడు కావడంతో కేసు నుంచిబయట పడడానికి అతడు ప్రయత్నించకుండా ఎలా ఉంటాడు! తాను అప్పటి నిర్దోషినని అప్పటి నుంచి వాదిస్తూనే ఉన్నాడు. అతడి బంగళాలోపల ఎటువంటి సాక్ష్యాధారాలు దొరకకపోవడం వల్ల సిబిఐ కొన్ని కేసులు నమోదు చేసిన తర్వాత కూడా కేసు క్లోజ్ చేయడానికి ప్రయత్నించింది. రాజకీయ ఒత్తిడులు కూడా ఎక్కువే పనిచేసి ఉండవచ్చు. కానీ సిబిఐ కోర్టు చివరికి శిక్ష విధించడంతో ఆ గ్రామంలోని బాధితులేగాక, కేసును ఫాలో అవుతున్న దేశంలోని పరిశీలకులందరు కూడా సంతోషించారు. అయితే అదే 'ఫైనల్' కాదు. 'న్యాయం' పొందడానికి ఇంకా చాలా మార్గాలుంటాయి. పంథేర్, కోలీపై మొత్తం 19కేసులు నమోదుకాగా, సాక్ష్యాధారాలు లేవంటూ వాటిలో మూడు మూసివేశారు. దానిపై విచారణ జరిపిన ఘజియాబాద్‌లోని సిబిఐ ట్రయల్ కోర్టు కొన్ని కేసుల్లో కోలీని దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. పంథేర్ కొన్ని కేసుల్లో నిర్దోషిగా బయటపడగా, రెండు కేసుల్లో దోషిగా తేలడంతో కోర్టుఅతడికి కూడా ఉరిశిక్షని విధించింది. ఆ తర్వాత కోలీ, పంథేర్ తమకు విధించిన ఉరిశిక్షలను సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టుకు అప్పీలు చేశారు. దాదాపు పదిహేడు సంవత్సరాలు సుదీర్ఘ విచారణ జరిపిన హైకోర్టు గత సోమవారం (16 అక్టోబరు) తీర్పు చెబుతూ కోలీ, పంథేర్‌ను నిర్దోషులుగా ప్రకటించింది. దానితో కథ కంచికి వెళ్లవలసిందేకానీ, కొత్త మలుపు తిరిగింది. వారిద్దరూ నిర్దోషులెలా అవుతారంటూ నిఠారీ గ్రామస్థులతోపాటు, ప్రజాసంఘాలు కూడా ప్రశ్నిస్తున్నాయి. ఒకసారి సిబిఐ కోర్టు ఒక వ్యక్తిని దోషిగా నిర్ధారించి శిక్షవేసిన తర్వాత, అతడు నిర్దోషిగా ఎలా పరిగణింపబడతాడనే వారంతా ప్రశ్నిస్తున్నారు. ట్రయల్ కోర్టులో తగిన సాక్ష్యాధారాలు చూపిన సిబిఐ, తర్వాత హైకోర్టులో జరిగిన విచారణల్లో 'తగిన సాక్ష్యాధారాలు' చూపలేకపోయిందట. అక్కడ కేసు వీగిపోవడానికి అదే కారణం. వారిద్దరు నిర్దోషులన్నారు సరే మరి మాపిల్లలను చంపిందెవరు? అని ఆగ్రామస్థులంతా ప్రశ్నిస్తున్నారు. కోలీ, పంథేర్ నిజంగా నిర్దోషులైతే పర్వాలేదు. అన్యాయంగా ఎవరికీ శిక్షపడకూడదు. కానీ ఆ గ్రామంలో 20మందిపైగా యువతులు, పిల్లలు అదృశ్యమయ్యారన్నది వాస్తవం. బయటపడిన అస్థిపంజరాలు వాస్తవం. అది సామాన్యమైన విషయమేమీకాదు. మీడియాలో టన్నుల కొద్దీ వచ్చిన రిపోర్టులు, సిబిఐ జరిపిన దర్యాప్తు నివేదికలు ఉన్నాయి కదా! చాలా పెద్ద కేసు గనుక హైకోర్టు స్వయంగా ఆదేశించి దానిపై మళ్లీ దర్యాప్తు జరిపిస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుంది. 'న్యాయ' పెద్దలు ఏం ఆలోచిస్తారో మరి!●

---


విశ్లేషణ

ఇజ్రాయెల్

# ఘోరకలిని ఆపలేరా!

**గన్ని మోహన్**

రోజులు గడుస్తున్నాయి. రెండువారాలు దాటిపోయాయి. కానీహమాస్-ఇజ్రాయెల్ మధ్య చెలరేగిన చిచ్చు ఆరే జాడలే కనిపించడంలేదు. ఇది ఎటువంటి కొత్త ప్రమాదాలకుదారితీస్తుంది? అనే విషయంపైనే ప్రపంచ దేశాలన్నీ ఇప్పుడు దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. అక్టోబర్ 7వ తేదీన తాను జరిపిన దాడికి పర్యవసానం ఎలా ఉంటుందో హమాస్ మిలిటెంట్లకు తెలియనిది కాదు. ఎందుకంటే గతంలోనూ మిలిటెంట్లు ఇలాగే దాడులు జరపడం, తీవ్రంగా నష్టపోయి కొంత కాలం మళ్లీ నిశ్శబ్దంగా ఉండడం, కోలుకున్న తర్వాత తిరిగి దాడులకు యత్నించడం పాతచరిత్రే. అయితే ఈసారి హమాస్-ఇజ్రాయెల్ పరస్పర దాడులకే ఈ యుద్ధం పరిమితం కాకుండా, రెండువైపుల నుంచి మరికొన్ని దేశాలు కూడా కాలుదువ్వుతుండడంతో రకరకాలుగా మారి ఇదొక మహాసమరంగా పరిణమిస్తుందా? అనే అనుమానం ప్రపంచ విశ్లేషకులకు కలుగుతోంది. ఒక పక్క రష్యా- ఉక్రెయిన్ మధ్యసమరం ఇంకా కొనసాగుతూనే ఉంది. భారీ నష్టం జరిగినప్పుడు మాత్రమే ఆ వార్తలు ప్రపంచానికి తెలుస్తున్నాయి. రెండువైపుల కొన్ని మిత్ర దేశాలు మద్దతు పలికినా, ఆ సమరంలో వాటి ప్రభావం తక్కువగానే ఉందని చెప్పాలి. కానీ హమాస్-ఇజ్రాయెల్ వార్‌లో రెండువైపుల ఉన్న మిత్ర దేశాలు స్వయంగా దాడులు చేస్తుండడంతో చర్యల కంటె ప్రతీకార చర్యలు ఎక్కువై వాతావరణాన్ని మరింత సంక్షుభితం చేస్తున్నాయి. గతవారం అమెరికా అధ్యక్షుడు బైడెన్, యుకె ప్రధాని రిషిసునాక్ ఒకరి తర్వాత ఒకరు ఇజ్రాయెల్‌కు వచ్చి, నెతన్యాహుతో కరచాలనం చేసి 'మా మద్దతు మీకే' అని ప్రకటించి వెళ్లారు. అది మొదలు ఇజ్రాయెల్ మరింత రెచ్చిపోతున్నట్లుగా కనిపిస్తోంది. రెండు అగ్రరాజ్యాల అధిపతులు స్వయంగా వచ్చి ఇజ్రాయెల్‌లో పర్యటించి వెళ్లేసరికి 'సీన్' మారిపోయింది. మరో రెండు అగ్రరాజ్యాలు రష్యా, చైనా పాలస్తీనాకు మద్దతు ప్రకటిస్తున్నాయి. స్వతంత్ర పాలస్తీనాను రష్యా ఎప్పటి నుంచో కోరుతోంది. అయితే ఆ రెండు దేశాల అధిపతులు పాలస్తీనాను సందర్శించే ప్రయత్నం ఇంకా చేయలేదు. గతవారం వారిద్దరు కూడా కలిసారుగానీ, పాలస్తీనా వెళ్లాలని అనుకొన్నట్లుగా కనిపించలేదు. బైడెన్, సునాక్ ఇజ్రాయెల్‌లో పర్యటించి తాజా పరిస్థితిని సమీక్షించడం, తదుపరి చర్యలపై నెతన్యాహుతో చర్చించిన తర్వాత పుతిన్, జిన్‌పింగ్ కూడా ఒక వ్యూహం రూపొందించుకొన్నట్లుగానే కనిపిస్తోంది. చైనా, రష్యాలు పాలస్తీనాకు మద్దతు ఇస్తున్నా అది బేషరతుగా మాత్రంకాదు. ఆ కారణంగా కూడా ఇజ్రాయెల్ దూకుడు అధికమైంది. గాజాలోని ఒక ఆసుపత్రిపైజరిగిన దాడి, ఆ దాడిలో మృతుల 500 మందిపైగా ఉన్నా కూడా దానికి తగిన ప్రాధాన్యం లభించకుండా తాజాగా జరపవలసినదాడులపైనే ఉభయ పక్షాలు దృష్టిని కేంద్రీకరించినట్లుగా కనిపిస్తోంది. బైడెన్, సునాక్‌లు తర్వాతచేసిన ప్రకటనలు కూడా దానికి తగినట్లే కనిపిస్తున్నాయి. ఉభయ పక్షాలు జరిపే దాడులవల్ల కొన్నివేల సంఖ్యలో సాధారణ ప్రజలు మరణిస్తున్నా, ఆ ఘోరకలిని పట్టించుకోకుండా దాడులు ఉధృతం చేస్తున్నారంటే పాలకులలో వివేచన ఎంతగా లోపిస్తున్నదో స్పష్టమవుతోంది. తొలుత ఆత్మరక్షణకుఉద్దేశించిన ఇజ్రాయెల్ దాడులు పాలస్తీనా పూర్తి ఆక్రమణ దిశగా సాగుతున్నట్లు కూడా కనిపిస్తోంది. హమాస్‌మిలిటెంట్లు ఉన్నగాజా ప్రాంతాన్ని ఆక్రమించడంతోపాటు మిగిలిన పాలస్తీనా భూభాగాన్ని కూడా ఇదే అదనుగా ఆక్రమించాలని ఇజ్రాయెల్ భావిస్తున్నట్లుగా ఆ నాయకులు చేస్తున్న ప్రకటనలు చూస్తే స్పష్టమవుతుంది. ఈ పరిస్థితిలో యుద్ధం ఆగుతుందా? అంటే సందేహమే. గాజాలోని అల్-అహ్లి అరబ్ హాస్పిటల్‌పై జరిగిన దాడికి ఇజ్రాయెల్‌దే బాధ్యత అని ఒకవర్గం, కాదు -హమాస్ ప్రయోగించిన రాకెట్లవల్లే ఆ విధ్వంసం జరిగిందని మరోవర్గం అంటున్నా తీవ్రంగానష్టపోయిందిమాత్రం సాధారణ ప్రజలు. క్షతగాత్రులను ఆదుకొనేవారే కనిపించడం లేదు. ఇజ్రాయెల్‌లోని బాధితులకు సాయం అందించే దేశాలుచాలానే ఉన్నాయి. వాటి నుంచి సాయం అందుతోంది కూడా. కానీ గాజాలో, పాలస్తీనాలో బాధితులకే ఎలాంటి సాయం అందక అల్లాడిపోతున్నారు. గాజా బాధితులకు సాయం అందించడానికి ఐక్యరాజ్యసమితి చేస్తున్న ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయి. మానవతా దృక్పథంతో గాజా బాధితులకు మిత్రదేశాలు సాయంఅందించాలని ఐక్యరాజ్యసమితిభద్రతామండలి ఒక తీర్మానం ప్రవేశపెడితే అమెరికాసహా మూడు శాశ్వతసభ్యదేశాలు దానిని తిరస్కరించాయి. హమాస్‌చర్యలను సమితి సమర్థించకపోయినా, అక్కడి బాధితులకు సాయం అందించవలసిన అవసరాన్ని మాత్రం నొక్కిచెబుతోంది. చివరకు గత శుక్రవారం సాయంత్రం నుంచి చాలాస్వల్పంగా ఆహార పదార్థాలు, ఔషధాల సరఫరా మొదలైనా, అవి నిజంగా ఆయా బాధితులకు అందుతున్నదో లేదో తెలియని పరిస్థితి. వచ్చినసాయాన్ని పంపిణీచేసేవారు కరవయ్యారు. కార్యకర్తలు వెళ్లేందుకు ఇజ్రాయెల్‌సైనికులు అడ్డుపడడంతో నిత్యావసరపదార్థాలు కూడా దారిమళ్లుతున్నాయనే వినిపిస్తోంది. మరోవంక బాంబులమోతలు సాగుతూనే ఉన్నాయి. కానీ ఇజ్రాయెల్‌లో పరిస్థితివేరుఅక్కడి బాధితులకు ప్రభు త్వం ఆధ్వర్యంలో పూర్తి సాయం అందుతోంది. కానీగాజాలో, ఇజ్రాయెల్ అనుమతించిన మేరకే సాయం అందుతోంది. ఈ విషమపరిస్థితిని ఎన్నాళ్లు అనుభవించాలనే బాధితుల ప్రశ్నకు కనుచూపుమేరలో సమాధానం కనిపించడంలేదు. హమాస్‌ను పూర్తిగా నిర్మూ లించడమే తమ లక్ష్యమనీ, గాజాను నిర్మూలించడంకాదనీ ఇజ్రాయెల్ అంటున్నా జరుగుతున్నది మాత్రంగాజా, పాలస్తీనా నిర్మూలనే. అంతర్జాతీయ సమాజం ఇదిగమనించాలి. గాజాపై ఇజ్రాయెల్ భూతల దాడులుకూడా ప్రారంభిస్తేపరిస్థితి పూర్తిగా చేయిదాటిపోతుంది. ఇజ్రాయెల్‌కు మద్దతునిస్తున్న అమెరికా, బ్రిటన్‌లు విచక్షణతో వ్యవహరించడం చాలా అవసరం.●



బైడెన్

---

# నిర్బంధ ఓటింగ్‌తోనే ప్రజాస్వామ్యానికి భవిష్యత్తు

**నేదునూరి కనకయ్య**

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఎన్నికల వ్యవస్థ. భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల, మత, ప్రాంత, లింగ జాతి భాషా అనే భేదం లేకుండా అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు 17 సంవత్సరాల వయసు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది. ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటు హక్కు. అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మనదేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది. ఐదేళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది అన్న విషయాన్ని ఓటు చాటుతుంది. ఓటు రూపంలో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చివేస్తుంది. ప్రభుత్వాలను కూలదోస్తుంది. ఓటు తూటా కంటే గొప్పది ఓటు హక్కు వజ్రాయుధం. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం. ఓటు హక్కుపై విస్తృత ప్రచారం చేయాలి. కుల, మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. భారతదేశంలో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95,50,25,694 చేరింది. దేశంలో జనాభాతోపాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విఫలమైనాయి. ఓటర్లలో 3వ వంతు పోలింగ్‌కు దూరంగా ఉంటున్న స్థితి కొనసాగుతుంది. దేశంలో 1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు, 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది. యువకులు పట్టణ నగర ప్రాతాల్లో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు. గత లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 3వ వంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కొనడం గమనార్హం. దేశంలో 1951లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు ఉండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగినా ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరగకపోవడం శోచనీయం. 1957లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య 19.37కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచడానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది. 2014లో దేశంలో నమోదైన ఓటర్లసంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 ఉంది. 2019లో లోక్‌సభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4 శాతం మించలేదు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది. పట్టణ, నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్‌లో పాల్గొనకుండా ఉన్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది. స్వరాష్ట్రంలో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేర్వేరు చోట్లకు వలస వెళ్లిన క్రమంలో ఓటు హక్కు



వినియోగించుకునే స్థితిలో లేరు. వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. వినూత్నమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది. రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశంలో ఉన్న జాతీయ, ప్రాంతీయ పార్టీలు, ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. 1962లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2009లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 15048250, స్త్రీలు 14924718, థర్డ్ జెండర్ 1951 ఎన్ఆర్ఐ 2740 రక్షణ రంగంలో పనిచేసేసే వారంగం 15282 మొత్తం2,99,92941 ఉన్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారీగా అవగాహన చైతన్యం కలిగించాలి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికిపైగా ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా. వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆన్‌లైన్ ఓటింగ్ విధానం, రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే ఎన్ఆర్ఐ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్త ఓటర్ల చేరికలు డూప్లికేట్ ఓటర్లను దొంగ ఓటర్లను ఓటర్ల జాబితానుండి తొలగించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఎలక్షన్ లిట్రిసీ క్లబ్‌లను నిర్వహించాలి. బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలో యువజన మహిళా స్వశక్తి సంఘాలు, పౌర సమాజం స్వచ్ఛంద, సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి. అందుకు అవసరమగు బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొందించాలి. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం పేర్కొన్నట్లు మొత్తం ఓటర్లలో 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అన్న వాక్య యువతకు పట్టణ ఓటర్లకు కనువిప్పుకావాలి. యువత ఓటువేయడం మీద ఆసక్తి చూపడం లేదు. ఓటువిలువ మీద విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలి. ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం. గ్రామసభ, పురపాలక, నగరపాలక సంస్థలు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటు హక్కు వినియోగం, ఓటు నమోదు, దొంగ ఓటర్ల గుర్తింపు తొలగింపు మీద సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగంపై అవగాహన చైతన్యం కలిగించాలి. మీడియా, టీవీ సినిమా ప్రచార ప్రసార సాధనాలు, మాధ్యమాలు ఓటుహక్కు వినియోగం, ఓటు విలువ ఓటింగ్ విధానం పట్ల ప్రచారం చేయాలి. ఓటరుగా ఉన్నందుకు గర్వపడుతున్నాను ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానం కావాలి. లోక్‌సభ, శాసనసభ స్థానిక సంస్థల ఎన్నికల్లో విధిగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయాలి. అప్పుడే ప్రజలచేత ప్రజల కొరకు, ప్రజలు ఏర్పర్చుకున్న ప్రభుత్వం ఏర్పడుతుంది. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రగతి పురోగతి, సంక్షేమం సిద్ధించి దేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుంది. ●

# గగన్‌యాన్ సాకారం దిశగా మరింత చేరువకు!

## టీవీ-డి1విజయవంతంపై ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,అక్టోబరు 21:** ఇస్రో టీవీ-డీ1 పరీక్ష విజయవంతంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు.' గగన్ యాన్ సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు.



' గగన్యాన్ ప్రయోగం దిశగా కీలకుటెస్ట్ వెహికల్ అబార్ట్ మిషన్(టీవీ-డీ1) పరీక్షను ఇస్రో శనివారం విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ నుంచి విడిపోయిన క్రూ మాడ్యూల్ పారాచూట్ల సాయంతో బంగాళా ఖాతంలో సురక్షితంగా దిగింది. ఆ విషయాన్ని వెల్లడిస్తూ భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఓ ట్వీట్ చేసింది. దీనిపై దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. ' గగన్యాన్ సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు. ' భారత్ మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష మిషన్గగన్ యాన్ సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు.భారత్ మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష మిషన్ గగన్యాన్ సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసింది. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు అంటూ టీవీ-డీ1 పరీక్ష విజయవంతంపై ప్రధాని మోడీ స్పందించారు.తొలుత టీవీ-డీ1 ప్రయోగాన్ని ఉదయం 8గంటలకే చేపట్టేందుకు ఇస్రో యత్నించింది. అయితే, సాంకేతిక లోపం తలెత్తడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేసింది. అనంతరం శాస్త్రవేత్తలు ఆ లోపాన్ని గుర్తించి సరిచేశారు. ఉదయం 10 గంటలకు రెండోసారి యత్నించి.. ఈ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రోవెల్లడించింది.



# హమాస్ చెరలో ఇంకా 210 మంది బందీలు

**జెరుసలెం, అక్టోబరు 21:** హమాస్ చెరలో ఇంకా 210 మంది బందీలుగా ఉన్నట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఐదీవల ఇద్దరు అమెరికా ఇజ్రాయెల్ మహిళలను హమాస్ విడుదల చేసింది. గాజీలోని హమాస్ చెరలో బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ ఇతర దేశాల పౌరుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం మిలిటెంట్ల వద్ద 210 మంది బందీలుగా ఉన్నట్లు,(ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) అధికార ప్రతినిధి వెల్లడించారు. అయితే ఇది తుదిసంఖ్య కాదని అన్నారు. కన్పించకుండా పోయిన వారి కోసం మిలిటరీ దర్యాప్తు కొనసాగుతోందని, ఆ తర్వాత బందీల సంఖ్య మరింత పెరగొచ్చని పేర్కొన్నారు. హమాస్ నిన్న ఇద్దరు అమెరికన్-ఇజ్రాయెల్ మహిళలను విడుదల చేసింది.ఇంకా 210 మంది ఉన్నట్లు ఐడీఎఫ్ తెలిపింది. వీరిలో చిన్నారులు, వృద్ధులు కూడా ఉన్నారు. ఇదిలా ఉండగా... ఈయుద్ధంలో చేరాలని లెబనాన్లోని సాయుధ సంస్థ హెజ్బొల్లా నిరణయించుకున్నట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలెంట్ ఆరోపించారు. అదే నిజమైతే.. తమపై దాడులకు వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గత కొద్ది రోజులుగాఉత్తర లెబనాన్ నుంచి హెజ్బొల్లా ఇజ్రాయెల్ సైన్యంపై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. వీటిని ఐడీఎఫ్ ఎదుర్కొంటోంది. ప్రతిదాడుల్లో 13 మంది హెజ్బొల్లా సభ్యులు హతమైనట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. గాజా స్ట్రిప్నుంచి హమాస్, పీఐజే మిలిటెంట్లు ప్రయోగించిన రాకెట్లలో 550కి పైగా విఫలమయ్యాయని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. అవి వారి భూభాగంలోనే పడిపోయాయని పేర్కొన్నారు. ' ఏవారు తమ సొంత పౌరులనే చంపేస్తున్నారు అని ఆరోపించారు.

## ఎట్టకేలకు తెరచుకున్న సరిహద్దు.. గాజాకు మానవతా సాయం షురూ!



ఆహారం, ఔషధాలు ఇతరత్రా సామాగ్రితో కూడిన ట్రక్కులు ఎట్టకేలకు ఈజిప్టు నుంచి గాజాలోకి ప్రవేశించాయి. హమాస్ మిలిటెంట్లే లక్ష్యంగా ఇజ్రాయెల్ జరుపు తోన్న భీకర దాడులతో గాజా అతలాకుతలమైంది. యుద్ధ పరిస్థితులతో అక్కడి లక్షలాది మంది ప్రజల జీవన దుర్భరంగా మారింది. అన్నపానీయాలు, ఔషధాలు ఇతరత్రా మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఎట్టకేలకు శని వారం ఈజిప్టు-గాజా సరి హద్దులోని రఫా సరిహద్దు పాయింట్ తెరిచారు. దీంతో ఐరాస సంస్థలు సేకరించిన సామాగ్రితో కూడిన వాహా నాలు ఈజిప్టువైపు నుంచి గాజాలోకి ప్రవేశించాయి. ఆ సామాగ్రి చిన్నచిన్నవాహనాల్లోకి ఎక్కించి గాజాలోని ఆయా ప్రాంతాలకు చేరవేయనున్నట్లు సమాచారం.శుక్రవారం 200 ట్రక్కుల్లో 3 వేల టన్నులకుపైగా సామాగ్రి సరిహద్దుకు చేరుకుంది. అయితే. ఇజ్రాయెల్ దాడులతో గాజాలోని రహదారులు దెబ్బతినడంతో మరమ్మతులు చేపట్టారు. ఈ ట్రక్కులు శనివారం లేదా ఆ తర్వాత గాజాలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఐరాస తెలిపింది.

# జాతీయ రహదారులపై ఐదు రాష్ట్రాల గుత్తాధిపత్యం



**చెన్నై, అక్టోబరు 21:** జాతీయ రహదారులపై టోల్ ఛార్జీ వసూలు రూపంలో కేంద్రానికి భారీ ఆదాయం సమకూరుతోంది. 2022-23లో రూ.48,028 కోట్ల ఆదాయం కేంద్రానికి లభించింది. ఈ గణాంకాలను మరింత లోతుగా పరిశీలించి చూస్తే, దేశవ్యాప్తంగా ఈ టోల్ వసులు మధ్య సారూప్యత కనిపించడం లేదు. కేవలం ఐదు రాష్ట్రాల పరిధిలోని జాతీయ రహదారుల నుంచే భారీ ఆదాయం సమకూరినట్లు అర్థమవుతుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని జాతీయ రహదారుల నుంచి గడచిన ఆర్థిక సంవత్సరంలో రూ.5,583 కోట్ల ఆదాయం సమకూరింది. రాజస్థాన్‌లోని రహదారుల నుంచి రూ.5,084 కోట్ల ఆదాయం వచ్చింది. మహారాష్ట్రలోని జాతీయ రహదారుల నుంచి టోల్ రూపంలో రూ.4,660 కోట్లు, గుజరాత్ నుంచి రూ.4,519 కోట్లు, తమిళనాడు నుంచి రూ.3,817 కోట్ల చొప్పున ఆదాయం సమకూరింది. గత ఆర్థిక సంవత్సరం అనే కాదు, గడచిన ఐదు ఆర్థిక సంవత్సరాల్లోనూ జాతీయ రహదారుల టోల్ ఛార్జీల ఆదాయంలో ఈ ఐదు రాష్ట్రాల వాటానే గణనీయంగా ఉంటోంది. గుజరాత్‌లో 6,635 కిలోమీటర్లు, తమిళనాడులో 6,742 కిలోమీటర్ల పొడవునా జాతీయ రహదారులు ఉన్నాయి. జాతీయ రహదారిపై సగటున ఒక కిలోమీటర్ నుంచి వస్తున్న టోల్ ఛార్జీపరంగా చూస్తే హర్యానాలో అత్యధికంగా 79 రూపాయలు, పశ్చిమ బెంగాల్‌లో రూ.71.41, గుజరాత్‌లో రూ.68, తమిళనాడులో రూ.56.62, రాజస్థాన్‌లో రూ.49 చొప్పున ఉంది. తెలంగాణలో సగటున ఒక కిలోమీటర్ జాతీయ రహదారి నుంచి రూ.48.12 టోల్ ఛార్జీ వసూలు అవుతుంటే, ఎపిలో ఇది రూ.47.35గా ఉంది.

# నాలుగేళ్ల తర్వాత పాక్ గడ్డపై కాలుమోపిన నవాజ్ షరీఫ్

**ఇస్లామాబాద్,అక్టోబరు 21:** పాకిస్తాన్ ముస్లింలీగ్ (ఎన్) అధ్యక్షుడు, పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నాలుగేళ్ల తర్వాత తొలిసారిగా స్వదేశీ గడ్డపై అడుగు పెట్టారు. వివిధ కేసుల్లో కోర్టు విచారణలు ఎదుర్కొంటున్న షరీఫ్ గత నాలుగేళ్లుగా లండన్‌లో



ఉంటున్నారు. తాజాగా కుటుంబ సభ్యులు, పార్టీ సీనియర్ నేతలతో లండన్ నుంచి సౌదీ అరేబియా మీదుగా చేరుకున్న షరీఫ్ అక్కడి నుంచి ప్రత్యేక చార్టెడ్ విమానంలో పాకిస్తాన్‌కు బయల్దేరారు. ఇస్లామాబాద్ చేరుకున్న ఆయనకు పార్టీ నాయకులు, కార్యాకర్తలు స్వాగతం పలికారు. పాకిస్తాన్ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక,రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. షరీఫ్ ప్రధాన ప్రత్యర్థి, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ జైల్లో ఉన్నారు. మరోవైపు 2024 జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నవాజ్ షరీఫ్ తిరిగి పాకిస్థాన్‌లో అడుగు పెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శిక్ష అనుభవిస్తూ మెరుగైన చికిత్స కోసం నవాజ్ షరీఫ్ లండన్‌లో ఉంటూన్నా సంగతి తెలిసిందే. మరోవైపు పాక్ సైన్యంతో లోపాయికారీ రాజీ పడటం వల్లనే నవాజ్ స్వదేశానికి వచ్చినట్లు వినిపిస్తున్నాయి. కోర్టుకేసులు ఎదుర్కొంటున్న నవాజ్ కోసం న్యాయపరంగా, రాజకీయపరంగా పలు సవాళ్లు ఇక్కడ కాచుకు కూర్చున్నాయి. ఏవెన్‌ఫీల్డ్, అల్ అజీజియా అవినీతి కేసుల్లోఆయనకు ఈ నెల 24వరకు ఇస్లామాబాద్ హైకోర్టు ముందస్తు బెయిలు ఇచ్చింది. తోషాఖానీ, వాహనాల కేసులో ఆయనపై అరెస్టు వారెంటును అవినీతి నిరోధన కోర్టు అదే తేదీ వరకు రద్దుచేసింది. ఈ భరోసాలతోనే నవాజ్ అరెస్టు భయం లేకుండా పాక్‌లో తిరిగి కాలుమోపగలిగినట్లు సమాచారం.

# ఉప ఎన్నికల్లో సునాక్ పార్టీకి గట్టి దెబ్బ

**లండన్, అక్టోబరు 21:** ఇజ్రాయెల్-హమాస్ పోరు పురస్కరించుకొని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ పశ్చిమాసియా పర్యటిస్తున్న వేళ స్వదేశంలో ఆయన పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.పాలక కన్జర్వేటివ్ పార్టీ శుక్రవారం రెండు ఉప ఉన్నికల్లో ప్రతిపక్ష లేబర్ పార్టీ చేతిలో చిత్తయింది. నిజనికి ఉపఎన్నిక జరిగిన రెండు స్థానాలూ పాలకపార్టీకి కంచుకోటలు, వాటిలో మిడ్ బెడ్‌ఫోర్డ్‌షైర్ నియోజకవర్గం మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ విధేయురాలు, మాజీ మంత్రి నాడైన్ డోరిస్ 24,664 ఓట్ల మెజార్టీతో గెలిచిన సీటు. ఈ నియోజకవర్గంలో లేబర్ పార్టీ గెలవడం ఇదే మొదటిసారి. టామ్‌వర్త్ నియోజకవర్గంలో కన్జర్వేటివ్‌ల నుంచి 23.9 శాతం మంది ఓటరులను లేబర్ పార్టీ వైపు మొగ్గారు. 2024 పార్లమెంటు ఎన్నికలకు ముందు వెలువడిన ఉపఎన్నిల ఫలితాలు ఓటరు నాడిని ముందే పసిగడుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. పైగా వివిధ ప్రజాభిప్రాయ సేకరణలు ఇప్పటికే ప్రతిపక్షం లేబర్‌పార్టీ పై చేయిగా ఉన్నట్లు తెలుపుతున్నాయి.



# ఆ తల్లీకూతుళ్లు భయంకర పరిస్థితులు ఎదుర్కొన్నారు: బైడెన్

**వాషింగ్టన్, అక్టోబరు 21:** హమాస్ చెరలో బందీలుగా ఉన్న తల్లీకూతుళ్ల విడుదలపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. మానవతా కోణంలో భాగంగా తల్లీకూతుళ్లను విడుదల చేసినట్లు హమాస్ ప్రకటించిన విషయం విదితమే. తమ దేశంలో ఉన్న హమాస్ రాజకీయ కార్యాలయంలో అమెరికన్ల విడుదలపై సంప్రదింపులు జరిపిన కతార్‌కు బైడెన్ కృతజ్ఞలు తెలిపారు. ' ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాలపై హమాస్ గ్రూప్ మెరుపుదాడి చేసిన సమయంలో వారి చేతిలో బందీలుగా మారిన ఇద్దరు అమెరికన్లను రక్షించాం. వారిద్దరితో నేను మాట్లాడాను. ప్రస్తుతం వారు సురక్షితంగా ఉన్నారు. దాదాపు 14 రోజుల పాటు తల్లీకూతుళ్ల భయంకర పరిస్థితులను ఎదుర్కొన్నారు. వారి విడుదలపై నాకెంతో సంతోషంగా ఉంది. వారు మరింత కోలుకునేందుకు అమెరికా ప్రభుత్వం సహకారం అందిస్తుంది' అని బైడెన్ ఓ ప్రకటనలో తెలియచేశారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న తన పౌరులతో సహా మిగిలిన బందీలను కూడా విడిపించేందుకు కతార్‌తో కలిసి పని చేస్తున్నట్లు బైడెన్ వెల్లడించారు. ప్రపంచంలో ఎక్కడైనా అమెరికన్లు బందీలుగా ఉంటే వారి భద్రత కంటే మరేది ముఖ్యం కాదన్నారు. అమెరికా పౌరులను వారి ఇంటికి చేర్చేంత వరకూ తమ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉంటుందని అన్నారు. షికాగోలోని ఇల్లినాయిస్‌కు చెందిన నటాలీ (17) తన అమ్మమ్మ బర్త్‌డే పార్టీని చేసుకునేందుకు గాజా సరిహద్దుకు సమీపంలోని కిబ్బుట్జ్‌కు తల్లి జుడిత్ తై రానన్ (59)తో కలిసి వెళ్లింది. అక్కడ హమాస్ జరిపిన మెరుపుదాడిలో వీరిద్దరు ఉగ్రవాదుల చేతికి చిక్కారు. 14 రోజుల పాటు బందీలుగా ఉన్న వీరిని అక్టోబరు 20న సరిహద్దు వద్ద ఇజ్రాయెల్ సైన్యానికి హమాస్ గ్రూప్ అప్పగించింది. తన భార్య, కూతురిని కలుసుకోవడంపై నటాలీ తండ్రి ఉరి రానన్ సంతోషం వ్యక్తం చేశారు.

# 'ఆకలి సూచీ'పై ఇరానీ వ్యాఖ్యలు దురదృష్టకరం : కాంగ్రెస్ నిశిత విమర్శ

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** 140 కోట్ల మంది దేశ ప్రజల్లో 3వేల మందిని పిలిచి, ఆకలేస్తుందా అని వారిని ప్రశ్నించి ఆకలి సూచీని లెక్కిస్తారంటూ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆమె మాటల్లో దయ లేదని, అజ్ఞానం కనిపిస్తోందని కాంగ్రెస్ దుయ్యబట్టింది. ఈ యేడాది విడుదలైన హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం భారత్ 111వ స్థానంలో ఉందఇ. ఆకలి సూచీలో పాకిస్థాన్ కంటే వెనకబడి ఉండడాన్ని ప్రశ్నిస్తూ, స్మృతి స్పందించారు.



' భారతదేశ స్టోరీని ఇలాంటి సూచికలు అంచనావేయవు. ఉద్దేశపూర్వకంగా అలా జరగొచ్చు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లెక్కలను చాలామంది తోసిపుచ్చుతుంటారు. ఇండెక్స్ రూపకర్తలు, భారత్‌లోని 140 కోట్ల మంది ప్రజల్లో 3000 మందిని పిలిచి, ఆకలి వేస్తుందా? అని ప్రశ్నించి ఈ సూచీని రూపొందిస్తారు. ఆ ఇండెక్స్ ప్రకారం, భారత్ కంటే పాకిస్థాన్ మెరుగ్గా ఉంది. అని సాధ్యమా'? అని మంత్రి వ్యాఖ్యలు చేశారు.' ఇంతకంటే సిగ్గుచేటు ఏమీ ఉండదు. మీ మాటల్లో మీ అజ్ఞానం కనిపిస్తోంది. కొంతమందిని పిలిచి, ఆకలిగా ఉందా అని అడిగి, ఈ సూచీని సిద్ధం చేస్తారని మీరు నిజంగా భావిస్తున్నారా?' అని కాంగ్రెస్ నేత సుప్రియా ష్రినేట్ ట్వీట్ చేశారు. ' మీరు భారత ప్రభుత్వంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. మీ నుంచి ఇలాంటి మాటలు వినడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల, పౌష్టికాహారలోపం వంటి నాలుగు సూచికల ఆధారంగా ఈ సూచీని రూపొందిస్తారు' అని గట్టి కౌంటర్ ఇచ్చారు. ' ఆకలిని ఆపహాస్యం చేయొద్దు. మీరు ఎక్కడికి వెళ్లినా తగినంత ఆహారం అందుబాటులో ఉంటుంది' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.' మంత్రిగారు, అహంకారానికి మరో రూపంగా ఉన్నారు' అంటూ శివసేన నేత ప్రియాంకా చతుర్వేది మండిపడ్డారు.

# ఈజిప్టు, జోర్డాన్ దేశాల నుంచి తక్షణమే రండి తమ పౌరులకు ఇజ్రాయెల్ పిలుపు

**జెరూసలేం, అక్టోబరు 21:** ఇజ్రాయెల్ సేనలు, పాలస్తీనాలోని హమాస్ ఉగ్రవాదులకు మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ముస్లిం దేశాలైన ఈజిప్టు, జోర్డాన్‌లలోని ఇజ్రాయెల్‌లోని పౌరులపై దాడులు జరిగే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు నివేదికలు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల్లోని తమ పౌరులు సాధ్యమైనంత త్వరగా ఆయా దేశాలను వదిలేసి స్వదేశానికి వచ్చేయాలని ఇజ్రాయెల్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మండలి లెవల్-4 హెచ్చరికలను జారీ చేసింది.

అదేవిధంగా ఈజిప్టు, జోర్డాన్ దేశాలకు వెళ్లే యోచనలో ఉన్న పౌరులు కూడా తక్షణమే తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని, ఆ రెండు దేశాలకు ప్రయాణాన్ని రద్దు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మండలి ఒక ప్రకటన విడుదల చేసింది



# కాశ్మీరీ యువతలో పెరిగిన పరిణతి

## గతేడాది 110 మంది ఉగ్రసంస్థల్లో చేరితే ఈసారి 10 మందే!

## జమ్మూ కాశ్మీర్ డిజిపి డిల్‌బాగ్‌సింగ్

**శ్రీనగర్, అక్టోబరు 21:** ఈ యేడాది కేవలం 10 మంది స్థానికులు ఉగ్రవాద సంస్థలో చేరారని జమ్మూ కాశ్మీర్ పోలీసులు శనివారం తెలిపారు. అయితే వారిలో ఆరుగురు ఇంతకుముందే పోలీసుల కాల్పుల్లో మృతి చెందారని, మరో నలుగురిని పోలీసులకు లొంగిపోవాలని లేదా చావుకు సిద్ధంగా ఉండాలని అవకాశం కల్పించామని వారు అన్నారు. జమ్ము కాశ్మీర్‌లో 1990 నుంచి పాకిస్థాన్ మద్దతుతో ఉగ్రవాద కార్యకలాపాలు చెలరేగుతున్నాయి. ఇన్ని దశాబ్దాల కాలంలో స్థానికులు ఉగ్రవాద సంస్థల్లో ఇంతతక్కువగా చేరడం ఈ యేడాదే జరిగిందని, అయితే గత యేదాడి ఉగ్రవాద గ్రూపుల్లో 110 మంది కాశ్మీరీ యువకులు చేరారని పోలీసులు తెలిపారు. వారిలో చాలా మంది భద్రతా దళాల ఎదురుకాల్పుల్లో మృతి చెందారని వారు తెలిపారు. పొరుగు దేశ జిమ్మిక్కులు, కుట్రలు కాశ్మీర్ యువత అర్థం చేసుకోవడం చాలా సంతోషకరమని, అందుకు నిదర్శనమే గతేడాది 100 మంది ఇక్కడి యువకులు ఉగ్రవాద గ్రూపుల్లో చేరితే ఈసారి కేవలం 10 మందికే పరిమితం కావడం, ఇక్కడి యువతకు పరిణతికి నిదర్శనమి జమ్మూ కాశ్మీర్ డిజిపి దిల్‌బాగ్ సింగ్ తెలిపారు. అయితే ఈ యేడాది 10 మంది యువకులు చేరినా వారిలో ఆరుగురు కాల్పుల్లో మృతి చెందారని ఆయన అన్నారు.

# రోడ్డు ప్రమాదం..చిన్నారి సహా అయిదుగురు మృత్యువాత

**లక్నో, అక్టోబరు 21:** ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో శనివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే వద్ద మారుతి వ్యాన్ అదుపు తప్పి గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి సహా అయిదుగురు దుర్మరణం చెందారు. మరో ముగ్గురు మైనర్లు తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుల



వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రోడ్డు ప్రమాదం శనివారం తెల్లవారుజామున 1 గంటల సమయంలో జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాదం సమయంలో వ్యానులో 8 మంది ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య శనివారం ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. కోయలిబెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోమ్ అటవీ ప్రాంతంలో ఉదయం 8 గంటలకు ఛత్తీస్‌గఢ్ పోలీసు విభాగానికి చెందిన డిస్ట్రిక్స్ రిజర్వ్ గార్డ్స్, నక్సల్ ఏరివేత ఆపరేషన్ చేపట్టినట్లు బస్తర్ రేంజ్ ఐడి సుంద్రరాజ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో పోలీసుల కదలికలను గుర్తించిన మావోయిస్టులు ఎదురు కాల్పులకు పాల్పడినట్లు తెలిపారు. పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించినట్లు చెప్పారు.

# రాజస్థాన్ బిజెపి రెండో జాబితా

## మళ్లీ ఝల్రాపటన్ నుంచే వసుంధరాజే పోటీ


**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఈసారి రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా పాగా వేయాలని పట్టుదలతో ఉన్న భారతీయ జనతా పార్టీ తమ పార్టీ అభ్యర్థుల రెండో జాబితాను శనివారం విడుదల చేసింది. 83 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. మాజీ ముఖ్యమంత్రి వసుంధరారాజే మళ్లీ ఝల్రాపటన్ నుంచి పోటీ చేయనున్నారు. అంబర్ నియోజకవర్గం నుంచి సతీష్‌పునియా, తారానగర్ నుంచి



రాజేంద్ర రాథోడ్, నాగపూర్ నుంచి జ్యోతి మీరాద బరిలో ఉన్నారు. అభ్యర్థుల పేర్లు ఖరారు చేసేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి నేతలు బిఎల్ సంతోష్, వసుంధరారాజే, ప్రహ్లాద్‌జోషి, గజేంద్రసింగ్ షెకావత్, కైలాష్ చౌదరి, సతీష్ పునియా, సిపి జోషి, అరుమ్‌సింగ్, కల్దీప్ బిష్ణోయ్ రాజేంద్ర రాథోడ్, కో-ఎలక్షన్ ఇన్‌చార్జి నితిన్‌పటేల్, కో-ఇన్‌చార్జి విజయ్ రహత్కర్‌లు శుక్రవారం సమావేశమై జాబితా సిద్ధం చేశారు. కాగా, సింధియా రాజకుటుంబానికి చెందిన వసుంధరా రాజే రెండుసార్లు రాజస్థాన్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. తొలిసారి 2003 నుం 2008 వరకూ, రెండోసారి 2013 నుంచి 2018 వరకూ పదవిలో ఉన్నారు. సంప్రదాయసిద్ధంగా ఝలార్‌పాటన్ నుంచి ఆమె పోటీ చేస్తున్నారు. బిజెపిలో చిరకాలంగా వసుంధరా రాజే ప్రభావం ఉన్నప్పటికీ ఇటీవల కాలంలో ఆమె కొద్దిగా వెనుకబడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అశోక్ గెహ్లాట్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. మళ్లీ అధికారం కాంగ్రెస్‌దేనని ఆయన బలంగా చెబుతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి సైతం ఈసారి తిరిగి అధికారంలోకి రావాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఇందుకు అనుగుణంగానే 41 మందితో అభ్యర్థుల తొలి జాబితాను ఈ నెలలోనే విడుదల చేసింది.

# దౌత్యవేత్తల తగ్గింపు వివాదంలో కెనడాకు అమెరికా, బ్రిటన్ వత్తాసు

**వాషింగ్టన్, అక్టోబరు 21:** దౌత్యవేత్త తగ్గింపుపై భారత్, కెనడా మధ్య విభేదాలు కొనసాగుతున్న వేళ.. ఈ పరిణాలపై అమెరికా, బ్రిటన్ స్పందించారు. భారత్ నిర్ణయం ఆమోద యోగ్యంగా లేదంటూ కెనడాకు మద్దతుగా ఈ దేశాలు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. భారత్ హెచ్చరికల వల్లే తమ దౌత్య సిబ్బందిని వెనక్కి తీసుకొచ్చినట్లు కెనడా చేసిన ప్రకటనతో ఇరు దేశాల మధ్య విభేదాలు మళ్లీ భగ్గుమన్నాయి. ఈ పరిణామాలపై తాజాగా అమెరికా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. వియన్నా ఒప్పంద సూత్రాల ప్రకారం దౌత్య సంబంధాలపై న్యూఢిల్లీ తన బాధ్యతలను నిర్వర్తించాలని తాము ఆశిస్తున్నట్లు అగ్రరాజ్యం పేర్కొనడం గమనార్హం. అటు ఈ వ్యవహారంపై యుకె కూడా స్పందిస్తూ.. కెనడాకు మద్దతుగా వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరిం చుకుంది.' భారత్‌లో కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాలని ఢిల్లీ డిమాండ్ చేయడం.. దానికి ప్రతిస్పందనగా కెనడా తమ దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించడం వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. విభేదాల పరిష్కారానికి దౌత్యవేత్తలు విధుల్లో ఉండటం అవసరం. కెనడా తమ దౌత్యవేత్తలను తగ్గించుకోవాలని భారత్ వారిపై ఒత్తిడి చేయొద్దని మే ఇప్పటికే ఢిల్లీని కోరాం. అంతేగాక, కెనడా దర్యాప్తునకు (నిజ్జర్ హత్య అంశంలో) భారత్ సహకరించాలని అభ్యర్థించాం. 1961 నాటి వియన్నా ఒప్పంద సూత్రాల కింద దౌత్యసంబంధాలపై తన బాధ్యతలను భారత్ సమర్థించాలి. కెనడా దౌత్య మిషన్‌లో గుర్తింపు పొందిన సభ్యులకు లభించే అధికారాలు, దౌత్యపరమైన రక్షణ వారికి కల్పించాలి' అని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. అటు బ్రిటన్ విదేశాంగ శాఖ కూడా ఈ వ్యవహారంపై స్పందించింది. ' భారత్ నుంచి కెనడా తమ దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించుకునేలా ఢిల్లీ తీసుకున్న నిర్ణయాన్ని మేం అంగీకరించలేం. దౌత్యవేత్తలకు భద్రత కల్పించే దౌత్య రక్షణను ఏకపక్షంగా ఎత్తివేయడం.. వియన్నా ఒప్పందం సూత్రాలకు అనుగుణంగా లేదు' అని యుకె విదేశాంగ శాఖ కార్యాలయం అధికార ప్రతినిధి వెల్లడించారు. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనుక భారత్ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై తొలుత అమెరికా తటస్థంగా వ్యవహరించగా..ఆ తర్వాత కెనడాకు మద్దతుగా పలుమార్లు వ్యాఖ్యలు చేసింది. కెనడా దర్యాప్తునకు బారత్ సహకరించాలని పేర్కొంది. తాజాగా దౌత్యవేత్తల తగ్గింపు వివాదంపైనా అమెరికా.. కెనడాకు మద్దతుగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. భారత్‌లోని తమ



దౌత్య సిబ్బందిలో 41 మందిని, వారి కుటుంబ సభ్యుల (42)తో సహా వెనక్కి రప్పించుకున్నట్లు కెనడా శుక్రవారం ప్రకటించిన విషయం విదితమే. అయితే, దౌత్యవేత్తలకు దౌత్యపరమైన రక్షణను ఉపసంహరిస్తామంటూ భారత్ చేసిన హెచ్చరిక అంతర్జాతీయ చట్టాకు విరుద్ధమని కెనడా తమ అక్కసు వెళ్లగక్కింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. తాము నిబంధనలకు అనుగుణంగానే దౌత్యసిబ్బంది సంఖ్యలో సమా నత్వాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నామని బారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

# రాజస్థాన్‌లో ఎట్టకేలకు తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్ సదర్‌పుర నుంచే సిఎం గెహ్లాట్ పోటీ


**జైపూర్, అక్టోబర్ 21:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలై రెండు వారాలు కావస్తున్నా ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తి చేయని ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు ఇవాళ అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించింది. తొలి జాబితాలో మొత్తం 33 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఈసారి కూడా సదర్‌పుర అసెంబ్లీ స్థానం నుంచే బరిలో దిగనున్నారు. అదేవిధంగా రాజస్థాన్ మాజీ ఉప



ముఖ్యమంత్రి సచిన్ ఫైలట్ టోంకు నియోజకవర్గం నుంచి, అసెంబ్లీ స్పీకర్ సిపి జోషి నత్ ద్వారా అసెంబ్లీ స్థానం నుంచి, యువ నాయకురాలు దివ్య మాడెర్నా ఓసియన్ స్థానం నుంచి పిసిసి అధ్యక్షుడు గోవింద్ సింగ్ దొతసారి లఛ్‌మన్‌గఢ్‌అసెంబ్లీ స్థానం నుంచి, డిస్కస్ త్రో క్రీడాకారిణి, అంతర్జాతీయ టోర్నీలో గోల్డ్ మెడలిస్ట్ కృష్ణ పూనియా సాదుల్‌పూర్ నుంచి బరిలో దిగబోతున్నారు.

# బ్యాగులో బాంబు ఉందంటూ ప్రయాణికుడి బెదిరింపు, అత్యవసరంగా దిగిన విమానం


**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** 185 మంది ప్రయాణికులతో వెళ్తోన్న ఆకాశ ఎయిర్ విమానం శనివారం అత్యవసరంగా ల్యాండ్ అయింది. బాంబు బెదిరింపు రావడంతో పుణె నుంచి ఢిల్లీకి వెళ్లాల్సిన విమానం ముంబై విమానాశ్రయంలో దిగాల్సి వచ్చింది.' నా బ్యాగులో బాంబు ఉంది' అంటూ ఒక ప్రయాణికుడు బెదిరించడంతో ఢిల్లీకి బయల్దేరిన ఆకాశ ఎయిర్ విమానం ఉదయం ముంబైలో దిగింది. బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్‌కు సిబ్బంది సమాచారం అందించారు. ఈ బెదిరింపులకు దిగిన వ్యక్తిని భద్రతా సిబ్బంది అదుపులో తీసుకొని, బ్యాగును తనిఖీ చేయగా, అనుమానాస్పదంగా ఏమీ లభ్యం కాలేదు.



# వైభవంగా చండీ హెూమం



ఆగిరిపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త. :స్థానిక శ్రీ కనకదుర్గ ఆలయంలో శనివారం ఉదయం మహాలక్ష్మి అవతారం లో అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆనంతరం చండీ హెూమం నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వడ్లమాను కనక దుర్గ ఆలయం లో లలితా దేవి అవతారం లో అమ్మ వారికి ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆదివారం దుర్గాష్టమి సందర్భముగా గ్రామోత్సవం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తెలిపారు.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## అమరవీరుడు నరేంద్ర 30 లక్షల చెక్కు అందజేత



ఆగిరిపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త. : ఆగిరిపల్లి వినాయక నిమజ్జనంలో గాయపడి చనిపోయిన ఆగిరిపల్లి కానిస్టేబుల్ నరేంద్ర భార్య లక్ష్మీ ప్రియకు అమరవీరుల దినోత్సవం సందర్భంగా శనివారం సీఎం జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా 30 లక్షలు చెక్కు అందజేయడం జరిగింది. ఏలూరు ఎస్పీ వారి కుటుంబానికి న్యాయం చేస్తానని అభయమిచ్చి ఈరోజు చెక్కు అందించడం జరిగింది. అమరవీరుల దినోత్సవ సందర్భంగా డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.



# పండుగ పూట విషాదం


- ఈత సరదా శవాలుగా మార్చింది
- అమ్మానాన్నలకు కడుపుకోత మిగిల్చింది
- ఆ ఇళ్లల్లో దసరా విషాదంగా మారింది



అత్తిలి ప్రభాతవార్త ...సజ్జాపురం : ఎన్నో ఆశలు ఎన్నెన్నో ఊసులు ఎవరు ఏ స్థాయికి వెళతా రో..... అమ్మా నాన్నలకు కీర్తి శిఖరమైన నిలుస్తా రో.... ఎవరికి తెలుసు. చదువులో దిట్టగా క్రమశిక్షణకు మిన్నగా పేరు పడ్డ ఆ యువకుల సరదా దసరాలో విషాదంగా మారిపోయింది. తాళ్లరేవు మండలం గోపిలంక గోదారి గట్టు కన్నీరు మున్నీరయ్యింది. అక్కడి విషాదం సొంత ఊళ్లో అమ్మ కడుపులో తన్నినట్లుగా ఒక్కసారిగా కొలుక్కుమంది తెలియకుండానే ఆ తల్లి కంట కన్నీరు కారింది. నీరే శవాల నీడగా మారింది. సరదాగా ఇంటికి వచ్చిన పిల్లలు స్నేహితులతో కలిసి విహారయాత్రగా వెళితే అది ఆ ఊరికే శవయాత్రగా మారిపోయింది. ఎక్కడ చూసినా విషాద ముఖాలే అయ్యో ఆ ఇంటికి ఎంత కష్టం వచ్చింది. ఆ తల్లి దయ చూడలేదే దసరా రోజుల్లో ఇంతటి కడుపుకోత అంటూ కన్నీరు పెట్టని వారే లేరు . మృత్యువు ఎంత నిర్దయగా ఉంటుందా. పండుగ రోజుల్లో అమ్మవారి గంట మోగే ఇళ్లల్లో యోని లోహపు గంటలు కనీల్మన్నాయా..... కలలన్నీ ఇలా నీళ్లు చెరిపేసాయా.... ఆ తలరాతను మార్చేశాయ. విహారయాత్రకు వెళ్లి నలుగురు యువకులు గోదావరిలో మునిగి గల్లంతయ్యారు. తాళ్ల రేవు మండలం గోపిలంక వద్ద శనివారం జరిగిన ఈ ఘటనలో తణుకు సజ్జాపురం ప్రాంతానికి చెందిన నలుగురు యువకులు గల్లంతు అయ్యారు. తణుకు నుంచి ఏడుగురు యువకులు విహారయాత్ర పేరుతో శనివారం ఉదయం యానం వెళ్లి అక్కడ నుంచి గోదావరిలో స్నానానికి దిగి ప్రమాదానికి గురయ్యారు. గల్లంతైన యువకులు .హానుమకొండ కార్తీక్(21),మద్దిని ఫణీంద్ర గణేష్(21), పెండ్యాల బాలాజీ(21),తిరుమల రావు రవితేజ(21) ఉన్నారు. సద్దాపురంలో ఈ సంఘటన ప్రతి ఒక్కరిని కుదిపి వేసింది.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### -అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు :శాంతి భద్రతల పరిరక్షణ కోసం,సమాజ శ్రేయస్సుకు విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరులను స్మరించుకోవడం మన బాధ్యత అని, వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం ఏలూరు జిల్లా పోలీసు పేరడ్ ప్రాంగణంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి అమరవీరులకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన రక్షక భటుల వీరత్వాన్ని మన దేశం ఎల్లప్పుడూ స్మరిస్తుందన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించు కుంటామన్నారు. ప్రతి ఏడాది ఈ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని దేశం మొత్తం జరుగుతుందన్నారు. 1959లో అక్టోబర్ 21న చైనా సైనికులను ఎదిరించి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన పోలీసు వారి ధైర్యాని, త్యాగాన్ని అమరవీరుల స్మారక దినంగా మన దేశం గత 62 ఏళ్లుగా గుర్తు చేసుకుంటు వారీ సేవలను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో శాంతి భద్రతలను కాపాడుతూ మన దేశాభివృద్ధి కోసం ప్రాణ త్యాగం చేసిన వారందరికీ మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, ఏలూరు డిఎస్పి ఈ.శ్రీనివాస్, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్. ఎస్. శేఖర్, ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సరుగుడు తిప్పలో 35 లక్షలతో రోడ్డు నిర్మాణం ప్రారంభించిన ప్రసాదరాజు



నర్సాపురం రూరల్ ప్రభాతవార్త : మండలంలోని వేముల దీవి పడమర పంచాయితీ కాపుల కొడప తుఫాన్ షెల్టర్ వద్ద శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సందర్శించారు. వైద్య పరీక్షలకు వచ్చిన వారిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని సర్వే చేసి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని మెడికల్ క్యాంపుకు తీసుకొచ్చే బాధ్యత ఏఎన్ఎం, ఆశ వర్కర్, వాలంటరీల పై ఉంది అన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రతి ఒక్కరూ మీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలకు తరలివచ్చి నిపుణులైన డాక్టర్లచే వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితముగా మందులు పొందాలని ఆయన సూచించారు. వైద్యానికి పేదరికం అడ్డు కాకూడదని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ%శీ% ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. స్పెషలిస్టులైన డాక్టర్లు మీ ఇంటి వద్దకే వచ్చి వైద్యము చేస్తున్నారు అన్నారు అన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందని ఆయన చెప్పారు. సాయంత్రం వరకు డాక్టర్ల బృందం ఇక్కడే ఉండి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఇంకా క్యాంపుకు రాని వారిని తీసుకువచ్చి వైద్య పరీక్షలు చేయించే బాధ్యత సిబ్బందిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలు ఉండి వైద్య పరీక్షలు చేయించుకోలేదు అనే మాట ఒక్కరి నుండి కూడా రాకూడదని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ముందుగా వేముల దీవి పడమర గ్రామంలో సరుగుడు తిప్ప రూ :35 లక్షలు జడ్పీ నిధులతో నిర్మించిన పు%శీ%త రోడ్డును ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, ఎంపీటీసీ మైల వీర్రాజు,సర్పంచ్ ఒడిగి ఏసుబాబు, ప్రజా ప్రతినిధులు మైల బత్తుల శ్రీను, , చిన్న మిల్లి చందు,, , సంకరపు వెంకట్రావు, కదలి రాంబాబు, వైద్యులు సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు, వాలంటరీలు, తదితరులు పాల్గొన్నారు.




# ముందుగా వచ్చిన చిన్నరసం

ఆగిరిపల్లి అక్టోబర్ 21 ప్రభాత వార్త :మండలంలో దసరా పండుగ నాటికి మామిడికాయలుముందుగా రావడంతో మామిడి ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉగాది నాటికి మాత్రమే వచ్చే మామిడికాయలు గత కొద్ది సంవత్సరాలుగా నవంబర్ డిసెంబర్ నెలలోనే మామిడికాయలు రావడం మొదలుపెట్టాయి. మామిడి చెట్టుకు కొద్దిగా పూత కనపడగానే రైతులు మందులు పిచికారి చేయటంతో కాయలు ముందుగా రావడం మంచి ధర పలకడం జరుగుతోంది. కాయని వంద రూపాయలు వరకు అమ్మడం జరుగుతుంది. మామిడిలో రసం కాయలకు ప్రత్యేకత ఉంది. ఈ కాయలతో పచ్చడి పెట్టుకుంటే బాగుంతుంది అని పచ్చడి పెడుతూ ఉంటారు. మామిడి పప్పు కూడా రసం కాయ లతో వండు కుంటే మంచి రుచిగా ఉంటుందని ఈ కాయలకు మంచి డిమాండ్ ఉంటుంది. దానితో రైతులు తమ తోటల్లో కొద్ది పాటి పూతకనపడగానే మందులు పిచికారి చేసి కాయలు కాయించడం జరుగుతుంది.



రైతులు మాదల శివరాం ప్రసాద్, పి. గంగాధర్ స్వామి తదితరులు మామిడికాయలు ముందుగా రావటాన్నిస్వాగతిస్తున్నారు.

## విధినిర్వహణలో అసువులు భాసిన పోలీస్ చిరస్మరనీయులు :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం అక్టోబర్ 21. ప్రభాతవార్త :విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులు చిరస్మరణీయులని కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా శనివారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్ పోలీస్ అమరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలను వుంచి, వారిని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడుతూ అమరవీరులైన వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని, మాతృభూమి శ్రేయస్సు కోసం పనిచేసిన నిస్వార్థ శ్రామికులు పోలీసులు అన్నారు. మన దేశ రక్షణ కొరకై సరిహద్దులలో అహర్నిశలు విధి నిర్వహణలో ఉన్న జవానుల కారణంగా మనం భరోసాగా జీవనం సాగిస్తున్నామని, అదే విధంగా మన సమాజ రక్షణ కొరకు శాంతి భద్రత పరిరక్షణలో పోలీస్ ఉండటం వల్ల ధైర్యంగా ఉంటున్నామన్నారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం, ఫ్యాక్షనిజం వంటి విచ్ఛిన్నకర శక్తులతో, నేరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో పోరాడుతూ సమ సమాజ నిర్మాణానికి పోలీసులు కంకణబద్ధులై విధులను నిర్వహిస్తున్నారన్నారు. అమరులైన పోలీసుల యొక్క త్యాగనిరతి స్ఫూర్తిదాయకం అని, పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ వారి నుండి స్ఫూర్తి ని పొందాలన్నారు. పోలీసుల విధినిర్వహణ వలన సమాజ మనుగడ సులభతరం అవుతుంది అన్నారు. సమాజ రక్షణ, భద్రత కోసం పోలీసు సిబ్బంది అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు.రవి ప్రకాష్ మాట్లాడుతూ మేము విధి నిర్వహణ పరమావదిగా భావిస్తాం అని అన్నారు. 1958 అక్టోబర్ 21న భారత చైనా సరిహద్దుల్లో దేశంకోసం తమ ప్రాణాలర్పించిన ఆశువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పిస్తూ పోలీసుల అమరవీరుల దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఈ రోజు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల కోసం నిరంతర పోరాటం చేస్తున్న పోలీసు సేవలు అభినందనీయమన్నారు. దేశ చరిత్రలో పోలీసు సంస్మరణ దినం విశిష్ట దినంగా భావిస్తున్నామన్నారు. ఆపద సమయంలో వెనకడుగు వేయకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నవారు ఒక్క సైనికులు, పోలీసులే అన్నారు. జిల్లా పోలీసులు ప్రకృతి వైపరీత్యాలు, ఉత్సవాలు, కోవిడ్ కట్టడి, శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత వంటి సేవలు మరువలేనివని చెప్పారు. ఇలాంటి సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని గుర్తు చేశారు. మన జిల్లాలో విధినిర్వహణలో అమరులైన ముగ్గురు పోలీసులు నరసాపురం టౌన్ వై.వి.ఎన్ ప్రసాద్, మొగల్తూరు ఆర్.శ్రీనివాసులు, పెనుమంట్ర పి.వి ప్రసాద్ ముగ్గురు పోలీసు ఉద్యోగులు ప్రత్యర్థి దాడులులో అమరులై ప్రాణాలు అర్పించారని తెలిపారు. వారి సేవలు గుర్తుచేసుకోవడం మన భాధ్యత అదేవిధంగా ఈ ఏడాది జిల్లాకు చెందిన ఇద్దరు విధి నిర్వహణలో వీరమరణం పొందారని అటువంటి వారికి నివాళులర్పించడం మన భాధ్యత అన్నారు, కుటుంభాలకు దూరంగా ఉంటూ నిరంతరం సేవలు ఆందిస్తు ప్రజలకు అండగా నిలుస్తారని అన్నారు. సహచర పోలీసులు, అధికారులు చేసిన త్యాగాలను స్మరించుకునేందుకు భావోద్వేగ దినంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. జిల్లా పోలీసు శాఖ బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతున్నామని ఎస్పీ తెలిపారు. తొలుత జిల్లా పోలీసు శాఖ రూపొందించిన అమర వీరుల గ్రంథంలో దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన అమర వీరుల పేర్లను (రోల్ ఆఫ్ హానర్) జిల్లా కలెక్టర్ ఎస్.పి కి అందజేశారు. అదనపు ఎస్పీ ఏ.వి సుబ్బరాజు దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసినరోల్ ఆఫ్హానర్లోని పేర్లను చదివి వినిపించారు. విధినిర్వహణలో అమరులైన వై.వి.ఎన్ ప్రసాద్, ఆర్ శ్రీనివాసులు, పి.వీ ప్రసాద్ ల త్యాగాలు ప్రతిఫలం గుర్తుగా వారి కుటుంబాలకు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి లు ఏవి సుబ్బరాజు, ఏటివి రవి కుమార్, ఆర్డీవో దాసిరాజు, డిఎస్పీ బి శ్రీనాథ్, తహశీల్దారు వై రవి కుమార్, పోలీసు అధికారులు, పోలీసులు, విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబ సభ్యులు, ప్రజలు, పట్టణ వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## దత్తత తీసుకున్న చిన్నారి ఆలనా పాలనాతో పాటు మంచి విద్యావంతురాలిగా తీర్చిదిద్దాలి





ప్రభాతవార్త-ఏలూరు : దత్తత తీసుకున్న చిన్నారి ఆలనా పాలనలో సొంతబిడ్డ కన్నా మిన్నగా చూసుకోవాలని దత్తత అర్జీదారులకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సూచించారు. ఏలూరు శిశు గృహంలో ఉన్న 4 నెలల చిన్నారి బేబీ చంద్రికను స్థానిక కలెక్టరేట్ లో మహారాష్ట్రకు చెందిన దత్తత అర్జీదారులు శ్రీనివాస్ దేశముఖ్ మరియు అశ్వని దేశముఖ్ దంపతులకు శనివారం జిల్లా మేజిస్ట్రేట్ మరియ జిల్లా కలెక్టర్, జిల్లా దత్తత అధికారి సమక్షంలో దత్తత ఇవ్వడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ చిన్నారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని,చిన్నారికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు తెలియజేయాలన్నారు. దత్తతతీసుకున్న తల్లి తండ్రులు చిన్నారి చంద్రికను బాగా చదివించి మంచి భవిష్యత్ కల్పించాలని హితవు పలికారు. చట్ట ప్రకారం అన్ని అర్హతతో దత్తత అర్జీ దారులు 2020 సం.లో ఆడ పిల్ల కోసం కొరకు దరఖాస్తు చేసుకోగా శనివారం బేబీ చంద్రికను దత్తత స్వీకరణ మార్గదర్శకాలకు అనుగుణ%శీ%గా వారికి అప్పగించారు. శ్రీనివాస్ దేశముఖ్ బ్యాంకు ఏజెంట్ గా పనిచేస్తుండగా,అశ్విని దేశముఖ్ గృహిణిగా వున్నారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారాతధికారి కె.పద్మావతి, డిసిపిఓ సిహెచ్. సూర్య చక్ర వేణి, బాలల రక్షణాధికారి ఆర్.రాజేష్, అవుట్ రీచ్ వర్కర్ భార్గవి పాల్గొన్నారు.

# ఆర్భాటం తప్ప.. ఆచరణ శూన్యం

ఆచంట, అక్టోబర్-21, ప్రభాతవార్త: ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని, ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించడం తప్ప ఆచరణలో శూన్యం అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ విమర్శించారు. శనివారం ఆచంట మండలంలో ఆచంట వేమవరం, శేషమ్మ చెరువు తదితర గ్రామాల్లో ఉన్న వరి పొలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా హరే రామ మాట్లాడుతూ ఎండిపోయిన వరిచేలు నెరలు తీయడం సాగునీరు అందక చేసిన ఎరువులు గుళికలు అలాగే ఉన్నాయని దీనివల్ల వరి దుబ్బుకు ఏమాత్రం ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఇరిగేషన్ అధికారి తో మాట్లాడి ఇక్కడ ఉన్న ఇబ్బందులను ఆయనతో మాట్లాడి సాగునీరు అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. దేవ కాలువ చెల్లాచెదురుతో పూడుకుపోయిన కారణంగా సాగునీరు శివారు గ్రామాలకు రావడంలేదని తెలిపారు. దేవ కాలువ వద్దకు రైతు సంఘం బృందం%-శి% వెళ్లి అక్కడ పర్యవేక్షించారు.



అనంతరం రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ అసిస్టెంట్ వారికి కొనుగోలు ధాన్యం సమస్యలు పరిష్కరించాలని, గోను సంచులు అందుబాటులో ఉంచాలని, ఈ-క్రాప్, ఈ- కేవైసీ తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. తేమ శాతం రైతు భరోసా కేంద్రం వద్ద చూపిన విధంగా రైస్ మిల్ వద్ద కూడా అదే తేమ శాతానికి అన్ లోడ్ చేసుకోవాలని కోరారు.

# సెలవుల్లో చదవడం అలవాటు చేసుకోవాలి

పెనుమంట్ర, అక్టోబర్-21, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖ గ్రంథాలయంలో దసరా సెలవులు ముగింపు సందర్భంగా శనివారం చదవడం మా కిష్టం భాగంగా ముఖ్య అతిథులుగా పి కుమార్ (లెక్చరర్), ఎల్.వి.సూర్యనారాయణమూర్తి (రేడియో ప్రసంగికులు,) జే రేవంత్ సాయి (సాఫ్ట్వేర్ ఇంజనీర్ పాల్గొన్నట్లు గ్రంథాలయ మాస్టర్ పి.టి.శివ కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పిల్లలు సెలవుల రోజులలో గ్రంథాలయానికి వచ్చి మంచి విజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. కొంత మంది పిల్లలు చేత పుస్తకాలు అరేబియన్ నైట్స్ కథలు, వండర్ ఫుల్ స్టోరీస్ అఫ్ వరల్డ్, మిగతా కథల పుస్తకాలు పిల్లలు చేత, చదివించారు. మరియు స్పోకెన్ ఇంగ్లీష్, మరియు చదరంగం పోటీలు నిర్వహించారు.



## వరిలో ప్రస్తుత పరిస్థితుల్లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు



పెనుమంట్ర, అక్టోబర్-21, ప్రభాతవార్త: ఉభయగోదావరి జిల్లాలలో వరి పంట ప్రస్తుతం చిరుపొట్ట దశ నుండి గింజ గట్టిపడే దశలో కోత దశలో ఉంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మరియు ఉక్కపోత వాతావరణం నేపథ్యంలో దిగువన ఉదహరించిన పురుగులు మరియు తెగుళ్ల పెరగడానికి అవకాశం ఉంది. కావున రైతాంగం శాస్త్రవేత్తల సూచనల మేరకు సలహాలు పాటించి అధిక ఫలసాయం పొందవలసినది మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానము సహాయ సంచాలకులు డా. భరత లక్ష్మి శనివారం తెలిపారు.

**నుడిదోమ:-**

**వరి దుబ్బుకి 20-25 దోమలు ఉన్నట్లయితే సస్యరక్షణ చేపట్టాలి.**

**పాటించవలసిన యాజమాన్యం: -**

**పొలాన్ని అడపాదడపా ఆరబెట్టాలి.**

డైనోటెఫ్యూరాన్ 0.4 గ్రాములు లేదా పైమెట్రోజిన్ 0.6 గ్రాములు లేదా ట్రైఫ్లు మీజోపైరిమ్ 0.48 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి చొప్పున ఎకరానా ఒక పురుగు మందును (200 లీటర్ల మందు ద్రావణం) పంట పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయవలెను. రెండవ సారి పిచికారి అవసరమైనప్పుడు మొదట వాడిన మందులను కాకుండా వేరే పురుగుమందును వాడవలెను. మొక్క మొదలు తడిచేటట్లుగా పిచికారి చేయవలెను.

**చేయకూడని పనులు/ చర్యలు: -**

దోమ ఉధృతిని పెంచే పురుగు మందులైన సింథటిక్ పైరిథ్రాయిడ్స్ (డెల్టామెత్రిన్, సైపర్ మెత్రిన్, ఫెన్వలరేట్ మొదలగునవి), (ప్రొఫెనోఫాస్, ట్రైజోఫాస్, క్లోరిపైరిఫాస్ 50 ఈ.సి మొదలగు) పురుగు మందులను పిచికారి చేయరాదు.

**కాండం తొలుచు పురుగు యాజమాన్యం: -**

వరి పంట చిరుపొట్ట దశలో ఉన్న సందర్భంలో కాండం తొలుచు పురుగు యాజమాన్యానికి ఎకరానికి క్లోరంట్రనిలిప్రోల్ గుళికలు 8 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 8 కిలోలు తగినంత ఇసుకలో కలిపి పలుచటి నీటి పొరపై చల్లుకోవాలి లేదా పై పాటుగా ఒక లీటర్ నీటికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు లేదా క్లోరంట్రనిలిప్రోల్ 0.3 మిల్లీలీటర్లు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు చొప్పున 200 లీటర్ల మందు ద్రావణం పిచికారి చేసుకోవాలి.

**ఆకుముడత యాజమాన్యం:-**

నీడ ప్రదేశాలలో మరియు అధిక నత్రజని ఎరువులు వాడిన పొలాలలో ఆకు ము డత ఎక్కువగా ఆశిస్తుంది. దుబ్బుకి 1 లేదా 2 ఆకు ముడత లద్దె పురుగు/ ఆకుముడతలు ఆశించిన ఆకులు ఉన్నచో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

# సర్పంచ్ ధర్మారెడ్డి మాతృమూర్తికి ఘన.నివాళి

పెనుమంట్ర, అక్టోబర్-21, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం నత్తారామేశ్వరం సర్పంచ్ వెలగల ధర్మారెడ్డి మాతృమూర్తి రామ తులసి ఇటీవలే స్వర్గస్తులైనారు. ఈ నేపథ్యంలో ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు శనివారం వారి గృహానికి విచ్చేసి రామ తులసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సర్పంచ్ ధర్మారెడ్డి కుటుంబానికి ధైర్యం చెప్పారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పేదలకు ఉచితంగా వైద్యం

పోడూరు(పాలకొల్లు ), అక్టోబర్ 21, ప్రభాత వార్త: పేదలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించ డమే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల లక్ష్యమని పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల గోపాలకృష్ణ (గోపి ) అన్నారు. శనివారం మండలంలోని వెలివెల గ్రామం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా గుడాల గోపి మాట్లాడుతూ ఇంటి ముంగిటే మహిళలు, వృద్ధులకు వైద్యం అందించడం ద్వారా వారు సంపూర్ణ ఆరో గ్యవంతులుగా ఉంటారన్నారు. ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ఏర్పాటు చేస్తున్న ఈ వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ప్రతి ఇంటికీ వైద్యం తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ, రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి కుమార దాటాత్రేయ వర్మ, పాలకొల్లు మండల కన్వీనర్ మైలబత్తుల మైఖేల్ రాజు, గ్రామ సర్పంచ్



చేలా సింహాచలం, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గూడూరి వెంకట నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ కందుల వెంకటేశ్వరరావు, సచివాలయం కన్వీనర్ విత్తనాలు నరసింహారావు, సచివాలయం కన్వీనర్ పొడుముడి జ్యోతి వెంకటేశ్వరరావు, కన్వీనర్ మన్యం బాబు రావు, మాజీ సర్పంచ్ గుమ్మాపు సూర్య వరప్రసాద్, గ్రామ సెక్రటరీ సరేలే రామారావు, పంచాయతీ సిబ్బంది, మరియు వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఉంగుటూరులో జనంలోకి జనసేన కార్యక్రమం

నిడమర్రు, అక్టోబరు 21, ప్రభాతవార్త : ఉంగుటూరు గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించనున్నట్టు జనసేన ఉంగుటూరు నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉంగుటూరు వంతెన సమీపంలోని రామాలయం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## జగన్ మళ్లీ సీఎం కావాలని పాదయాత్రకు శ్రీకారం చుట్టిన ఎంపీ కోటగిరి

### - నేడు కే.కోట నుండి ద్వారకాతిరుమల వరకు 10 కి.మీ కొనసాగింపు



ప్రభాతవార్త–ఏలూరు : జగన్ మళ్లీ సీఎం కావాలని తన 50 వ పుట్టినరోజు న 10 కిలోమీటర్ల మహా పాదయాత్రకు ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ శ్రీకారం చుట్టారు. ఈ నెల 22న కామవరపుకోట వీరభద్ర స్వామి గుడిలో ఉదయం 8 గంటలకు పూజలు నిర్వహించి మహా పాదయాత్ర ను ఎంపీ ప్రారంభిస్తారు. ఎంపీడీవో కార్యాలయం తాడిచర్ల మీదుగా దొరసానిపాడు చిన్న తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి పాదయాత్రగా చేరుకుంటారు. తాడిచర్ల వద్ద మధ్యాహ్నం 1 గంటకు భోజన విరామం ఉంటుందని ఎంపీ వివరించారు. పాదయాత్రకు తన పుట్టినరోజు పురస్కరించుకొని వచ్చేవారు పూలదండలు, బొకేలు శాలువాలు తీసుకురావద్దని సూచించారు. పుస్తకాలు తీసుకువస్తే అవి విద్యాభివృద్ధికి ఉపయోగపడతాయని ఎంపీ కోటగిరి శ్రీధర్ సూచించారు. అన్ని విభాగాల వైఎస్ఆర్సీపీ శ్రేణులు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రేలంగిలో 22 న నూతన లయన్స్ క్లబ్ ఏర్పాటు సమావేశం

అత్తిలి – అక్టోబర్ 21( ప్రభాత వార్త ): అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రేలంగిలో నూతన లయన్స్ క్లబ్ ను ఏర్పాటు కోసం సమావేశం ఏర్పాటుచేసినట్లు జోనల్ ఛైర్పర్సన్ యాతం రాంబాబు తెలిపారు. లయన్స్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు ఉప గవర్నర్ పాపారావు నాయుడు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## ఇ వి ఎం ల తనిఖీలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా రావాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం అక్టోబరు 21 ప్రభాతవార్త : ఇవిఎంలు, వివి ప్యాట్ల తొలిదశ తనిఖీలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కోరారు. శనివారం స్థానిక ఈవీఎం గోడౌన్ ల ప్రాంగణం నందు జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల గోడౌన్ నందు ఈ నెల 16 నుంచి తనిఖీ ప్రక్రియ జరుగుతోందని, దీనికి కొన్ని పార్టీల ప్రతినిధులు మాత్రమే హాజరు అవుతున్నారని అన్నారు. మిగిలిన పార్టీలు కూడా హాజరు కావాలని కోరారు. తనిఖీలకు హాజరుకాని పార్టీల సమాచారాన్ని ఎన్నికల కమిషన్ దృష్టిలో ఉంచడం జరుగుతుందన్నారు. జిల్లాకు 4,650 బ్యాలెట్ యూనిట్స్, 3,640 కంట్రోల్ యూనిట్స్, 4,550 వివి ప్యాట్లు అందాయని తెలిపారు. మొదటి దశ తనిఖీల ప్రక్రియలో భాగంగా ఈ నెల 20వ తేదీ వరకు 850 బ్యాలట్ యూనిట్లను, 843 కంట్రోల్ యూనిట్లను, 841 వివి ప్యాట్లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా 5 శాతం ఇవిఎంలతో మాక్ పోల్ను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1,461 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అసెంబ్లీ ఎన్నికల కోసం 20 శాతం, పార్లమెంటు ఎన్నికల కోసం మరో 20 శాతం ఇవిఎంలను రిజర్వులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఫస్ట్ లెవెల్ తనిఖీల్లో భాగంగా ఏమైనా సందేహాలు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె. కృష్ణవేణి, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ లక్కు నరసింహారావు, డిప్యూటీ తాహాసిల్దార్ ఎం. సన్యాసిరావు, వివిధ పార్టీల ప్రతినిధులు బిజెపి కోమటి రవికుమార్, సిపిఎం ఎం ఆంజనేయులు, బీఎస్పీ కాటూరి కర్ణాకర్, వైఎస్ఆర్సిపి కామన నాగేశ్వరరావు, టిడిపి మరపట్ల శ్యాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# లలితాదేవిగా దర్శనమిచ్చిన ముత్యాలమ్మ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీముత్యాలమ్మ వారు శనివారం లలితాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ ప్రధానార్చకులు మిర్తిపాటి విశ్వనాథ శ్రీనివాస శర్మ, తంగిరాల బాలాజీ శర్మ, బొడ్డు సత్యనారాయణ గుప్తా ప్రత్యక్ష పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు. అమ్మవారికి రజిత బిల్వార్చన, బిల్వ దళాలతో అర్చనలు జరిపారు. భక్తులు విరివిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా, ఆదివారం దుర్గాష్టమిని పురస్కరించుకుని ముత్యాలమ్మ వారిని దుర్గాదేవిగా అలంకరించనున్నట్టు ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ తెలిపారు.

## దేవులపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని దేవులపల్లిలో శనివారం సాయంత్రం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ దోరేపల్లి సత్యనారాయణ, మండల సచివాలయాల కమిటి కన్వీనర్ గురజాల పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామవరపుకోటకు వైసీపీ నాయకులు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్బాబు జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 7.30 గంటలకు జంగారెడ్డిగూడెం నుంచి కామవరపుకోట కు పాదయాత్రగా బయల్దేరనున్నట్టు వైసీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. కామవరపుకోట ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకుని ఎం.పీ శ్రీధర్బాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపనున్నామన్నారు.

# ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సహకరిస్తా...!

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్బాబు అన్నారు.స్థానిక ప్రభుత్వాసుపత్రిని శనివారం ఎం.పీ శ్రీధర్ సందర్శించారు. అనంతరం ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబి కమలను, హెచ్డీఎస్ కమిటి మెంబర్ రాపోలు భావన రుషిలను ఆసుపత్రిలోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబతి కమల మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రధానంగా పోలీసు శాఖ అవుట్ పోస్టును ఏర్పాటు చేయకపోవడం వల్ల తరచూ వచ్చే ఎంఎల్సీ కేసుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దీంతో వెంటనే ఎం.పీ శ్రీధర్ ఫోన్ ద్వారా జంగారెడ్డిగూడెం డీఎస్పీ ధనుంజయుడును ఇక్కడ వెంటనే పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్సై మల్లిఖార్జునరెడ్డిని ఇక్కడ ఏ విధంగా ఎంఎల్సీ కేసులు నమోదు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో



ప్రభుత్వాసుపత్రికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ద్వారా అవార్డులు రావడం పట్ల ఎం.పీ శ్రీధర్ అభినందించారు. సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్చైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, వైసీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. తొలుత ఎం.పి శ్రీదర్బాబు పుట్టిన రోజుకు ఒక రోజు ముందుగానే బర్త్ డే కేక్ కట్ చేయించి, జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# జగనన్న సురక్ష పేదల వరం

అత్తిలి –అక్టోబర్ 21( ప్రభాత వార్త ): జగనన్న సురక్ష కార్యక్రమం పేదల వరమని అత్తిలి జెడ్పిటిసి సభ్యురాలు అడ్డాల జానకి అన్నారు వరిగేడు గ్రామం లో అత్తిలి ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జెడ్పిటిసి ప్రారంభించారు . రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంకోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. వైద్యశిబిరంలో నిపుణులైన వైద్యులు సేవలు అందిస్తున్నందున పరీక్షలు చేయించుకుని నివారణ చర్యలు తీసుకోవాలన్నారు .వరిగేడు సర్పంచ్ పంపన సత్యవతి , ఎంపిటిసి అనిసెట్టి త్రిమూర్తులు , ఎంపిడిఓ ఎండి అమీలు జామా , అత్తిలి పిహెచ్సి వైద్యులు పి .కిరణ్ , కె .నాగరాజు,కె ఎస్ .కె .రామిరెడ్డి , శ్రీహర్షకె .సాయి బాలాజీ,గౌతమి , ,వి. అమ్మాజీ, హెచ్ ఎస్. వెంకటరాజు , సిహెచ్ ఓ పి .మురళి ,హెచ్ .ఈ




.ప్రమీలారాణి, బి. స్వరూపరాణి ,టి. రత్నకుమారి ,టి. నాగేశ్వరరావు, కె .రఘురాం, ఎంపీ హెచ్ ఏ .జేఎస్ గనిరాజు ఆధ్వర్యంలో 7 రకాల పరీక్షలు చేసారు. 1547మందికి పరీక్షలు చేసారు. 1297 మందికి సాధారణ పరీక్షజరిపార8 మందికి రిఫరల్ కేసులు గా నిర్ధారించారు. 37 మందికి ఈసీజీ పరీక్షలు జరిపారు.

# భక్తులతో కిటకిటలాడిన పారిజాతగిరి ఆలయం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి అయ్యప్పస్వామి భక్తులు, భవానీ దీక్షాధారులు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఏజెన్సీ ప్రాంతం, సుదూర ప్రాంతాల నుంచి భక్తులు కాలినడకన వచ్చి స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ దాతలుగా మైసన్నగూడెం గ్రామస్తులు పాకి రామసత్యనారాయణ, మంతెన సత్యనారాయణ, దొడ్డ సత్యనారాయణలను ఆలయ



అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు పర్యవేక్షించారు.

## 108 కలశాలతో ముత్తైదువులచే గ్రామోత్సవం

భీమవరం అక్టోబర్ 21 ప్రభాతవార్త :దసరా దేవిశరన్నవరాత్ర మహోత్సవంలో భాగంగా భీమవరం మెంటేవారి తోటలో శ్రీబాలత్రిపుర సుందరిదేవి దేవస్థానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 108 కలశాలతో 108 మంది ముత్తైదువులచే గ్రామోత్సవం నిర్వహించారు. దేవస్థానం నుంచి పట్టణ వీధుల్లో జై మాత .. జైజై మాత అంటూ సంప్రదాయబద్ధంగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి రాజోలుకు చెందిన మంగలపల్లి దీక్షితులు ఆధ్వర్యంలో మద్దాల సాయిబాబా దంపతులచే అమ్మవారికి కాశీ గంగ జలాలతో అభిషేకాలు నిర్వహించారు ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి కుంకుమ పూజలు వేద మంత్రాలతో నిర్వహించారు. అధిక



సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

# మండల అధికారులకు సన్మానం


జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన మండలంలోని వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని తిరుమలాపురం ప్రజలు, వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు శనివారం ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో తహసీల్దార్ స్లీవ జోజి, ఎంపీడీవో విజయప్రసాద్ తదితరులు ఉన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, పలువురు సర్పంచ్లు, ఎమ్పీటీసీలు, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి



హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సేవలు మరువలేనివి.


అక్టోబర్ 21( ప్రభాతవార్త) ముదినేపల్లి. విధి నిర్వహణలో ప్రాణాల సైతం ఫలంగా పెట్టి కర్తవ్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీసుల సేవలు మరువలేనివని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ కొని అడిగారు. శనివారం పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ముదినేపల్లి ఎస్సై వెంకట్ కుమార్ ను భాజపా నాయకుల సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ పోలీసులు తమ వృత్తి లో భాగంగా శాంతి భద్రతను పరిరక్షించేందుకు కొన్ని కొన్ని సందర్భాల్లో శారీరకంగా ఇబ్బందులు తలెత్తుతాయని అదేవిధంగా వ్యక్తిగతంగా ఎన్ని సమస్యలు ఉన్న వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడంలో పోలీసులు ప్రథమ స్థానంలో ఉంటారని అటువంటి కర్తవ్యా నిర్వర్తించడంలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సోదర ,సోదరీమణులకు తన జోహార్లు తెలియజేశారు. ఈ




కార్యక్రమంలో ఆయనతోపాటు భాజపా నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందుచూపు...మానవత్వంతో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** దేశంలోనే కాదు... ప్రపంచంలోని ఏ దేశంలోనూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ఎవరూ ప్రవేశపెట్టలేదని, ఆ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్బాబు అన్నారు. జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏడవ సచివాలయంలోని ప్రజలకు శనివారం స్థానిక త్రివేణి విద్యాసంస్థల వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.పీ శ్రీధర్ మాట్లాడుతూ సీఎం జగన్ ముందు చూపు, మానవత్వంతో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి, ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో 175 అసెంబ్లీ సీట్లలో వైసీపీ ఘన విజయం సాధించి తిరిగి సీఎం జగనే పరిపాలిస్తారన్నారు. నాకు రేపటితో 50 సంవత్సరాలు పూర్తవుతాయని, తన జీవితంలో ఏదో సాధించానన్న తృప్తి ఈ రోజు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిజమైందన్నారు. సీఎం జగన్ను అందరూ గుండెల్లో పెట్టుకోవాలన్నారు. ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టారు. సభలో మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబి కమల, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, మున్సిపల్ వైస్చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు (అంజి), ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీల కన్వీనర్ బీవీఆర్.చౌదరి, హెచ్డీఎస్ కమిటి మెంబర్ రాపోలు భావన రుషి మాట్లాడారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సహకరించిన 11మంది వైద్య బృందానికి, ఐసీడీఎస్, మెప్మా సిబ్బందికి ఎంపీ శ్రీదర్బాబు, మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, కమిషనర్ భవానీప్రసాద్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మేడవరపు



విద్యాసాగర్, బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, గూడపాటి రాధాకృష్ణ, వాసా రామకృష్ణారావు, షేక్ జిలానీ, కౌన్సిలర్లు దొంతు మాధవ్, మేకా సుబ్రహ్మణ్యం, ఎల్వీఆర్, తహసీల్దార్ స్లీవ జోజి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎం.పీ శ్రీదర్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాలను, ఐసీడీఎస్, మెప్మా స్టాల్స్ను సందర్శించారు.


# నిడదవోలు మండల విజిలెన్స్ కమిటీ సభ్యులుగా ఇద్దరు పాత్రికేయులు నియామకం

## అభినందనలు తెలిపిన పాత్రికేయులు



నిడదవోలు అక్టోబర్ 21 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యులుగా పాత్రికేయులు గూడూరు వెంకటరమణ, ముప్పిడి రవితేజ నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక టౌన్ హాల్లో నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడదవోలు సర్వసభ్య సమావేశంలో ఇరువురు పాత్రికేయులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అధ్యక్షులు పట్టపగలు ప్రసాద్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రభుత్వ నియమించే కమిటీలలో పాత్రికేయులకు స్థానాన్ని కల్పించిన ప్రభుత్వానికి అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండల స్థాయిలో పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు అందించే నిత్యవసర వస్తువులు తదితర సేవలపై పూర్తిస్థాయి పర్యవేక్షణ నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ సేవలు పూర్తిగా అందే విధంగా పర్యవేక్షించి పత్రిక రంగంపై ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుని పాత్రికేయులకు మరింత గౌరవాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి ప్రకాష్, పాత్రికేయులు కేవీఎన్ దుర్గారావు, గంగాధర్, త్రినాథ్, శంకర్, రాజశేఖర్, వసంత రాజు, జావీద్, సిరాజ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఉప కారాగారం తనిఖీ చేసిన 2వ అధనపు జూనియర్ సివిల్ జడ్జి, డి. ధన రాజు



భీమవరం అక్టోబర్ 21 (ప్రభాతవార్త) :భీమవరం 2వ అధనపు జూనియర్ సివిల్ జడ్జి డి. ధన రాజు శనివారం స్థానిక ప్రత్యేక కారాగారాన్ని తనిఖీ చేశారు. ప్రతి ముద్దాయి సత్ ప్రవర్తన కలిగి ఉండి , నేర ప్రవృత్తి ని విడనాడాలని హితవు చెప్పారు. క్షణికావేశంలో చేసే తప్పు వల్ల , కుటుంబ సభ్యులకు, సమాజానికిదూరంగాఉండవలసివస్తుందని వాస్తవపరిస్థితులను గుర్తుచేశారు. జైల్ ప్రాంగణంలో ఆరోగ్యం దృష్ట్యా ఏదైనా ఇబ్బంది ఉంటే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా తెలపాలని సూచనలిచ్చారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. సురేష్ కుమార్, జైల్ విజిటింగ్ లాయర్ పి. అంబేద్కర్, పి. ఎల్.వి శ్రీ లక్ష్మి, ప్రత్యేక ఉప కారాగారం ఇంఛార్జ్ పర్యవేక్షణ అధికారి కుమార్ స్వామి, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధనలక్ష్మీ అలంకరణలో కాళ్లకూరు లక్ష్మీదేవీ



కాళ్ల, అక్టోబర్21 (ప్రభాతవార్త) :స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు శ్రీ లక్ష్మీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా లక్ష్మిదేవి ధనలక్ష్మీగాఅలంకరించారు. అలంకరణ దాతలు భీమవరంకి చెందిన అల్లూరి పద్మరాజు – పద్మ దంపతులు ఏలూరుపాడుకు చెందిన సంక హరిశ్చంద్ర వెంకటప్రసాద్– రామసీత దంపతులచే ఉదయం సామూహిక సహస్రనామ కుంకుమ పూజలు జరిగినవి. శనివారం ధనలక్ష్మి యొక్క కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారికి అష్టోత్తర శతనామార్చన ఆలయ ప్రదక్షిణము గావించినారు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు ధర్మకర్తలుపాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ అన్ని ఏర్పాట్లు చేశారు.

# చేపల మేత దొంగతనం చేసినవారి పై కేసు నమోదు



కాళ్ల అక్టోబర్ 21, (ప్రభాతవార్త): చేపల మేత బస్తాలు దొంగలించిన వ్యక్తిని పట్టుకుని పోలీస్ స్టేషన్ అప్పగించిన సంఘటన మండల కేంద్రంలోని జరిగింది దీనికి సంబంధించి కాళ్ళ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇసుకపల్లి వెంకట సుబ్బరాజు కాళ్ళ లంక రోడ్ లో చేపల చెర్వు లీజ్ కు చేస్తున్నట్లు అదే చెర్వు పై పని చేస్తున్న వ్యక్తి,పక్క చెర్వు రైతు లు కలసి పిర్యాది కి చెందిన చేపల మేత 10 బస్తలను దొంగిలించి బొలెరో వ్యాన్ లో తీసుకుని వెళ్తుండగా పిర్యాది వారిలో ఒకరిని పట్టుకుని పోలీస్ స్టేషన్ అప్పగించారు. దీనిపై ఎస్సై వి .ఎస్.వి. భద్రరావు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

# నిడదవోలులో పోలీస్ అమరవీరులకు ఘన నివాళి



నిడదవోలు అక్టోబర్ 21 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలో నిడదవోలు పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టౌన్ పోలీస్ స్టేషన్ నుండి భారీ ర్యాలీ నిర్వహించి గణేష్ చౌక్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ వుద్దేశించి సీఐ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు శాంతి భద్రతలను కాపాడేందుకు అనేక సందర్భాలలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పిస్తూ వారి ఆశయ సాధన కోసం శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు. అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది ఆటో కార్మికులు సచివాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మందపాటిని పరామర్శించిన పలువురు ప్రముఖులు



చాట్రాయి, అక్టోబర్ 21, (ప్రభాతవార్త): చాట్రాయి మాజీ సర్పంచ్ ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మందపాటి బసవ రెడ్డిని పలువురు ప్రముఖులు శనివారం పరామర్శించారు. ఇటీవల మందపాటి తమ్ముడు నరసింహారెడ్డి పాము కరవడంతో మృతి చెందిన విషయం విధితమే. పరామర్శించిన వారిలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, కృష్ణా జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ చలసాని ఆంజనేయులు, గోరుమచ్చ గోపాల్ యాదవ్ మరియు పలు గ్రామాల నాయకులు ఉన్నారు. మందపాటి కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు.

# న్యాయమూర్తులకు, న్యాయశాఖ సిబ్బందికి వైద్య పరీక్షలు



భీమవరం అక్టోబర్ 21 ప్రభాతవార్త :ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల ప్రకారం భీమవరం 3వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. శ్రీ సత్యా దేవి పర్యవేక్షణలో న్యాయమూర్తులకు, న్యాయశాఖ సిబ్బందికి న్యాయవాదులకు జిల్లా వైద్యాధికారి ఆదేశాలమేరకు బలుసుమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా దుర్గ నేతృత్వంలో ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. పని ఒత్తిడి భారంతో హాస్పిటల్ కు వెళ్ళే సమయ కుదరక ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తున్న ఉద్యోగులకు కోర్ట్ ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, బి.పి, షుగర్, హిమోగ్లోబిన్ శాతం వంటి పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మెడిసిన్ అందజేసినట్లు 3వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. శ్రీ సత్యా దేవి పత్రికలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి. అప్పల స్వామి, ఎ. పవన్ కుమార్, జి. సురేష్ బాబు, డి. ధన రాజు న్యాయవాదులు పాల్గొన్నారు.

# గుమ్మంపాడు లో బాబుతో నేను కార్యక్రమం



అత్తిలి – అక్టోబర్ 21( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆనాలా ఆదినారాయణ , పార్టీ నాయకులతో కలిసి అత్తిలి మండలం గుమ్మంపాడు గ్రామంలో "బాబుతో నేను" కరపత్రాలను పంచుతూ స్కిల్ డెవలప్మెంట్ లోని నిజనిజాలను వివరిస్తూ బాబు కి మద్దతు తెలియచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆనాలా ఆదినారాయణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని రాజకీయ కక్షతో ఎటువంటి ఆధారాలు లేకుండా కేసుల్లో అరెస్ట్ చేసి జైల్లో పెట్టడం పట్ల ప్రజలందరూ తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి కనీస సౌకర్యం కల్పించకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలియజేశారు. న్యాయం తప్పనిసరిగా చంద్రబాబు నాయుడు పక్షాన నిలుస్తుందని ధర్మం పక్షాన్న రాష్ట్ర ప్రజలందరూ కూడా నిలుస్తున్నారనిహొ అన్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలో బయటికి వస్తారని అన్నారు. ప్రజలందరూ కూడా పెద్ద ఎత్తున చంద్రబాబు నాయుడు కేసులను నిరసిస్తూ మద్దతు తెలియజేస్తూ 9261292612 నెంబర్ కి దయల్ చేస్తూ వారందరూ కూడా ముందుకు వచ్చి మద్దతు తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు మాజీ పోలిశెట్టి, గుమ్మంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు నంబూరి చందర్ రాజు , తణుకు యువత ప్రధాన కార్యదర్శి కోరిపల్లి హరి , కో ఆప్షన్ సభ్యులు ఏడుకొండలు , వగ్రి శ్రీను , అల్లూరి ధనరాజు , ముదునూరి బాలకృష్ణ రాజు, ఇత్తంశెట్టి సత్తిబాబు , సలుమూరి సురేష్ ,మంచిలి దుర్గాప్రసాద్, ఉప్పల పండు, దయానంద్ మూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక




అత్తిలి – అక్టోబర్ 21( ప్రభాత వార్త ): తణుకు మండలం వేల్పూరు లో గోదావరి విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయవేదిక వేల్పూరు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వివాహపరిచయ వేదికను నిర్వహించారు .రాష్ట్రము నలుమూలలనుండి 2 వందలమంది తల్లితండ్రులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నట్లు సంఘ అధ్యక్షుడు టెకీ రమేష్ , పెదపాటి గోపాలకృష్ణప్రసాద్ సాలేండం రఘురాం తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ఇరుపక్షాల వారికీ ఎంతో తోడ్పడతాయని సంఘ మాజీ అధ్యక్షుడు గొల్తి శ్రీనివాసరావు అన్నారు .టెకీ సతీష్ , కొత్తూర్తి రామమోహనరావు , మానేపల్లి నాగేశ్వరరావు , పుల్లేటికుర్తి బ్రహ్మజీ ,లక్కోజు మోహన్ పార్వతీశం ,ముదపాక నాగేశ్వరరావు, తమిరి బ్రహ్మజీ ,వెండి శ్రీను, వీర్ని మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



వీరవాసరం, ప్రభాతవార్త,అక్టోబర్ 21: శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి వారి పడిపూజ కార్యక్రమం శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాయకుదురు శివారు జగన్నాధ రావు పేటలో పంపన శ్రీనివాస్ స్వామి, పంపన గణేష్ స్వామి స్వగృహంలో 18 కలశాలతో అయ్యప్ప స్వామికి పడిపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా శ్రీ కన్నెమూల మహాగణపతి భగవాన్ కి, శ్రీ వల్లి దేవసేన సహిత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, శ్రీ మాలికాపుర లోక దేవి మాతా కి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు .అనంతరం అయ్యప్ప స్వామి వారికి పంచామృతాభిషేకాలతో, పదు నెట్టాంబది పూజా కార్యక్రమాలు చేపట్టారు. గురు స్వాములు వంగా నాగేశ్వరరావు, గుత్తుల నాగబ్రహ్మం, పోలిశెట్టి శివన్నారాయణ, నార్కెడమిల్లి రామారావు స్వామి ఆధ్వర్యంలో పూజాదికాలను చేపట్టి నిర్వహించారు. భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పంపన శ్రీనివాస్ స్వామి దంపతులు, స్వాములు అడ్డాల శ్రీరామ చంద్ర మూర్తి, కొప్పినీడి గోపాలకృష్ణ జవ్వాది అప్పారావు, ముచ్చర్ల మోహన్ సాయి, దూది లక్ష్మీనారాయణ, మరెళ్ళ బాల సూర్య ప్రకాశం, దూది వెంకటేశ్వరరావు, పోలిశెట్టి ఆదినారాయణ, రేలంగి వెంకటేశ్వరరావు, సానబోయిన వెంకట్రావు, సింహాద్రి సాయి రాజేశ్, పిన్నపరెడ్డి శివ దుర్గ, పిన్నపరెడ్డి నాగేంద్ర, శ్రీను, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు,


## ముస్లిం మైనారిటీలతో బాబుతో నేను కార్యక్రమం చేసినచింతలపూడి నియోజకవర్గం యువ నాయకులు సొంగ రోషన్ కుమార్.



చింతలపూడి ప్రభాకర్ అక్టోబర్ 21: నారా హమారా టీడీపీ హమారాజగన్ కో హటావో,మైనారిటీ కో బచావొ ఏలూరు జిల్లా చింతలపూడి మండల టౌన్ ముస్లిం మైనారిటీ లతో శనివారం బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ముస్లింలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని అన్నారు. షాదీ ముబారక్, దుల్హన్ , విదేశీ చదువులు, రంజాన్ తోఫా పేద ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం టిడిపి ప్రభుత్వం లో జరిగాయని వివరించారు.జగన్ కో హటావో మైనారిటీ కో బచావో అంటూ ఇంటింటికి వెళ్లి బాబుతో నేను కరపత్రాలు అందించడం జరిగింది. చంద్రబాబు గారు మళ్ళీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే తప్ప ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరగదని విమర్శించారు. 2024లో చంద్రబాబు గారికి అండగా ముస్లింలందరూ అండగా ఉండాలని ప్రత్యేకంగా కోరారు. ముస్లింలు మాట్లాడుతూ చంద్రబాబు గారు అక్రమ అరెస్టును నిరసిస్తూ ముక్తకంఠంతో చంద్రబాబు గారికి మేమంతా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి కొండ్రు దేవా, తెలుగు మహిళా నాయకురాలు యాళ్ల లీలా ప్రశాంతి, నాయకులు సయ్యద్ మహబూబ్ బాషా, షబ్బీర్ బేగ్, మహమ్మద్ నిజయతుల్లా, సయ్యద్ సిరాజ్, షేక్ ఖలీద్, సయ్యద్ అస్లామ్, సయ్యద్ మీర్జాపర్ ఆలీ, షేక్ సుభాని, షేక్ యాకుబ్, షేక్ మీరా, మహమ్మద్ ఇస్మాయిలు తదితర టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ త్రిపుర సుందరి లలితదేవి అవతారంలో కుంకుళ్ళమ్మ వారు

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : దసరా మహోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ త్రిపుర సుందరి లలితాదేవి అవతారంలో భక్తులకు



దర్శనమిచ్చిన కుంకుళ్ళమ్మ వారు లలిత సహస్రనామ స్తోత్రం మిగిలిన సహస్రనామ స్తోత్రం వంటిది కాదు వశిన్యాది దేవతలు చేసిన స్తోత్రాన్ని వ్యాస భగవానుడు బ్రహ్మాండ పురాణంలో మనకి అందించారు. అమ్మవారే అనుగ్రహించి శక్తినిచ్చి వశిన్యాది దేవతల చేత పలికించబడింది. ప్రతిరోజు ఏ భక్తుడైతే ఈ స్తోత్రాన్ని చదివితే ఏం జరుగుతుందన్న విషయాన్ని అమ్మవారి స్వయంగా ఒక పెద్ద దేవతసభలో చెప్పారు. లలితా సహస్రనామ తుల్యమైన మరో సహస్రనామ స్తోత్రాన్ని చెప్పడం కష్టమని పెద్దలంటారు. అందులో ఒక అక్షరం కూడా అనవసరమైనది కనబడదని వశిన్యాది దేవతలు అమ్మవారి అనుగ్రహంతో ఆ స్తోత్రాన్ని చేయడమే దానికి ప్రధాన కారణమని భక్తులు గ్రహించగలరు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎక్కువ నిధులు ఖర్చు ఎమ్మెల్యే ముదునూరి




మొగల్తూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం పాతపాడు గ్రామంలో రూ:20, లక్షలు జి జి ఎంపీ నిధులతో నిర్మించిన సిమెంటు రహదారి మరియు గ్రామంలో ప్రజల ఉపయోగాలు కొరకు ఉప్పుటేరుకి నిర్మించిన రేవును శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు అనంతరం పాతపాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును సందర్శించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కొరకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెడుతున్నామని అన్నారు. ప్రభుత్వం పేదల కొరకు ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుని వాటిని ఎలా ఉపయోగించుకోవాలి అని అవగాహన చేసుకోవాలన్నారు. మీ మంచి చెడ్డలను చూడటానికి ప్రతి 60, మంది కుటుంబాలకు ఒక వాలంటరీ నియమించటం జరిగిందన్నారు. ఒకటవ తేదీ తెల్లవారు జామున 5 గంటలకి మీ ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ను అందజేయడం జరుగుతుందన్నారు. రోజుల తరబడి రేషన్ షాపులు చుట్టూ తిరగకుండా మీ ఇంటి వద్దకే వచ్చి రేషను బియ్యం అందిస్తున్నారని ఆయన చెప్పారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడి ఆరోగ్య భద్రతను ప్రభుత్వమే చూసుకుంటుందని ఆయన అన్నారు. పిల్లల మంచి చదువులు చదువుకోవాలని నాడు నేడు పనుల్లో స్కూలు అభివృద్ధి చేసి రూపురేఖలు మార్చడం జరిగిందని అన్నారు. కడుపులో ఉన్న బిడ్డ కూడా ఆరోగ్యంగా పుట్టాలని గర్భిణీలకు పౌష్టికాహారమును ప్రభుత్వమే అందిస్తుందని ఆయన అన్నారు. జరిగిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి కుటుంబంలోనూ ఏదో ఒక రూపాన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను పొందుతున్నారని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దు అని విజ్ఞతతో ఆలోచించండి అని ఆయన సూచించారు. రూ:14 కోట్ల రూపాయలతో పాతపాడు బ్రిడ్జి నుండి రోడ్డు నిర్మాణము జరుగు తుంది అన్నారు. గ్రామాల్లో స్వచ్ఛమైన త్రాగునీటి కొరకు కోట్లాది రూపాయలు నిధులతో శాశ్వతమైన పనులను చేపట్టనున్నమనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తిరుమని బాబ్జి,వైస్ ఎంపీలు కైలా సుబ్బారావు, కవురు సీతామాలక్ష్మి, ఎంపీటీసీ మల్లాడి శాంతిరత్నం, రామని మహేష్, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, ప్రజా ప్రతినిధులు కర్రీ ఏసు బాబు, రామాని ఉమామహేశ్వరరావు, గున్నయ్య, కనుమూరి ఆంజనేయరాజు, మల్లాడి రాజు, వేగి బాబి, తన్నీడి గిరి, రేవు రాంబాబు, రేవునారాయణమూర్తి, మోటుపల్లి రాం భాస్కరరావు, తిరుమణి శ్రీను, ఎంపీడీవో బాబ్జి రాజు, డాక్టర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచమంతా నిద్రలో ఉంటే మేలుకొని రక్షణ కల్పించే వ్యవస్థే పోలీస్ శాఖ

## -ఏలూరులో ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం వేడుకలు







ప్రభాతవార్త–ఏలూరు : ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తు ప్రజల ధన ,మాన, ప్రాణాల కోసం అనునిత్యం రక్షణ కల్పిస్తుంటారని ఏలూరు రేంజ్ డీఐజీ జి వి జి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఘంటా పద్మశ్రీలు కొనియాడారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఏలూరు పోలీసు ప్రధాన కార్యలయం వద్ద గల పోలీసు పరేడ్ గ్రౌండ్ లో పోలీసు అమరవీరుల స్మృతి దినం–2023 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా ఏలూరు రేంజ్ ఏలూరు డిఐజి జివిజి.అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ డివిజన్ డిఎఫ్ఓ శివశంకర్ లు హాజరు కాగా అతిథులందరికీ ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి స్వాగతం పలికారు. అతిధులకు పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించి అమర వీరులకు స్మృతి పేరేడును నిర్వహించారు. అధికారులు అందరూ నిస్వార్థమైన, అంకితభావంతో సేవలందిస్తూ ప్రాణాలర్పించిన త్యాగధనులందరికీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఐజి, కలెక్టర్, ఎస్పీ, జడ్పీ చైర్మన్, ఇతర అధికారులు మాట్లాడుతూ పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని అన్నారు. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఏలూరు జిల్లాలో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో వరధ సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరక్కుండా కృషి చేసినట్లు వివరించారు. ఎన్నో అవాంతరాలు ఎదురైన పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా ప్రతీ ఏడాది అసాంఘిక శక్తులతో పోరాడుతూ అనేకమంది అసువులు బాస్తున్నారని, అయినప్పటికీ ప్రజా రక్షణలో కీలక భూమిక వహిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో పోలీస్ శాఖ తమ విధులలో పరిపూర్ణతను సాధిస్తూ దేశంలోనే అత్యుత్తమ శాఖగా గుర్తింపు పొందిందని వివరించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకుంటూ మహిళలు, బాలికల రక్షణ కోసం దిశ యాప్ ను రూప కల్పన చేసి రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందించి దేశంలోనే ఉత్తమ పోలీసులుగా పేరు సంపాదించిందని అన్నారు. ఈ సంవత్సరం దేశంలో 188 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1 ప్రాణాలు కోల్పోయి అమర వీరులయ్యారని చెప్పారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే అని కొనియాడారు. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చి సామాజిక ఆస్తులను సంరక్షించేది పొలిసులేనన్నారు. భారత్–చైనా సరిహద్దుల్లోని అక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటిబుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉందన్నారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారు. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాగాలైన లడక్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. సరిహద్దు భద్రతాదళం, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే మహత్తర బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్) బలగాలు నిర్వర్తించేవన్నారు. అలాగే 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడిందని, ఆ పోరాటంలో 10 మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారని వివరించారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని, అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారని చెప్పారు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యమన్నారు. అనంతరం ఏలూరు పోలీస్ పెరాడ్ గ్రౌండ్ నుండి అమరవీరుల త్యాగాలను తెలియజేస్తూ ర్యాలీని ఏలూరు రేంజ్ డీఐజీ, ఏలూరు జిల్లా ఎస్పీ మరియు ఇతర అధికారులు జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ప్రజాసేవకే అంకితమైన పోలీస్ అమరవీరుల యొక్క త్యాగాలను గురించి పోలీస్ సిబ్బంది వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ర్యాలీ అమీనా పేట గవర్నమెంట్ హాస్పిటల్ ఫైర్ స్టేషన, జడ్పీ ఆఫీస్ కలెక్టరేట్ మీదుగా ఏలూరు పెరేడ్ గ్రౌండ్ కు చేరుకుంది. ఈ కార్యక్రమమునకు వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ డివిజన్ డిఎఫ్ఓ శివ శంకర్, విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ ఎస్పీ కరణ్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ పూజ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మశ్రీ, ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజేవి.భాస్కర్ రావు, ఏఆర్ అదనపు ఎస్పి శేఖర్, స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి ఎన్.సూరి చంద్రరావు, ఏలూరు డిఎస్పి శ్రీనివాసులు, డీఎస్పీ కె ప్రభాకర్ రావు, ఎఅర్ అర్ఐ పవన్ కుమార్, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఏలూరు దిశా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విశ్వం, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఏలూరు వన్ టౌన్, టూ టౌన్, 3 టౌన్ ఎస్ఐలు, పోలీస్ అధికారులు సంఘం అధ్యక్షుడు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంది

## కృష్ణా జిల్లా మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు



చాట్రాయి,అక్టోబర్ 21, ప్రభాతవార్త : ప్రస్తుత పరిస్థితుల్లో పాడి పరిశ్రమ లాభదాయకంగా మారిందని కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. మండలంలోని మర్లపాలెం, టీ గుడిపాడు గ్రామాల్లోని పాల కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు పాడి పరిశ్రమ ఎంతో లాభదాయకంగా,ఆదాయ మార్గంగా ఉంటుందని,దేశంలో రానున్న రోజుల్లో కూడా యువత ఎక్కువమంది పాడి పరిశ్రమ వైపు మొగ్గు చూపుతున్నారని తెలియజేశారు. కృష్ణ మిల్క్ యూనియన్ కూడ రైతులు ఆలోచనల అనుగుణంగా గిట్టుబాటు ధరని కల్పిస్తూ పది శాతం వెన్న కలిగిన పాలకు 80 రూపాయలు కృష్ణ మిల్క్ యూనియన్ చెల్లిస్తుందని పాడి పశువులను రైతులు ఏ విధంగా మేపుకోవాలో వాటికి నిరంతరం అందుబాటులో ఉండి వైద్యం చేయబడుతుందని రైతులకు ఉచితంగా కళ్యాణమస్తు,క్షీరబంధు అందిస్తున్నట్లు ఆయన వివరించారు. రైతు కుటుంబంలో చదువుకునే పిల్లలకే ప్రతిభ వంటి పథకాలను అందజేయడం జరుగుతుందని రైతుల పాలకి గిట్టుబాటు ధర కల్పిస్తూ, వినియోగదారుల్ని ఖచ్చితమైన నాణ్యమైన పదార్థాలను మార్కెట్లో అందజేయడం జరుగుతుంది అని తెలియజేశారు.పశు సంచార వైద్యం ద్వారా నిరంతరం డాక్టర్లు 24/7 అందుబాటులో ఉండి వారి పశువులకు ఉచిత క్యాంపులు ద్వారా రైతులకు ఇంటి వద్దనే వైద్యం చేయబడుతుంది నాణ్యమైన,బ్రీడ్ సేమన్ ను 250 రూపాయలు ఖర్చును యూనియన్ భరిస్తూ 50 రూపాయలకు గేదెలకి ఎద ఇంజక్షన్ చేయబడుతుందన్నారు.పశువులకు దాణా ఒక కేజీకి 6 రూపాయలు సబ్సిడీ మీద 22 రూపాయలు కు 20 శాతం బిఎస్ఐ స్టాండర్డ్ సర్టిఫికెట్ తో దాణాని కేంద్రాల వద్దనే అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.సూపర్ నైపర్ గడ్డి కణుపులు ఉచితంగా అందజేయబడుతుంది, నత్తల ట్యాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుందని పాడి రైతులుకు ఏ.సి.టీ కార్డ్స్ హెల్త్ కార్డ్స్,గేదలకు ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుంది.పశువులను ఆధునిక మేపు విధానంలో దాణా ఏ విధంగా పెట్టాలి, క్యాల్షియం గురించి వివరించడం జరిగిందని అన్నారు.చాఫ్ కట్టర్లు, పాలు పితుకు యంత్రాలను సబ్సిడీ మీద అందజేయడం జరుగుతుందని అనంతరం సొసైటీ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులతో సమావేశమై సంఘానికి పాలు పెంచి, సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలకవర్గ సభ్యులు బొట్టు రామచంద్ర రావు, సంఘాల అధ్యక్షులు మందలపు వీర వెంకట రాఘవరావు,బలుసు రాజ్యలక్ష్మి, తిరువూరు చిల్లింగ్ సెంటర్ మేనేజర్ టి సాంబశివ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయాల పండుగ సద్దుల బతుకమ్మ

**బతుకమ్మ** అంటేనే ఆడబిడ్డలను గౌరవించుకునేటటువంటి తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేది. ఆచార వ్యవహారాలను కనుమరుగుకాకుండాచేసేంది. ఐక్యతను పెంచేటటువంటి జీవన విధానాన్ని అలవాటుచేసేది. కుటుంబ సంబంధాలను తెలిపే జీవన విధానం నుండి వచ్చిన అచ్చ తెలుగువారి పండుగ బతుకమ్మ. ఇది ప్రకృతి పర్యావరణానికి సంబంధించిన పండుగ. సహజసౌందర్యానికి ప్రతీక బతుకమ్మ అలంకరణ ఎంత కళాత్మకంగా ఉంటుందో అంత శ్రమతో కూడుకుని ఉన్నదే. బతుకమ్మను పేర్చడానికి పిల్లలు, పెద్దలు, ఆడమ, మగ అందరూ కష్టపడాల్సిందే పూలమీదపూలు పెట్టి వరుస మీద వరుస పెట్టి ఎత్తుయిన బతుకమ్మను తయారుచేస్తారు. ప్రతియేటా బతుకమ్మ పండుగ వస్తోందంటే చాలు ఇప్పుడు బతుకమ్మ చరిత్రను సంబంధించి ఏటేటా పదుసంఖ్యల్లో పాటలు విడుదలవుతున్నాయి. అక్కాచెల్లెలను హుషారెత్తిస్తున్నాయి.

## సద్దుల బతుకమ్మకు నివేదించే నైవేద్యాలు

సద్దుల బతుకమ్మరోజు ఐదు రకాల సద్దులను నైవేద్యంగా పెడతారు. అందుకే ఇది 'సద్దుల బతుకమ్మ'. దద్దోజనం, చింతపండుపులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరన్నం నువ్వులన్నం, పల్లీలు, నువ్వులు, కొబ్బరి పుట్లాను పొడిచేసి అన్నంతో కలుపుతారు. బియ్యప్పిండితోగాని సజ్జపిడితోగాని రొట్టెలుకాలుస్తారు. వేడివేడి రొట్టెలకు పంచదార లేదా బెల్లంకలిపి దంచుతారు. ఈ పొడిని ముద్దలు చేస్తారు. వీటిని 'మలిజముద్దలు' అంటారు. మలిజముద్దలు, పొడుల సద్ది, పెరుగుసద్ది పులిహోరతో కలిపి మొత్తం ఐదు నుంచి తొమ్మిది రకాల సద్దులను నైవేద్యంగా ఇస్తారు.





బతుకమ్మను తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలు నివేదించి సత్తుపిండి, సలివిడి, మలిద ముద్దలను ప్రసాదంగా పెట్టి ఊరి చెరువుల్లోకి సాగనంపుతారు. ఆడుతూ పాడుతూ సాగే బతుకమ్మను నీళ్లలోకి సాగనంపేముందు గౌరమ్మగా భావిస్తూ పూజచేస్తారు. గంగమ్మ చెంతకు గౌరమ్మను సాగనంపుతారు. ఈ సద్దుల బతుకమ్మ ఆటతో అలిసినవారికి శక్తి, ఆనందం ఇచ్చేందుకు రుచికే కాకుండా బలానికి కూడా ప్రాధాన్యతనిస్తారు. సద్దుల బతుకమ్మను సాగనంపడమంటే ఆడబిడ్డను అత్తారింటికి సాగనంపడమే ఉన్నంతకాలం ప్రేమతో చూసు కొన్న అమ్మాయిని/కూతురిని అత్తగారింటికి పంపించే క్రమంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకొని, బుద్ధిమాటలు చెప్పి పంపిస్తారో 9 రోజులు బతుకమ్మ ఆడి సద్దుల బతుకమ్మనాడు అంత ప్రేమతో గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చడమే సద్దుల బతుకమ్మ ఉత్సవం. సద్దుల బతుకమ్మ తెలంగాణకు ఒక 'ఐకాన్' తెలంగాణ ప్రభుత్వం తరఫున రాష్ట్రా భాషా సాంస్కృతిక శాఖ బతుకమ్మ సంబురాలు వేడుకను నిర్వహించే బాధ్యతను తీసుకుంటుంది. ఎల్.బి.స్టేడియం మహిళలతో నిండిపోతుంది. టాంక్‌బండ్ పట్టచాల నంతగా మారుతుంది. వాగులు, చెరువులు నిండిపోతాయి. గడిచినపోయిన ఎనిమిది రోజుల మాదిరిగా కాకుండా చివరి రోజయిన సద్దుల బతుకమ్మనాడు ప్రతి ఒక్కరూ పోటీపడి పూలను సేకరించి పెద్ద పెద్ద బతుకమ్మలను పేరుస్తారు. నగరాల్లో ఎంతయినా తక్కువేకానీ గ్రామాల్లోఅయితే తంగేడు. గునుగు, అల్లి, తామరలు ఎన్నో రకాల పూలు లభిస్తాయి. ఇవేకాకుండా ఈ మధ్య కాలంలో టేకుపూలతో బతుకమ్మలను పేరుస్తున్నారు. వీటితో పేర్వడంవల్ల బతుకమ్మలు బరువు తక్కువగా ఉంటాయి. చాలా పెద్దగా/ఎత్తుగా కనిపిస్తాయి. నగరాల్లోనయితే సద్దుల బతుకమ్మను పేర్చడంకోసమని వందల రూపాయలు ఖర్చుచేసి పూలుకొంటారు. సదుల బతుకమ్మను తెలుగురాష్ట్రంల్లో (ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం)నే కాకుండా విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. విదేశాల్లో ఉండేవారంతా దగ్గర దగ్గరగా ఉన్నవారు ఒక్కచోటకుచేరుకుని సద్దుల బతుకమ్మను ఎంతో ఘనంగా నిర్వహిస్తూ తెలుగువారి గొప్పతనాన్ని, భారదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్నారు. ప్రభుత్వం కూడా రాష్ట్ర పండుగలుగా గుర్తించి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నాయి. ఇలాంటి ఆచార వ్యహారాలను మరిచిపోకుండా ఉండాలంటే మనముందు తరాలవారికి సంస్కృతి, సంప్రదాయాల గురించి చక్కగా అర్థమయ్యే విధంగా చెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యతగానే భావించాలి. లేకుంటే చరిత్రలో కొంతకాలానికి కనుమరుగైపోతాయి. బతుకమ్మను తొమ్మిది రోజులు కూడా కలిసి ఆడతారు. కానీ చివరి రోజయినటువంటి సద్దుల బతుకమ్మ రోజు మాత్రం అందరూ కలిసి ఒకే దగ్గరకు చేరి ఊరంతా చెర్వు గట్లుకు చేరుకుని బతుకమ్మను ఆటాపాటలతో ఆడుతుంటే అక్కడ ఒక ఉత్సవ వాతావరణం కన్పిస్తుంది. ఎవరికున్నంతలోవారు ఖరీదయిన చీరలు, నగలు వేసుకొని ఆడుతుంటే చూడటానికి కళ్లుచాలవు. స్త్రీలందరూ మైమరచి పోయి ఎంతో ఉత్సాహంతో, కోలాలు వేస్తూ పాటలను పాడుతారు. ఇప్పుడు డిజేలు పెట్టి బతుకమ్మలు ఆడుతున్నారు. సద్దుల బతుకమ్మకు సంబంధించి



పాటలే ప్రాణం. సద్దులరోజు అందరి బతుకమ్మలు ఒకదగ్గరపెట్టి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతారు. బతుకమ్మ పాటలన్నీ కూడా ప్రజల జీవనాన్ని గురించి చెప్పేవే. తరువాత నీటిలో బతుకమ్మను వేస్తూ వెళ్లిరా అమ్మా మళ్లి సంవత్సరం రా అంటూ వేస్తారు. తరువాత మహిళాలందరు ఒక్కరికి ఒక్కరు తాము బతుకమ్మతో తెచ్చిన ప్రసాదాలు పంచుకుంటారు. అవి తింటూ వారి వారి ఇంట్లోకి చేరుకుంటారు.

**- సుమశ్రీ**

### నేటి దుర్గమ్మ

## శ్రీ దుర్గాదేవి అలంకారం



" విద్యుద్దామ సమప్రభాం మృగపతి స్కంధస్థితాం భీషణాం
కన్యాభిః కరవాలఖేట విలద్దస్తా భిరాసేవితాం!
హసైశ్చక్రగదాసిఖేట విసిఖాంశ్చాపం గుణం తర్జనీం
బిభ్రాణా మనలాత్మికాం శశిధరాం దుర్గాం త్రినేత్రాం భజే "

దసరా నవరాత్రులలో అష్టమి తిధిన దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపంగా అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిస్తుంది. ఈ అవతారంలో అమ్మ దుర్గముడనే రాక్షసుడ్ని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పంచప్రకృతి మహాస్వరూపాల్లో దుర్గా రూపం మొదటిది. భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని ఈ మాత అనుగ్రహించి మోక్షాని ్న ప్రసాదిస్తుంది. కోటి సూర్యప్రభలతో వెలిగొండే అమ్మను అర్చిస్తే అర్చిస్తే శత్రుబాధలు నశిస్తాయి. విజయం కలుగుతుంది. దుర్గతుల నుండి రక్షించే తల్లిగా దుర్గమ్మను వేదవిధులు కీర్తిస్తారు. సకల గ్రహ బాధలు దుర్గమ్మ నామాన్ని జపిస్తే తొలగిపోతాయి. ఆరాధకులకు దుర్గదేవి అమ్మవారు శీఘ్ర అనుగ్రహకారిణి.

**అలంకారం :** అమ్మవారిని ఎరుపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం :** "ఓం దుం దుర్గాయైనమః" అనే మంత్రాన్ని 108 సార్లు పఠించాలి. దుర్గా, లలిత అష్టోత్తరాలు పఠించాలి.

**నివేదన :** అమ్మవారికి పులగాన్నం నివేదన చేయాలి. ఎర్రనిబట్టలు పెట్టి, ఎర్రని అక్షతలు, ఎర్రని పుష్పాలతో దుర్గాసూక్తం పారాయణం చేస్తూ అమ్మవారిని పూజించాలి.

**-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ**

## తంగేడు పూల శిఖరం

తెలంగాణ పువ్వై పూసినావమ్మ
తంగేడు పూలై తారాడవమ్మ
ముద్దబంతులై మురిసిపోవమ్మ
గునుగు పూలై గుబాళించవమ్మ
సీతజడ పూలై సిద్ధించవమ్మ
కట్ల పూలై తళుకించవమ్మ!
రుద్రాక్ష పూలై రంజిల్లవ్వమ్మ
గుమ్మడి పూలతో గౌరమ్మవమ్మ !
బొడ్డెమ్మ ప్రాణమై బతుకునివ్వమ్మ
వర్ణాల పూలతో శిఖరమైనావమ్మ
పడతులు పేర్చే పసిడి బతుకమ్మ
భక్తితో స్తుతించి కొలిచెదమమ్మ !
డప్పు చప్పుళ్ళతో కదలిరావమ్మ
ఊరు వాడల్లో ఉప్పొంగిపోవమ్మ
ఆడబిడ్డలు నీతో ఆడిపాడేరమ్మ
సద్దుల బతుకమ్మవై సాగి సుఖ
సంతోషాలను చేకూర్చవమ్మ !!!

**- బోనగిరి పాండురంగ**



## నారీ శక్తికి చిహ్నం !

**ఒడిశాలో అమ్మవారిని శక్తికీ,** పోరాటతత్వానికీ చిహ్నంగా కొలుస్తారు. సాధారణంగా నవరాత్రులు, విజయదశమి కలిపి పదిరోజుల వేడుకలుంటాయి. కానీ కొన్ని చోట్ల మూలాష్టమి పేరుతో నవరాత్రులకు ఏడు రోజుల ముందే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పదిచేతులున్న అమ్మవారితోపాటు వినాయకుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడి విగ్రహాలను కొలువుదీరుస్తారు. షష్ఠి అంటే ఆ రోజు అమ్మాయిలు చేతులకు గోరింటాకు పెడతారు. ఎవరి చేతులకు ఏ డిజైన్ పెట్టుకున్నారు. ఎంత బాగా పండింది అని చూసుకుంటారట. నూరిన గోరింటాకుకే ప్రాధాన్యమిస్తారు. దేవుడి గదిని శుభ్రం చేసి, తలుపులు, ఇల్లంతా సిందూరపు బొట్లు పెడతారు. ఏడు, ఏనిమిది, తొమ్మిది రోజులను మహాసప్తమి, దుర్గాష్టమీ, మహానవమి పేరుతో నిర్వహించుకుంటారు. అష్టమినాడు అమ్మవారి ఆయుధాలకు ప్రత్యేక పూజలు చేస్తారు. నవమినాడు అమ్మవారి విజయానికి గుర్తుగా సంబరాలు జరుపుకొంటారు. దశమినాడు ఇళ్లను రంగుల కాగితాలు, తోరణాలతో అలంకరించి, వాహనాలు, పుస్తకాలు, సంగీత వాద్యాలకు పూజలు నిర్వహిస్తారు. తీయని పెరుగుని అమ్మవారికి సమర్పిస్తారు. పెళ్లైన ఆడవారు ఠాకూర్ బోరోన్, దేవీ భరణ్ పేరుతో కుంకుమ పూజలు చేసి, అమ్మవారిని సాగనంపుతారు. తర్వాత సిందూర్ కేళా, సిందూర్ దాన్ పేరుతో ముత్తయిదువులకు నుదుటిన, చెంపలకు కుంకుమ పూస్తారు. గాజులు స్వీట్లు పంచిపెడతారు. ఇలా చేస్తే ఇంటిల్లిపాదికీ శుభం కలగడంతోపాటు కలకాలం సౌభాగ్యం నిలుస్తుందని వారి నమ్మకమట. అంతేకాదు చుట్టుపక్కల వాళ్లతో సత్సంబంధాలు పెరపడమూ ఈ ఆటలో భాగంగా చెబుతారు. ❑


## రక్తం వృద్ధి కావాలంటే..

గోధుమ సంబంధిత వస్తువుల ద్వారా ఐరన్ తగినంత స్థాయిలో మనం పొందవచ్చును. తాజా ఆకుకూరలయిన తోటకూర, బచ్చలికూర, గోంగూర మొదలైన వాటిలో కూడా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. రక్తం వృద్ధి కావడానికి ఐరన్ ఉపకరిస్తుంది. కాయగూరల్లో అంటే క్యాబేజీ, కేరట్, బీట్‌రూట్, టమాటాలలో ఐరన్ సమృద్ధిగా ఉంది. ఫలాల విషయానికి వస్తే ద్రాక్ష, యాపిల్‌లలో ఐరన్ బాగా లభిస్తుంది. తరుచూ ద్రాక్ష, యాపిల్ తీసుకుంటే రక్తహీనతతో బాధపడేవారు దాని నుండి ఉపశమనం పొందవచ్చును. రోజువారీ తీసుకునే ఆహారాలైన పాలు, గ్రుడ్లు, వెన్నల ద్వారా ప్రొటీనులను పుష్కలంగా పొందవచ్చును. ఐరన్‌తో పాటు, కాపర్ కూడ హిమోగ్లోబిన్ నిర్మాణంలో పాలు పంచుకుంటుంది. కాబట్టి మన బాడీకి కావలసిన రాగిని కూడా సహజమైన ఆహారాల ద్వారా సమకూర్చుకోవాలి. మంచినీరు త్రాగేందుకు రాగిపాత్రలను వాడటం మంచిది. విటమిన్ బి అనీమియాను తగ్గించేందుకు దోహదపడుతుంది. జంతువుల నుంచి లభించే ప్రొటీన్ యుక్తమైన కిడ్నీలు, లివర్ ద్వారా బి12ను అధికంగా పొందే అవకాశముంది. బీట్‌రూట్‌ను ప్రతిరోజు క్రమం తప్పకుండా తినగలిగితే రక్తం వృద్ధి అవుతుంది. బీట్‌రూట్ తరుచూ తీసుకునే వారిలో ఐరన్‌లోపం ఉండదు. ఎర్ర రక్తకణాలు లెక్కకు మించి ఎక్కువ గా ఉత్పత్తి అవడానికి తద్వారా బాడీలోని అన్ని టిష్యూ లకు ఆక్సిజన్ సరఫరా అయ్యేందుకు బీట్‌రూట్ తోడ్పడుతుంది. ❑



### చెలి చిట్కా

పాలతొరక దళసరిగా కట్టాలనుకుంటే.. చిల్లుల పళ్లెం పాల గిన్నెపై వేస్తే.. సరిపోతుంది. తోడు పెట్టడానికీ బాగుంటుంది.



## ఉయ్యాలో, ఉయ్యాలో ..



. కోసలాధీశుడు ఉయ్యాలో - దశరథ నాముండు ఉయ్యాలో
కొండ కోనలు దాటి ఉయ్యాలో - వేటకే బోయెను ఉయ్యాలో
అడవిలో దిరిగెను ఉయ్యాలో-అటు ఇటు జూచెను ఉయ్యాలో
చెట్టు గుబురుల చాటు ఉయ్యాలో-చెరువొకటి కనిపించె ఉయ్యాలో
శబ్దమేదో వినెను ఉయ్యాలో-వరమును సంధించె ఉయ్యాలో
చెంతకు చేరగా ఉయ్యాలో - చిత్తమే కుంగెను ఉయ్యాలో
కుండలో నీళ్లను ఉయ్యాలో-కొనిపో వచ్చిన ఉయ్యాలో
బాలుని గుండెలో ఉయ్యాలో-బాణమే గ్రుచ్చెను ఉయ్యాలో
ఎవ్వరు నువ్వనె ఉయ్యాలో-ఏడ్పుతో దశరథుడు ఉయ్యాలో
శ్రవణుడు నేనని ఉయ్యాలో-చచ్చేటి బాలుడు ఉయ్యాలో
తప్పుజరిగెనంచు ఉయ్యాలో-తపియించెను రాజు ఉయ్యాలో
నా తల్లిదండ్రులు ఉయ్యాలో-దాహంతో ఉండిరి ఉయ్యాలో
ఈ నీళ్ళ గొంపోయి ఉయ్యాలో-ఇచ్చి రమ్మనెను ఉయ్యాలో
ఒకచోట జూచెను ఉయ్యాలో-ఒణికేటి దంపతుల ఉయ్యాలో
కళ్ళైన లేవాయె ఉయ్యాలో - కాళ్ళైన కదలవు ఉయ్యాలో

### చిత్తు చిత్తుల బొమ్మ

చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన..
చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన
రాగిబిందె దీస్క, రమణి నీళ్లకు బోతే..
రాములోరు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
ముత్యాల బిందె దీస్క, ముదితా నీళ్లకు బోతే..
ముద్దు కృష్ణుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
వెండి బిందె దీస్క, వెలది నీళ్లకు బోతే..
వేంకటేశుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
పగిడి బిందె దీస్క, పడతీ నీళ్లకు బోతే..
పరమేశుడు ఎదురాయనమో , వీ వాడలోన..
బంగారు బిందె దీస్క, బామా నీళ్లకు బోతే..
బగవంతుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన
బగవంతుడు ఎదురాయనమో, ఈ వాడలోన
చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన

**- కె. లక్ష్మీ**

## సంప్రదాయ నృత్యం దాండియా

**దేశవ్యాప్తంగా ఘనంగా దసరా సంబరాలు దాండియా నృత్యాలు** 

కనువిందు చేస్తున్నాయి. నవరాత్రి సందర్భంగా భారతదేశంలోని అనేక ప్రదేశాలలో దాండియా నైట్స్ నిర్వహిస్తారు. సాంప్రదాయ నృత్యం వివిధరకాల పాటలతో డ్యాన్స్ చేస్తూ పండుగ సంబరాలను అంబరం తాకేలా చేస్తారు. మీరు కూడా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో చాలా చోట్ల దాండియా నైట్స్ నిర్వహిస్తారు. ఈ నగరంలోని ఇతర ప్రదేశాల మాదిరిగానే, గర్బా, దాండియా నైట్స్‌ని నిర్వహించడానికి చాలా రోజుల మందుగానే సన్నాహాలు చేస్తారు. లేదా దాండియా నైట్‌ని ఆస్వాదించే వారికి వేడుక తర్వాత బహుమతులు కూడా అందిస్తున్నారు. దాండియా లేదా గర్బా అనగానే అందరి మదిలోన ముందుగా గుర్తుకొచ్చేది గుజరాత్. నవరాత్రి ఉత్సవాల్లో గుజరాతీ సంస్కృతిని ఎలా మర్చిపోగలరు. దాండియా పునాదిగా భావించే గుజరాత్‌లోని సూరత్‌లో నవరాత్రులు విభిన్నంగా జరుపుకుంటారు. సూరత్‌ను దాండి లేదా తర్బా నగరం అని కూడా అంటారు. దేశ రాజధాని ఢిల్లీలో నివసించేవారు కూడా దాండియా నైట్స్‌ని ఆస్వాదిస్తారు. అనేక ప్రదేశాల్లో నవరాత్రి వేడుకలను నిర్వహిస్తారు. ఇక్కడ గర్బా లేదా దాండియకా నైట్స్‌ను ఏర్పాటు చేస్తారు. ఢిల్లీలో నవరాత్రి ఉత్సవాలు డిపరెంట్ ఉంటాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబై నగరంలో దాండియా సందడి ఓ రేంజ్‌లో ఉంటుంది. నగరంలో నవరాత్రి వేడుకల కోసం దాండియా రాత్రులు కూడా నిర్వహిస్తారు. ఈ నగరంలో దాండియా నైట్స్ నిర్వహించబడుతున్నాయి. డోమ్ రాన్ గర్బా కూడా ఇక్కడే జరుగుతుంది. ❑



## పిల్లలకు బాధ్యత తెలిసేలా..



కొంతమంది అబ్బాయిలు స్కూల్లో ప్రతిరోజు పుస్తకం లేదా పెన్సిల్ వంటివి ఏదో ఒకటి పోగొట్టుకొని ఇంటికొస్తాడు. కొంత మంది అమ్మయిలు తమ పని కూడా తాము చేసుకోలేరు. ఇలా పిల్లలు వారి పనులపై వారికే ఆసక్తి లేకుండా ఉంటే భవిష్యత్తులో బాధ్యత తెలియని వ్యక్తులుగా ఎదిగే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. బాల్యం నుంచే బాధ్యత తెలిసేలా పెంచాలంటున్నారు. పిల్లలు ఏదైనా వస్తువు కనిపించడం లేదనుకున్నారనుకోండి. వాటిని తిరిగి కొనిస్తే, వాటి విలువ, వస్తువును జాగ్రత్తగా ఉంచుకోవాలన్న బాధ్యత వారికి ఎప్పటికీ తెలీదు. పోగొట్టినా అమ్మానాన్న కొనిస్తారనే భరోసాతో ఉంటారు. కాబట్టి, ఇంట్లో హోంవర్క్ చేసిన తర్వాత తమ పుస్తకాలు, రబ్బరు, పెన్సిల్ వంటివి సర్దుకునేలా చూడండి. అవసరమైతే హెచ్చరించాలి. పోగొట్టుకుంటే పదే పదే కొనివ్వనని చెప్పాలి. అప్పుడే వారికి బాధ్యత అలవడుతుంది. స్కూల్ నుంచి వచ్చేటప్పుడూ బ్యాగులో అన్నీ ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవడం అలవాటు చేసుకుంటారు.

**భాగస్వామ్యం..** పచారీ సామాన్లు కొనడానికి వెళ్లినప్పుడు పిల్లలనూ తీసుకెళ్లాలి. కావాల్సిన సామాన్ల వివరాలను కాగితంపై రాసే పని వారికప్పజెప్పాలి. దుకాణానికి వెళ్లాక పట్టికలో ఉన్న సామాన్లన్నీ కొంటున్నామో లేదో చెక్ చేసే పని వారికే ఇవ్వాలి. బిల్ కట్టిన తర్వాత బ్యాగులో అవన్నీ ఉన్నాయా లేదా చూడమనాలి. ఇవన్నీ వారికి బాధ్యత నేర్పుతాయి. మన సామాన్లు అనే భావన వారిలో మరింత బాధ్యతగా చూసుకోవాలనే ఆలోచనను కలిగి స్తుంది. ఈ అలవాట్లు వారిని బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఎదిగేలా చేస్తుంది.

**చదువు సహా..** కందిపోతారనో, అలసిపోతారనో ఆలోచించక ఇంట్లోనూ కొన్ని పనులను అప్పగించాలి. మంచినీటి సీసాలు నింపడం, మొక్కలకు నీళ్లు పోయడం, అందరూ భోజనానికి కూర్చున్నప్పుడు ప్లేట్లు, మంచినీళ్ల గ్లాసులు సర్ధమనడం వంటి చిన్నచిన్న పనులు అలవాటు చేయాలి. వారి దుస్తులను వాళ్లనే అలమరల్లో సర్దుకోమనడం, బొమ్మలను దాయడం, వారానికికొకసారి వారి గదిని వారే శుభ్రపరచాలని చెప్పడం వంటివీ బాధ్యతలను నేర్పిస్తాయి. క్రమేపీ వారి పనులను వారే చేసుకోవడం మొదలుపెడ తారు. మొదట బద్ధకించినప్పుడు మనమై వారికి సాయం చేస్తే చాలు. నెమ్మదిగా నేర్చుకుంటారు. ❑

ఆట







# ప్రపంచకప్‌లో శ్రీలంక బోణీ

## నెదర్లాండ్స్‌పై 5వికెట్ల తేడాతో విజయం

**లక్నో:** వన్డే ప్రపంచకప్‌లో శ్రీలంక బోణీకొట్టింది. లక్నోవేదికగా శనివారం నెదర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 5వికెట్ల తేడాతో విజయం సాధించింది. 263 పరుగుల లక్ష్యాన్ని కేవలం 5వికెట్లు కోల్పోయి 48.2 ఓవర్లలో ఛేదించింది. సమర విక్రమ ( 107 బంతుల్లో 91) పరుగులతో కీలక ఇన్నింగ్ ఆడాడు. ఓపెనర్ నిశాంక (54) ఆఫ్‌సెంచరీతో ఆకట్టుకున్నాడు. అసలంక (44), డిసిల్వా (30) పరుగులు చేశారు. నెదర్లాండ్ బౌలర్లలో అర్యన్‌దత్ 3వికెట్లు పడగొట్టగా ..పాల్, అకెరన్ తలోవవికెట్ తీశారు. లక్ష్య చేధనలో దిగిన శ్రీలంక ప్రారంభ దశలో సతమతమైంది. పదిఓవర్లలోనే రెండువికెట్ల సమర్పించుకుంది. ఓపెనర్ పెరీరా (5), తొలిడౌన్‌లో వచ్చిన కుశాల్ మెండిస్ (11) స్వల్ప స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. దీంతో ఒక్కసారిగా లంకేయుల్లో ఆందోళణ మొదలైంది. ఆతర్వాత క్రీజ్‌లోకి వచ్చిన సమరవిక్రమ వీరోచిత ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో నిలదొక్కుకుంటూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాది అసలంకతో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. చివర్లో డిసిల్వా కూడా బాధ్యతాయుతంగా ఆడటంతో శ్రీలంక సులువుగానే విజయం సాధించింది.

అంతకుముందు టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 49.4ఓవర్లలో 262 పరుగులకు ఆలౌటైంది. ఒక దశలో నెదర్లాండ్స్‌ను 91/6కు కట్టడి చేసిన శ్రీలంక బౌలర్లు తర్వాత పట్టువిడిచి భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఆరువికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన నెదర్లాండ్స్ జట్టును ..సిబ్రాండ్ ఎంగెల్‌బ్రేచ్ట్ (70) వాన్‌బీక్ (59) అద్భుత పోరాటంతో మంచి స్కోర్ సాధించింది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో వీరిద్దరు తప్పా మిగతా ఆటగాళ్లు పెద్దస్కోర్ చేయలేకపోయారు. కాగా శ్రీలంక బౌలర్లలో దిల్షాన్ మధుశంక 4, కాసున్ రజిత్ 4, మహీశ్ తీక్షణ ఒక వికెట్ పడగొట్టారు.

# దక్షిణాఫ్రికా చేతిలో ఇంగ్లాండ్ చిత్తు

## లక్ష్య ఛేదనలో 170 పరుగులకే ఆలౌట్




**ముంబై:** వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ముంబయి వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. ప్రత్యర్థి ఇంగ్లాండ్ జట్టును 170పరుగులకే ఆలౌట్ చేసి 229 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ముచ్చటగా మూడోసారి విజయాన్ని తనఖాతాలో వేసుకుంది. 400పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. సఫారీలకు ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. 22ఓవర్లు ఆడిన ఇంగ్లాండ్ జట్టు 170 పరుగులకే ఆలౌటైంది. టాప్ అర్డర్, మిడిలార్డర్ పూర్తిగా విఫలమైనా టెయిలెండర్లు అట్కిన్సన్ (35), మార్క్ వుడ్ (43) మెరుపులు మెరిపించడంతో ఆమాత్రం స్కోరైనా చేయగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో గెరాల్డ్ 3వికెట్లు పడగొట్టగా ..నింగిడి, జాన్సేన్ తలో రెండు వికెట్లు, రబాడా ,కేశవ్ మహారాజ్ చెరో వికెట్ తీశారు. అంతకుముందు టాస్‌ఓడి బ్యాటింగ్‌కు దిగిన సఫారీ జట్టు నిర్ణీత 50ఓవర్లలో 7వవికెట్ల నష్టానికి 399 పరుగులు చేసింది. క్లాసేన్ (109) శతకంతో చెలరేగాడు. హెన్రిక్స్ (85) హాఫ్‌సెంచరీ సాధించారు. జాన్సేన్ (42 బంతుల్లో 75పరుగులు )మెరుపు ఇన్నింగ్ ఆడాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో టాప్లే 3వికెట్లు పడగొట్టగా ..అదిల్ రషీద్ ..అట్కిన్సన్ చెరో రెండువికెట్లు పడగొట్టారు.




# కివీస్‌తో మ్యాచ్‌కు హార్దిక్ పాండ్య దూరం




**ఢిల్లీ:** భారత ఆల్‌రౌండర్ హార్థిక్‌పాండ్యా ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. గురువారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్తిక్‌కు గాయమైంది. పునేలో స్కానింగ్ తీయించుకున్న హార్థిక్ గాయం నుంచి కోలుకోవడానికి బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సిఏ)కు వెళ్లారు.

ఆదివారం ధర్మశాలలో కివీస్‌తో భారత జట్టు తపడనున్న నేపథ్యంలో ధర్మశాలకు వచ్చిన భారతటీంలో పాండ్యా రాలేదు. ఈనెల 29న ఇంగ్లాడ్‌తో జరిగే మ్యాచ్‌కు హార్థిక్ నేరుగా లఖ్‌నౌ చేరుకుంటాడు. కాగా కివీస్ మ్యాచ్‌కు కేఎల్‌రాహుల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

# వాణిజ్యం

# కోటాక్ మహీంద్రా లాభం రూ.13,507.40 కోట్లు

**ముంబై, అక్టోబరు 21:** ప్రస్తుతం దేశంలోని కార్పొరేట్ కంపెనీలు తమ సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలో అనేక బ్యాంకింగ్ సంస్థలు మెరుగైన పని తీరును కనబరుస్తున్నాయి. తాజాగా రెండవ త్రైమాసికంలో కోటాక్ మహీంద్రా బ్యాంకు రూ.13,507.40 కోట్ల వ్యాపార ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.12,868.93 కోట్ల కంటే 36 శాతం అధికం. అలాగే పన్నుల తర్వాత నికర లాభం కూడా 24 శాతం పెరిగి రూ.3,191 కోట్లకు చేరుకుంది. సెప్టెంబర్ త్రైమాసికంలో బ్యాంకు నికర వడ్డీ మార్జిన్ 5.22 శాతంగా ఉంది. అలాగే నికర వడ్డీ ఆదాయం యేడాదికి 23.5 శాతం పెరిగి రూ.6,297 కోట్లకు చేరుకుంది. ఇక స్థూల నిరర్ధక ఆస్తుల నిష్పత్తి సెప్టెంబర్ చివరి నాటికి 1.72 శాతంగా నమోదైంది. త్రైమాసికంలో వార్షిక ఆస్తులపై రాబడి 2.68 శాతంగా ఉంది. ఇది యేడాది క్రితం 2.61 శాతంగా ఉంది. ఈ త్రైమాసికంలో ఈక్విటీపై రాబడి 14.99శాతంగా నమోదైంది. అలాగే సెప్టెంబర్ చివరి నాటికి గ్రూప్ నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల విలువ రూ.4.98 లక్షల కోట్లుగా ఉంది. అలాగే సెప్టెంబర్ చివరి నాటికి కరెంట్ ఖాతా పొదుపు ఖాతా నిష్పత్తి 48.3శాతంగా ఉంది. త్రైమాసికంలో సగటు కరెంట్ డిపాజిట్లు రూ.58,351 కోట్లకు పెరిగాయి. సెప్టెంబరు 30 నాటికి కోటాక్ మహీంద్రా బ్యాంకు సగటు పొదుపు డిపాజిట్లు రూ.1.22 లక్షల కోట్లుగా ఉన్నాయి.




సగటు టర్మ్‌డిపాజిట్ యేడాదికి 47శాతం పెరిగి రూ.1.39లక్షల కోట్లకు చేరుకుంది. ఫలితాలు అంచనాలకు అనుగుణంగా ఉన్నాయి. స్టాక్‌బాక్స్ బ్రోకరేజ్‌లోని విశ్లేషకులు కోటాక్ మహీంద్రా బ్యాంకు లాభం 24.2 శాతం పెరిగి రూ.3,205 కోట్లకు చేరుకుంటుందని, ఎన్ఐఐలో 24.7శాతంపెరిగి రూ.6,358 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.

# 47% పెరిగిన ఎస్ బ్యాంకు లాభం

**ముంబై, అక్టోబరు 21:** ఎస్ బ్యాంకు లిమిటెడ్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం యేడాది ప్రాతిపదికన 47.4శాతం పెరిగి రూ.225 కోట్లకు చేరుకుందని శనివారం పేర్కొంది. కేటాయింపులు తగ్గడం, ఇతర ఆదాయాలు పెరగడం ద్వారా రెండో త్రైమాసికంలో లాభం పెరిగింది. కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం యేడాదికి 25 శాతం పెరిగి రూ.7,921 కోట్లకు చేరుకుంది. సమీక్షకాలంలో కేటాయింపులు రూ.500 కోట్లు కాగా, యేడాది క్రితం ఇది రూ.583 కోట్లుగా ఉందఇ. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం యేడాది ప్రాతిపదికన 3శాతం తగ్గి రూ.1,925 కోట్లకు చేరుకుంది. అలాగే వడ్డీయేతర ఆదాయం 38శాతం పెరిగి రూ.1,209 కోట్లుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో నిర్వహణ ఖర్చులు రూ.2,334 కోట్లకు పెరిగాయి. ఆస్తి నాణ్యత మెరుగుపడింది. సెప్టెంబర్ 30నాటికి బ్యాంకు స్థూల నిరర్ధకఆస్తుల నిష్పత్తి 2.0శాతంగా ఉంది.




# రిటర్న్ టూ ఆఫీస్ పాలసీని అతిక్రమిస్తే కఠిన చర్యలు!

**ముంబై, అక్టోబరు 21:** ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఉద్యోగులకు హెచ్చరికలు జారీచేసింది. రిటర్న్ టూ ఆఫీస్ పాలసీని అతిక్రమించిన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. సమస్య తీవ్రతను బట్టి లేఆఫ్స్ ప్రకటిస్తామని చెప్పినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. అమెజాన్ ఇటీవల సంస్థలో రిటర్న్ టూ ఆఫీస్ పాలసీని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఉద్యోగులు వారానికి మూడు సార్లు ఆఫీస్ రావాల్సిందేనని పట్టుబట్టింది. అయితే సుదీర్ఘ కాలంలో ఇంటి వద్ద నుంచే పనిచేసిన సిబ్బంది ఆఫీస్‌కు వచ్చేందుకు ఒప్పుకోవడం లేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన యాజమాన్యం, వారానికి మూడు రోజులు కూడా ఆఫీస్‌కి రాకపోతే ఎలా అని ప్రశ్నించింది. పైగా ఆఫీస్‌కి వచ్చేందుకు ఇష్టపడని ఉద్యోగుల్ని తొలగించే వెసులుబాటును మేనేజర్లకు కల్పించింది. తొలగింపులపై ఇంటర్నల్‌గా వర్క్ ఫోర్స్‌కి సమాచారం అందించే పోర్టల్ నోటీసుల్లో పేర్కొన్నట్లు పలు నివేదికలు హైలెట్ చేశాయి. ఆ నోటీసుల్లో రిటర్న్ టూ ఆఫీస్, ఆఫీస్ అవసరాలకు అనుగుణంగా లేని ఉద్యోగులతో మూడు దశల్లో వ్యవహరించాల్సిన తీరును పొందుపరిచింది. మొదటి దశలో మేనేజర్లు వారానికి మూడు సార్లు ఆఫీస్‌కు వచ్చే అవసరాన్ని పాటించని ఉద్యోగులతో వ్యక్తిగతంగా మాట్లాడి భవిష్యత్ కార్యాచరణను రూపొందించాలి. మొదటి దశలో సిబ్బంది ఎదుర్కొంటున్న పరిస్థితుల్ని బట్టి ఒకటి నుంచి 2 వారాల పాటు ఆఫీస్‌కి వచ్చేలా చూడాలి. అప్పటికి నిరాకరిస్తే, మేనేజర్ మరో సమావేశాన్ని నిర్వహించాలి. ఆపై సదరు వాళ్లనే వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ రోజులు తిరిగి ఆఫీస్‌కి వచ్చేలా ప్లాన్ చేయడంతప్పనిసరి. రెండోదశలో సరైన కారణంగా లేకుండా వర్క్ ఫ్రం హోమ్ నుంచి విధులు నిర్వహిస్తూ వర్క్ కొనసాగడం క్రమశిక్షణా చర్యలకు దారి తీస్తుందని వార్నింగ్ ఇవ్వాలి. చివరిగా కొత్త మార్గదర్శకాల ప్రకారంఉద్యోగికి రాతపూర్వక హెచ్చరిక లేదా ఫైర్ చేస్తూ హెచ్ఆర్ విభాగానికి తోడ్పాటునందించేలా చూడాలని మేనేజర్లకు సూచించింది.




# 'బిఒబి' 60 మంది ఉద్యోగుల సస్పెన్షన్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశీయ ప్రభుత్వ యాజమాన్యంలో అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటిగా బ్యాంకు ఆఫ్ బరోడా కొనసాగుతోంది. తాజాగా ఈ సంస్థలో డబ్బుల గోల్ మాల్ వ్యవహారం బయటకు రావడంతో రిజర్వ్ బ్యాంకు రంగంలోకి దిగిన విషయం విదితమే. తాజాగా బిఒబి వర్ల్డ్ యాప్ అక్రమాల వ్యవహారంలో బ్యాంకు ఆఫ్ బరోడా 60 మందికిపైగా ఉద్యోగులను సస్పెండ్ చేసింది. సెస్పెండ్ అయిన వారిలో 11 మంది అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు ఉన్నారు. బిఒబి వరల్డ్ యాప్ కేసు సంచలనంగా మారిన వేళ షేర్లు బుధవారం దాదాపు ఒక శాతం క్షీణతతో రూ.205.35 వద్ద ట్రేడవుతున్నాయి. దీనికి ముందు రిజర్వ్ బ్యాంకు ఇండియా బ్యాంకు ఆఫ్ బరోడాను బిఒబి వరల్డ్ యాప్ ద్వారా కొత్త కస్టమర్‌లను ఆన్‌బోర్డ్ చేయడాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై బ్యాంకు ఆఫ్ బరోడా ఉద్యోగి మాట్లాడుతూ, ఎజిఎం స్థాయి అధికారులు సాధారణంగా ఏరియా మేనే జర్లు, జోనల్ హెడ్‌ల పదవులను కలిగి ఉన్న స్కేల్ 5 అధికారులని తెలిపారు. 25కిపైగా శాఖల అధిపతుల పనిపై ఆయన నిఘా ఉంచినట్లు వెల్లడించారు. అంతర్గత ఆడిట్ ఆధారంగా తాజా చర్యలు వచ్చాయని ఆయన అన్నారు. కస్టమర్ల సమ్మతి లేకుండా వారి అకౌంట్ వివరాలు ఫీడ్ చేసి కొందరు ఉద్యోగులు బిఒబి వరల్డ్ అప్లికేషన్‌ను రిజిస్టర్ చేసి డీరిజిస్టర్ చేశారు. దీంతో కొందరు ఖాతాదారులకు ఆర్థిక నష్టం వాటి ల్లిందని తేలింది. సస్పెండ్ అయిన వారిలో ఎక్కువ మంది గుజరాత్ వడోదల ప్రాంతానికి చెందిన వారేనని సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి త్వరలోనే లక్నో, భోపాల్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో చర్యలు ఉండే అవకాశం ఉన్నట్లు వెల్లడైంది. ఈ క్రమంలో తప్పుచేసినట్లు గుర్తించిన ఉద్యోగులను పూర్తిగా తొలగించడం లేదా ఇతర శిక్షలు వేయొచ్చని తెలుస్తోంది. అలాగే నిర్దోషి అని తేలితే సస్పెన్షన్ కాలంలో నిలిపివేసిన జీతం తిరిగి చెల్లిస్తారని ఒక ఉద్యోగి వెల్లడించారు.




# అధిక ఉత్పత్తి దిశగా సిమెంట్ సంస్థల ప్రణాళికలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశవ్యాప్తంగా సిమెంట్ తయారీ కంపెనీలు రాబోయే సంవత్సరాల్లో 200 మిలియన్ టన్నులకుపైగా సామర్థ్యాన్ని పెంచుకోవాలని భావిస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తిని అందించడానికి ఖర్చు తగ్గింపు చర్యలను కూడా ముమ్మరం చేశాయి. దేశీయ దిగ్గజసిమెంట్ తయారీ కంపెనీలు శ్రీసిమెంట్, అదానీ, దాల్మియా, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ వంటి కంపెనీలు ముడిసరుకును ఎక్కువగా సమకూర్చుకుని తక్కువ ఇంధన వినియోగంతో సరఫరా గొలుసులను మెరుగుపరుచుకుంటున్నాయి. దాదాపు అన్ని కంపెనీలు కూడా రాబోయే సంవత్సరాలకు సంబంధించి నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించాయి. దాల్మియా సిమెంట్ సంవత్సరానికి 43.7 మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని 2031 నాటికి 110-130 మిలియన్ టన్నులకు తీసుకువెళ్లాలని చూస్తోంది. అదానీ సిమెంట్ కూడా తన సామర్థ్యాన్ని 140 మిలియన్ టన్నులకు రెట్టింపు చేయాలని చూస్తున్నట్లు గతంలో కంపెనీ అధికారి తెలిపారు. అంబుజా సిమెంట్, ఏసిసిలు తమ గిడ్డంగుల స్థలాన్ని తగ్గించాయి. 20శాతం గిడ్డంగులను ఆప్టిమైజ్ చేయడంతో ఖర్చులు తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంధన ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల వేస్ట్ హీట్ రికవరీ సిస్టమ్ ద్వారా ప్రత్యామ్నాయ ఇంధనాలు, గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడం వంటివి కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు ఖర్చులను కూడా చాలా వరకు తగ్గిస్తాయి.

# ఇపిఎఫ్ఒ కొత్త సభ్యులు 16.99 లక్షల మంది

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) నిర్వహించే సామాజిక భద్రత పథకం కిందకు ఆగస్టు నెలలో 16.99 లక్షల మంది కొత్త సభ్యులు నికరంగా వచ్చి చేరారు. కేంద్ర కార్మిక శాఖ ఆగస్టు నెల ఇపిఎఫ్ఒ పేరోల్ గణాంకాలను విడుదల చేసింది. ఆగస్టులో 3,210 సంస్థలు మొదటి సారి ఇపిఎఫ్ఒలో రిజిస్టర్ చేసుకున్నాయి. సుమారు 11.88 లక్షల మంది సభ్యులు ఒక సంస్థలో మానేసి, మరో సంస్థలో చేరడం ద్వారా ఇపిఎఫ్ఒ కిందకు మళ్లీ వచ్చి చేరారు. కొత్త సభ్యుల్లో 18-25 యేళ్ల వయసు వారు 58.36 శాతంగా ఉన్నారు. మొదటి సారి ఉద్యోగంలో చేరిన వారే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మొదటి సారి చేరిన మహిళలు 2.44 లక్షల మంది ఉన్నారు. నికరంగా చేరిన మహిళా సభ్యుల సంఖ్య 3.43 లక్షలుగా ఉంది. ఈ రాష్ట్రాల నుంచి 9.96 లక్షల మంది ఆగస్టులో ఇపిఎఫ్ఒ కిందకు వచ్చారు. వ్యాపార దుకాణాలు, భవన నిర్మాణం, ఇంజినీరింగ్ కాంట్రాక్టు సేవలు, టెక్స్‌టైల్స్‌లో ఎక్కువ మందికి ఉపాధి లభించింది. 39.87 మంది సభ్యులు నైపుణ్య సేవలకు సంబంధించి ఉన్నారు.

# ఐపిఒకు బ్లూజెట్ హెల్త్‌కేర్

**ముంబై, అక్టోబరు 21:** ఫార్మా రంగానికి అనుబంధంగా ఉన్న బ్లూజెట్ హెల్త్‌కేర్ తన ఐపిఒను ప్రారంభించేందుకు సిద్ధమైంది. అక్టోబరు 25న తన ఐపిఒను పారంభిస్తోంది. మెయిన్ బోర్డు విభాగంలో ఈ నెలలో వస్తున్న రెండవ ఐపిఒగా ఇది నిలుస్తోంది. బ్లూజెట్ హెల్త్‌కేర్ ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం అక్టోబరు 25న ప్రారంభమై 27వరకు తెరచి ఉంటుంది. కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ రూ.329 నుంచి రూ.346గా నిర్ణయించింది. అలాగే బ్లూ జెట్ హెల్త్‌కేర్ అక్టోబరు 23, 2023న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడుతుంది. తాజా ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు 2.4 కోట్ల షేర్లను విక్రయిస్తున్నారు. అయితే ఎలాంటి ఫ్రెష్ ఇషూనయ ఉండబోదని కంపెనీ ప్రకటించింది. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరిస్తున్న మొత్తాన్ని తన వ్యాపార అవసరాలకు వినియోగించుకోవడం లేదు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరిస్తున్న మొత్తాన్ని తన వ్యాపారఅవసరాలకు వినియోగించుకోవడం లేదు. ఈ డబ్బు మొత్తంగా ప్రమోటర్లు పొందనున్నారు. ఎందుకంటే బ్లూజెట్ హెల్త్‌కేర్‌లో అరోరో కుటుంబం తన వాటాను తగ్గించుకుంటోంది. ఈ క్రమంలో లాట్ పరిమాణం 43 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఇందులో ఇన్వెస్ట్ చేసేందుకు కనీసం రూ.14,878 వెచ్చించాల్సి ఉంటుంది. ఐపిఒ ద్వారా బ్లూ జెట్ హెల్త్‌కేర్ మార్కెట్ల నుంచి మొత్తం రూ.840.27 కోట్లను సమీకరిస్తోంది. కంపెనీ ఆర్థిక పనితీరును పరిశీలిస్తే 2023ఆర్థిక సంవత్సరంలో రూ.721కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఈకాలంలో పన్నులతర్వాతలాభం రూ.160 కోట్లుగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బ్లూ జెట్ హెల్త్‌కేర్ లాభం రూ.44.10 కోట్లుగా నమోదైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.